# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

బుధవారము, మార్చి 9, 2005

12 వ శా. స. III స. వాల్యూం -- III నంబరు -- 3

శక సంవత్సరము - 1926, ఫాల్గుణం - 18

**WEDNESDAY, THE 9th MARCH, 2005**

**12 L.A. III S. VOL-- III No. -3**

**18 - Phalgun , 1926 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ సి. నర్సిరెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | డా. జి. కుతూహలమ్మ |
| | | శ్రీ డి. శ్రీధర్ బాబు |
| | | శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ షాబాజ్ఖాన్ |
| | | శ్రీ ఎస్. వెంకటేష్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ యు. జగదీశ్వర్ |
| | | శ్రీ ఎన్. అంజయ్య |
| | | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

**( పన్నెండవ శాసనసభ)**

**( మూడవ సమావేశపు : పదిహేనవ రోజు )**

**బుధవారము, మార్చి 9, 2005**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

**9-3-2005**

**విషయ సూచిక**


1. సభా కార్యక్రమము

   వాయిదా తీర్మానము గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్పవ్యవధి ప్రశ్నలు
4. జీరో అవర్
5. సభా సమక్షంలో పెట్టిన పత్రములు

6. ప్రభుత్వ బిల్లు

2005, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

7. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

రాష్ట్ర ప్రభుత్వంచే ఇందిరా క్రాంతి కార్యక్రమం అమలు గురించి

----------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానము గురించి

MR. SPEAKER: Five Adjournment motions have been received. One adjournment motion given notice of by Dr.Sri N.Janardhan Reddy Garu and others regarding construction of mini-hydel project by Sri Swarna Energy Limited at the site of Rajolibanda Diversion Scheme causing hardship to farmers, is disallowed.

The other adjournment motion given notice of by Sri Nomula Narsimhaiah Garu and others regarding the need to protect paddy fields by increasing power supply and regulating water in A.M.R. and N.S.P. canals is disallowed.

There is another adjournment motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding the decrease in the generation of power by R.T.P.C. due to insufficient water resulting in agitation among labourers and farmers and the same is disallowed.

There is also another adjournment motion given notice of by Sri Akbaruddin Owaisi Sahab and others regarding massive fake encounters in Nizambad in which ten Maoists were killed and the same is also disallowed.

The last adjournment motion given notice of by Sri G.Kishan Reddy Garu regarding the news reports about the irregularities in the tenders of irrigation projects resulting in anxiety among the people, is also disllowed.

( తెలుగుదేశం, బి.జె.పి., సి.పి.ఐ., సి.పి.ఐ.(ఎం), ఎం.ఐ.ఎం. పార్టీల సభ్యులు తమ తమ స్థానాలలో లేచి నిలుచుని తమ తమ వాయిదా తీర్మానాలను చర్చకు అనుమతించవలసిందిగా కోరారు. )

మిస్టర్ స్పీకర్ : మీరందరూ కూర్చోండి, ఈ రోజు పవర్ పైన 304 వుంది, దాని మీద డిస్కస్ చేయవచ్చు.

( ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం )

*( తెలుగుదేశం సభ్యులు ' వై.ఎస్., నీ బంధువుల నోట్లో బంగారం, రైతుల నోట్లో మట్టి ' ' రాజోలిబండ వద్ద హైడల్ పవర్ ప్రాజక్ట్సను ఆపండి, రైతులను కాపాడండి ' అనే ప్లకార్డులను, సి.పి.ఐ.(ఎం) సభ్యులు ' 7 గంటల నుంచి 5 గంటలకే పరిమితం చెసిన కరెంట్‌ను 15 రోజులపాటైనా అదనంగా ఇచ్చి వరి పంటను కాపాడాలి ' ' విద్యుత్ కోతతో సతమతమవుతున్న రైతాంగాన్ని రక్షించాలి ' అనే ప్ల కార్డును, సి.పి.ఐ. సభ్యులు ' ఆర్.టి.పి.పి. ని పరిరక్షించండి ' అనే ప్లకార్డును సభలో ప్రదర్శించారు )*

MR. SPEAKER: You give me a notice under rule 304. I will take it up.

( తిరిగి అంతరాయం )

We will call B.A.C. meeting. We will finalise it. మనం ఎంత త్వరగా ప్రశోత్తరాల సమయాన్ని పూర్తి చేసుకుంటే అంత సమయం మనకు మిగులుతుంది. ఆ సమయంలో మనం చాలా ఇష్యూస్‌ను డిస్కస్ చేయవచ్చు. లేనట్లయితే మనకు ఈ సబ్జక్ట్స ఏవీ డిస్కషన్‌కు రావు.

SRI AKBARUDDIN OWAISI (CHANDRAYANAGUTTA): What about the second round of talks with Maoists? All the political leaders have been asked to go away from the villages.

MR.SPEAKER: You give me a notice. We will take it up. Under different rule we will sort it out. Assembly has to run according to certain rules and regulations. We will take it up.

( ప్రతిపక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

ఎడ్జర్నమెంట్ మోషన్స్‌ను చదివి వినిపించాను. ప్రశోత్తరాల సమయం అయిన తరువాత డిస్కస్ చేద్దాము. దయచేసి కూర్చోండి. ఇక్కడ 5 రకాలైన ఎడ్జర్నమెంట్ మోషన్స్ ఇచ్చారు. మీరు లేవనెత్తిన అంశాలపై ఏ విధంగా డిస్కస్ చేయాలనేది మనం ఆలోచించి నిర్ణయం తీసుకుందాము. You have to understand that there are five adjournment motions on different subjects. It is not a common subject. Everybody wants to take up his adjournment motion and discuss it. It will not be possible. If you can give me notice, then we can regulate it and take up discussion. గౌరవ సభ్యులు డిఫరెంట్ రూల్ క్రింద వస్తే మనం డిస్కస్ చేయవచ్చు.

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రేకల్ ) ః ఆల్‌రెడీ డిఫరెంట్ రూల్ క్రిందే వచ్చాము.

SRI AKBARUDDIN OWAISI: All the encounters are fake.

MR. SPEAKER: You have given me a notice. I have read out the adjournment motions. All the issues are important. సబ్జక్ట్‌కు వున్న ప్రాధాన్యతను నేను కాదని అనడం లేదు. There are five different adjournment motions. I will find a way out for it. Please take your seats. We have to go on to the Question Hour. All the adjournment motions are disallowed. You come under different rule. We will consider.

( ప్రతిపక్ష సభ్యుల నుంచి తిరిగి అంతరాయం )

Once adjournment motion is disallowed, I cannot continue further. You can come under a different rule. We can examine it and allow it. నర్సింహయ్య గారూ మీరు మాట్లాడితే మళ్లీ ఐదు మంది మాట్లాడతారు. మళ్లీ చర్చ అవుతుంది. The House has to be regulated through certain procedures. I cannot allow. All issues are important. I am not disputing. But we need to regulate them. Let us go on to the Question Hour. Please take your seats.

SRI AKBARUDDIN OWAISI: It s an alarming situation. No political leader is safe now. All the leaders have been asked to go away from the villages.

డా. ఎన్. జనార్ధన రెడ్డి (నాగర్‌కర్నూలు) ః సర్, మినీ హైడల్ పవర్ ప్రాజక్ట్ విషయంపై ప్రభుత్వాన్ని వివరణను ఇవ్వమనండి.

శ్రీ నోముల నర్సింహయ్య ః ఇది చాలా అన్యాయం సర్, 2 గంటల పాటు అదనంగా కరెంట్‌ను ఇవ్వమనండి.

మిస్టర్ స్పీకర్ ః మీరు దయచేసి అర్థం చేసుకోవాలి. మీరు లేవనెత్తిన అంశాలను ఏ పద్ధతిలో సభలో చర్చించాలో బి.ఎ.సి.లో నిర్ణయిద్దాము. సభలో ఏ విషయాన్ని చర్చించ డానికైనా ఒక రూల్ వుంటుంది కదా.

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి) ః సర్, రూల్స్ ఎక్కడున్నాయి సర్ ? ఇక్కడ ఎక్కడ ప్రజా సమస్యలు చర్చించబడుతున్నాయి ? రైతులకు సకాలంలో నీటినిచ్చి పంటను కాపాడవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః అందుకే టైమ్ వేస్ట్ చేయవద్దని అంటున్నాను. క్వశ్చన్ అవర్ తరువాత I will call a meeting. Let us get on with the Question Hour now.

SRI AKBARUDDIN OWAISI: We lost ninety one lives since January.

( తిరిగి అంతరాయం )

MR. SPEAKER: We will take up Question Hour. Whatever the issues you are raising are important. Kindly understand. This is not the procedure. You are all senior members. You are all aware of the procedures. You are losing hour Question Hour.

( తిరిగి అంతరాయం )

ఉ.8.40

We cannot afford to lose the Question Hour. Kindly understand. I will call a meting and we will sort it out. It is difficult to function like this. I am sorry.

SRI AKBARUDDIN OWAISI: We lost ninety one precious lives since the beginning of this year.

శ్రీ నోముల నర్సింహయ్యః రెండు గంటలు మాత్రమే ఇవ్వమనండి.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః నేను మీటింగ్ పెడతాను. మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. నేను డిజ్‌అలౌ చేశాను.

( శ్రీ నోముల నర్సింహయ్యగారు కనీసం రెండు గంటలయినా ఇప్పించండి, ఇప్పించండిఅని అనసాగారు )

మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. దానిని డిజ్‌అలౌ చేశాను. మీకు ఒక మార్గం చూపిస్తానని చెప్పాను. I said that I will call a meeting and sort it out.

శ్రీ కె. రోశయ్యః సహజంగా అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చిన తరువాత....

శ్రీ నోముల నర్సింహయ్యః మాకు ఉపన్యాసం అవసరం లేదు. పంటలు ఎండిపోతున్నాయి. 15 రోజులు మాత్రమే ఇవ్వమంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః మీకు చర్చకావాలా వద్దా. You have to come under a different rule. Your adjournment motion is disallowed. I am giving you option. All the issues which come before this House are important. మీకు అవకాశం వస్తుంది. You explore under a different rule. ఒక సభ్యుడు లేవనెత్తిన ఇష్యూ ఇంపార్టెంట్. వేరేవి కాదంటే ఎలా? All the issues are important. మీకందరికి తెలుసు. ప్రయత్నం చేయాలి అండర్ డిఫరెంట్ రూల్. I am not disputing that. All the members raised important issues. But we need to regulate them. You already lost fifteen minutes. What is that you have achieved? During tea break I will convene a meeting and sort it out.

( అంతరాయం )

శ్రీ చాడా వెంకటరెడ్డిః విద్యుత్ ఉత్పత్తిని కాపాడండి. రైతాంగాన్ని రెండు గంటలు ఆదుకోండి.

మిస్టర్ స్పీకర్ః ఇప్పటికే 15 నిమిషాలు కోల్పోయారు. క్వశ్చన్ అవర్ ఉంది. ప్రభుత్వం స్పందించాలంటే దానికి ఒక రూల్, ప్రొసీజర్ ఉంది. దాని క్రింద అలా చేయవలసి ఉంటుంది. మనం కూర్చుని ఎలా టేకప్ చేయాలో , ఏ రూల్ క్రిందకు వస్తుందో చూడాలి. క్వశ్చన్ అవర్ ఆపి 5 అడ్జర్న్‌మెంట్ మోషన్స్ చేయాలాంట్ సాధ్యమా? అన్నీ ముఖ్యమైనవే కదా. మొదటి ప్రశ్న కూడా రైతులకు సంబంధించింది.

శ్రీ నోముల నర్సింహయ్యః ఇది చనిపోతున్న రైతులకు సంబంధించింది...

మిస్టర్ స్పీకర్ః మీరు లేవనెత్తిన అంశం ముఖ్యమైనది కాదనడం లేదు. We will sit in B.A.C. and finalise it. In tea break I will convene B.A.C. meeting and sort it out.

శ్రీ నోముల నర్సింహయ్యః అక్కడ రెగ్యులేట్ అవుతుందా?

మిస్టర్ స్పీకర్ః మీరు కోఆపరేట్ చేస్తే అవుతుంది. 15 నిమిషాలు అయింది. You are all responsible senior legislators. I am telling you. I will call the meeting. You have to respect the sanctity of B.A.C.

శ్రీ కె. రోశయ్యః నేను ఉపన్యాసం చెప్పడానికి లేవలేదు. కోపం రాని నర్సింహయ్యగారికి ఇంత కోపం వస్తే, కష్టం. ఐదుగురు సభ్యులు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. అడ్జర్న్‌మెంట్ మోషన్ గురించి ఎవరు ప్రస్తావిస్తున్నారో వినబడే వాతావరణం లేదు. ఐదుగురు ఒకేసారి లేచి మాది ఇంపార్టెంట్. మాది ఇంపార్టెంట్ అంటే కాదు.

( శ్రీ జి. కిషన్ రెడ్డిగారు నేను లేవనెత్తలేదని అన్నారు )

వారు లేవనెత్తనందుకు మరొకసారి వారికి ధన్యవాదాలు. వారు లేచి గోల చేయనందుకు ధన్యవాదాలు. ఇవన్నీ మరల టీ బ్రేక్‌లో ఈ బి.ఏ.సి సమావేశంలో మాట్లాడదాము. రెండో, ఒకటో ఎక్కడ వస్తే అక్కడ సమాధానం చెప్పగలిగితే, లేకపోయినా కూడా ఎక్కడయినా మాట చెప్పడానికి వీలుంటే, చెప్పగలము. ఈ రోజు బి.ఏ.సిలో కూర్చొని మాట్లాడదాము. ఏ సమస్యనీ ప్రక్కన పెట్టాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యం కాదు. నలుగురూ కూర్చొని ఏ విధంగా క్యాలెండర్ తయారుచేస్తే అలా చేద్దాము.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః ఈ రోజు 10 గంటలకు టీ బ్రేక్ ఉంటుంది. మీరంతా వినండి. అక్కడ కూర్చొని మాట్లాడదాము. You are all responsible Floor Leaders. What more do you want when I said that I will convene a meeting? మీరు అడిగారు. ఈ రోజు టీ బ్రేక్‌లో మీటింగ్ పెడుతున్నాము. We will finalise it. I have made it very clear. We will have B.A.C. meeting today. In that we will sort it out.

( డా.నాగం జనార్ధనరెడ్డి మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించింది ముఖ్యమైనది, అది మాట్లాడాలి, అంతకన్నా ప్రధానమైన అంశం లేదుఅని అనసాగారు )

దేని మీద స్టేట్‌మెంట్, దేని మీద డిస్‌కషన్, జనార్ధనరెడ్డిగారూ మీరు చెప్పిన ఇష్యూ కూడా. హౌజ్‌లో ఇంతకన్నా ఎక్కువ అష్యూరెన్స్ ఇవ్వడానికి వీలు లేదు. అడ్జర్న్‌మెంట్ మోషన్ డిజ్అలో చేస్తే వెంటనే బి.ఏ.సిలో పిలిచి మాట్లాడతాను. ఎజెండా ఫిక్స్ చేద్దాము. ఏ రూల్ క్రింద ఎప్పుడూ అనేది బిఏసిలో మాట్లాడదాము.

( అంతరాయం )

దయచేసి అర్థం చేసుకోవాలి.

శ్రీ కె. రోశయ్యః తమరు అనుమతిస్తే మరొక మాట చెబుతాను. బిఏసిలో మాట్లాడిన తరువాత దేని మీద స్టేట్‌మెంట్ చేయడానికిగానీ, అరగంట చర్చకుకానీ, దేనికీ ప్రభుత్వానికి అభ్యంతరం లేదు. బిఏసిలో ఏ విధంగా డైరెక్షన్ ఇస్తే దానికి అనుగుణంగా ప్రభుత్వం నడుస్తుంది.

ఉ.8.50

(అంతరాయం)

MR.SPEAKER : It is not the question of allowing the subjects. పది గంటలకు టీ బ్రేక్ ఉంటుంది. We cannot get into the subject. టీ బ్రేక్‌లో all the five issues will be discussed and we will certainly find a way out.

శ్రీ చాడా వెంకటరెడ్డి :- రైతులు, కార్మికులు ఆందోళన చేస్తున్నారు.

(అంతరాయం !

డా. ఎన్. జనార్ధనరెడ్డి :- వ్యవసాయశాఖ మంత్రి, ముఖ్యమంత్రి గారు నవ్వుతున్నారు. గ్రామాల్లో రైతులు ఏడుస్తున్నారు.

MR.SPEAKER : Now, Tea break for 10 minutues.

**(The House then adjourned for Tea-Break at 8-54 AM for ten minutes)**

# THE HOUSE REASSEMBLED AT 9.21 A.M.
## {HON'BLE SPEAKER IN THE CHAIR}

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
### రైతులను ఆఫ్రికాదేశాలకు పంపుట

ప్రశ్న నెం .121 (2006 )

సర్వశ్రీ జి. చిన్నా రెడ్డి (వనపర్తి), ఆర్ సూర్య ప్రకాశ రావు(రాజమండ్రి) – గౌరవనీయులైన వ్యసాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారాః

అ) ఆధునిక వ్యవసాయ సాగు పద్ధతులను అధ్యయనం చేయడానికి, కెన్యా, ఉగండా , ఇతర ఆఫ్రికా దేశాలకు కొంత మంది రైతులను పంపే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా ?
ఆ) అయితే , ఆ వివరాలు ఏమిటి? దానిని ఎప్పటిలోగా అమలు చేయడమవుతుంది?

**వ్యవసాయ శాఖా మంత్రి (శ్రీ ఎస్. రఘువీరా రెడ్డి ) :**

అ) ఆంధ్ర ప్రదేశ్‌లోని రైతు ఉగాండా, కెన్యాలలోని వ్యవసాయ భూముల అభివృద్ధి విషయంలో సాధ్యతలను అధ్యయనం చేసి, పరిశీలించడానికి 2004 అక్టోబరు నెలలో ప్రభుత్వ సలహాదారు శ్రీ సి.సి. రెడ్డి, ఇతరులు, కెన్యా, ఉగాండా దేశాలను సందర్శించి ఒక సమగ్ర నివేదికను సమర్పించారు.
ఆ)అంతేగాకుండా, అట్టి పద్ధతులు ఇతర సంబంధిత విషయాల సాధ్యాసాధ్యతలను గురించి అధ్యయనం చేయడానికి ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం నుండి నిపుణులు వివిధ రైతు సంఘాల ప్రతినిధులతో కూడిన ఒక బృందాన్ని పంపాలని ప్రభుత్వం యోచిస్తున్నది.

డా. జి. చిన్నా రెడ్డి : అధ్యక్షా, గతంలో కూడా నేను తమ దృష్టికి ఈ సభలో ప్రశ్నలను మార్చడం జరిగిందని, లేకపోతే ట్రాన్స్‌లేషన్ మార్చడం తమ దృష్టికి తీసుకురావడం జరిగింది. వాస్తవంగా నేను ఈ రోజు ఇచ్చిన ప్రశ్నను నేను చదివి వినిపిస్తాను. " Whether there is any proposal with the Government to send the farmers to Kenya and Uganda of African countries for cultivation purpose? (b) if so, what are the modalities? (c) when the Government will send these farmers to Kenya and Uganda? " అన్నది మార్చారు. The translated version has come like this. " Whether there is any proposal with the Government to send some farmers to Kenya and Uganda and other African countries to study the latest agriculture cultivation practices? (b) if so, the details of the same and the time by which it is likely to be implemented? " అంటే మేము అడిగినటువంటి ప్రశ్న రైతులు వ్యవసాయం చేసుకోవడానికి ఉగాండా, కెన్యా పంపే ప్రతిపాదన ఉందా అని అడిగిన దానిని , మార్చిన విధంగా ఏదైనా అక్కడ ఉన్న అగ్రికల్చరల్ ప్రాక్టీసెస్‌ను స్టడీ చేయడానికి రైతులను పంపమని అనే మాట ఉందా? వీటిని సరిచేసుకోవలసిన అవసరం ఉందని కూడా తమ దృష్టికి తెస్తున్నాను. మేము అడగినటువంటి ప్రశ్న ఈ విధంగా ఉంటే మంత్రి వర్యులు వారు ఇచ్చిన సమాధానం దాదాపు మేము మొదలు అడిగిన ప్రశ్నకు దగ్గరగా ఉందని మనవి చేస్తున్నాను. అందుకు

వారికి మా కృతజ్ఞతలు. నేను కోరేది ఉగాండా, కెన్యా, ఆఫ్రికా కంట్రీలకు రైతులను పంపాలనే నిర్ణయం, ఆలోచన ప్రభుత్వం ఏదైతే చేస్తున్నదో దానికి ఉగాండా, కెన్యా దేశాల నుంచి ఏదైనా అభ్యంతరాలు వచ్చాయా? మాకు ల్యాండు నీరు ఉంది, ఇన్‌ఫ్రాక్‌స్ట్రక్చర్ ఉంది. వ్యవసాయం చేయడానికి మావద్ద అధునాతనమైన పద్ధతులు లేవు కాబట్టి మీ దేశం, మీ రాష్ట్రం నుంచి రైతులను పంపమని ఎవరైనా కోరితే మీరు పంపారా? లేదా ఏ పద్ధతి ప్రకారం ఈ రెండు దేశాలను ఎంచుకోవడం జరిగిందో చెప్పవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

ఇంకోటి రాష్ట్రంలోని పరిస్థితులు వ్యవసాయానికి వ్యతిరేకంగా ఉన్నాయి. ఇక్కడ కూడా వ్యవసాయం గిట్టుబాటు కాకపోవడంతో రైతాంగం ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అందువల్ల మనం ఈ విషయాలపై పూర్తి అధ్యయనం లేకుండా రైతాంగాన్ని ఈ దేశాలకు పంపిస్తే అక్కడ పరిస్థితులు గడ్డుగా ఉంటే, అక్కడ మనం ఇబ్బందులు పడవలసి వస్తుందని తమకు మనవి చేస్తున్నాను. అందువల్ల సి.సి.రెడ్డి గారి నాయకత్వంలో ఒక టీమ్ వెళ్లింది. వారు ఒక రిపోర్టు ఇచ్చారు. ఆ రిపోర్టులో ఉండే విషయాలను ఒకసారి సభ ముందు పెట్టాలని మనవి చేస్తున్నాను. అదే విధంగా రెండు టీమ్స్‌ను పంపాలనే ఆలోచన చేస్తున్న ప్రభుత్వం, ఈ రెండవ టీమ్‌లో నిపుణులతోబాటుగా, ఇక్కడున్న ఈ రైతులు ఈ వ్యవసాయం గురించి ఇతర దేశాలకు పోవాలనే నిర్ణయంతో ఎవరైతే ఉన్నారో వాళ్లను కూడా సెలక్టు చేసి పంపిస్తే బాగుంటుంది. వాస్తవంగా ఆ దేశాలు పోయి వ్యవసాయం చేయాలని అనుకునే వారు వాళ్లు కాబట్టి ఆ పరిస్థితులు బాగుంటాయా లేదా అనే నిర్ధారణ వారు చేసుకోవాలి. వారు బాగుంది అనుకుంటే మనం పంపితే బాగుంటుంది. అదే విధంగా ఏ మంచి చేసినా ఒక రాజకీయ రంగు పులుముతారు కాబట్టి, అవకాశం ఉంటే ఈ రెండు డెలిగేషన్స్‌లో ఇక్కడ అసెంబ్లీలో ఉన్నటువంటి ఎమ్‌ఎల్‌ఏలను పార్టీకి ఒకరి చొప్పున ఇంక్లూడ్ చేసి పంపిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. అదే విధంగా సాధ్యాసాధ్యతలను చూసి ఒక నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను. ఈ రిపోర్టును చూసినంతవరకూ ఇక్కడ కాఫీ, టీ , ఫ్లోరీ కల్చర్ , కొంత వరకు ఆయిల్ పామ్ వీటికి కమర్షియల్‌గా ఎక్కువగా వాల్యూ ఉంది అని అందరూ అంటున్నారు. అందువల్ల యూరప్ దగ్గర కాబట్టి ప్రక్కనున్న ఇథియోపియాలో మనం దేశం, మన రాష్ట్రం నుంచి ఫ్లోరీ కల్చర్ బాగా చేస్తున్నారు. అంటువంటి వాటిపైన దృష్టి పెట్టండి. కేవలం వరి, మొక్కజొన్న ఇంకా సాధారణమైనటువంటి పంటలను దృష్టిలో పెట్టుకుంటే రైతు నష్టపోయే పరిస్థితి ఉంది. ఈ విషయాలపై కొన్ని వివరాలను చెప్పవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘు వీరా రెడ్డి : అధ్యక్షా, ప్రభుత్వ అడ్వైజర్ సి.సి. రెడ్డి గారు, కెన్యా, ఉగాండా దేశాలలో అతనికి కొంత అనుభవం ఉంది. కెన్యా దేశం నుంచి తాణా మరియు అతి రివర్స్ డెవలెప్‌మెంట్ అథారటీ, కెన్యా వాలీ డెవలెప్‌మెంట్ అథారటీని వాళ్లు సిసి రెడ్డి గారితో అక్కడ ఉన్నటువంటి భూములకు ఇక్కడ నుంచి రైతులను పంపించి నట్లయితే వారికి ఆ భూములను కేటాయించడానికి తయారుగా ఉన్నామని, వాళ్లకు రాశారు. అదే విధంగా ఉగాండా నుంచి ఇన్వెస్టిమెంట్ అథారిటీ వారు కూడా ఉత్తరాన్ని సి.సి. రెడ్డి గారికి రాయడం జరిగింది. మరి సి.సి. రెడ్డి గారు ప్రభుత్వాన్ని ఈ విధంగా ఉందని అది స్టడీ చేయడానికి ఒక టీమును పంపిస్తే బాగుంటుందని అనడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు సి.సి. రెడ్డిని యూనివర్శిటీ నుంచి ఒకరిని , హార్టీకల్చర్ డిపార్ట్‌మెంట్ నుంచి ఒకరిని, నరహరి అనే ఓ.ఎస్.డి ని పంపించడం జరిగింది. వాళ్లు ఒక రిపోర్టు ఇచ్చారు. ఆ రిపోర్టు అసెంబ్లీ ముందు, ఈ సభ ముందు ఉంచడానికి మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. వాళ్లు వెళ్లి వచ్చారు. మీ అనుమతితో దానిని అసెంబ్లీ ముందు ఉంచడానికి మాకు అభ్యంతరం లేదు . ఈ రిపోర్టును కొంత స్టడీ చేయాలని, అగ్రికల్చర్ యూనివర్శిటీ వారు పంపించడం జరిగింది. యూనివర్సిటీ వారు అనేది , దానిని ఇంకా లోతుగా అధ్యయనం చేయాలని . వారా అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. వీటన్నింటిపై కూడా ఫైనల్‌గా ముఖ్యమంత్రి గారు తీసుకునే నిర్ణయం ఏమంటే ఆ దేశంలో ఉన్న పరిస్థితులను , నేరుగా రైతులే వెళ్లి తెలుసుకుంటే బాగుంటుందని చెప్పి , అందుకుగాను అగ్రికల్చర్ యూనివర్శిటీ నుంచి ఒకరిని, డిపార్ట్‌మెంట్ నుంచి ఒకరిని, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ నుంచి ఒకరిని అంతేకాకుండా ఈ

రైతు సంఘాల ప్రతినిధులు రైతులు ఎవరైతే ఉన్నారో, ఆ సంఘాల నుండి ఒక్కొక్క పొలిటికల్ పార్టీకి ఒక్కొక్క రైతు సంఘం ఉంది. అటువంటి ప్రతినిధులను మనం పంపించి స్టడీ చేయిద్దాం . దీనిలో తొందర పడవలసిన అవసరం లేదు.
ఉ.9.30

నిజంగానే అక్కడ బాగుంది అనుకుంటే అప్పుడు ప్రభుత్వం ఆలోచించి చేయించవచ్చు అనేది ఉన్నది. ఇవి అన్నీ ప్రిలిమనరీ స్టేజీలో వున్నది. అక్కడ పండేపంటలు ఏమి ఉన్నాయి? అన్నీటిని త్వరలోనే అధ్యయనం చేసి ఒక టీమ్‌ను పంపి అన్ని రాజకీయ పార్టీలకు సంబంధించిన రైతు ప్రతినిధులను పంపిస్తే బాగుంటుందని అనుకొంటే కేంద్ర ప్రభుత్వంతో కూడా సంప్రదింపులు చేసి ప్రభుత్వం ఫైనల్‌గా రైతులకు అనుకూలంగా వుంటేనే అటువంటి నిర్ణయం తీసుకుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఆర్.సూర్యప్రకాశరావు: అధ్యక్షా, రైతులకు మేలు చేయాలనే ఉద్దేశ్యంతో గౌరవ ముఖ్యమంత్రిగారు రాజశేఖరరెడ్డిగారు సంస్కరణలు, ఉచిత విద్యుత్‌ను అలాగే వివిధ ప్రాజెక్టుల ద్వారా ఏదో మేలు చేయాలనే ఉద్దేశ్యంతో రైతులను ఇతర దేశాలకు పంపి అక్కడ అధ్యయనం చేయాలనే ఆలోచనలో భాగంగా కెన్యా, ఉగండా, తక్కువ నీటిని ఉపయోగించే ఇజ్రాయిల్ దేశానికి కూడా పంపడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తే బాగుంటుంని అభిప్రాయం కూడా వున్నది.

శ్రీ పి.కేశవ్ (ఉరవకొండ): అధ్యక్షా, ఇది ఒకవైపు Brain Drain అని చెప్పేసి ప్రభుత్వాలలోను, దేశాలలో చర్చలు జరుగుతున్నాయి. మేధావులు వలసలను ఆపాలి బయట ఉన్న వాళ్లను ఇక్కడకి తీసుకురావాలనేటటువంటి పరిస్థితులలో ప్రభుత్వం రివర్సుగా ఆలోచిస్తుంది. కెన్యా, ఉగండా ఇప్పటికే అంతర్ యుద్ధాలు జరుగుతున్నటటువంటి ప్రాంతం తమరికి కూడా తెలుసు. టోటల్‌గా యున్ కంట్రోల్లో ఉన్నాయి except capital cities. లా అండ్ ఆర్డర్ లేదు. Totally it is under the control of war-lords. అటువంటి అసురక్షితమైనటువంటి ప్రదేశాలకు మన రైతులను పంపించే ముందు ప్రభుత్వం సెక్యూరిటి యాస్పెక్టు పట్ల సీరియస్ కండిషన్ తీసుకోవలసిన అవసరం, దాని పట్ల స్టడీ చేయిస్తారా? లేదా? అక్కడ లోకల్ పోలీస్ లేదు , totally guarded by the UN Police. That police is also drafted from various other countries. Language ప్రాబ్లమ్ ఇట్లాంటివి చాలా ఉంటాయి. దాని మీద కొంచెము వివరంగా గవర్నమెంటు చెప్పాలి. ఇది రైతుల ప్రయోజనాల కోసం పంపిస్తున్నారా? లేక కొందరి వ్యాపారస్తుల ప్రయోజనాల కోసం పంపిస్తున్నారా అనేటటువంటి ప్రయత్నంలో ఉన్నటువంటిదా? ఆంధ్రప్రదేశ్ నుంచి అక్కడికి వెళ్లి కొంతమంది డిస్టలరీస్ పెట్టుకున్నటువంటింది ప్రభుత్వ దృష్టిలో వుంది ఇప్పటికే . డిస్టలరీకి తగినటువంటి సరఫరా చేయడానికి లేకపోతే చెరకుని సరఫరా చేయడానికి బ్యాంక్ లింకేజి చేయడం కోసం ఈరోజు అక్కడికి తీసుకొనివెళుతున్నారా అనేటటువంటిది ప్రధానంగా ఆలోచన. ప్రభుత్వం మీద ప్రజలు విశ్లేషిస్తున్న ఆరోపణ. ఇది వాస్తవమా? కాదా? ప్రభుత్వం చెప్పాలి.

శ్రీనోముల నర్సింహయ్య: అధ్యక్షా, రెండు క్లారిఫికేషన్లు కావాలి. ఆఫ్రికా అన్నం లేని దేశం, అందరు అంటున్నది, నేను అయితే వెళ్లలేదు. భారత దేశానికి 100 రూపాయల పెట్టుబడి పెడితే 80 రూపాయల నష్టం వస్తుంది. అగ్రికల్చర్ విశ్లేషకులు, మార్కెటింగ్‌ను అధ్యయనం చేసిన వాళ్లు చెబుతున్నారు. యూరోపియన్ దేశాలకు సంబంధించి 100 రూపాయలు పెట్టుబడి పెడితే 150 రూపాయల వస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు. తిండి గింజలు వాళ్లకేలేనప్పుడు సన్యాసి సన్యాసి రుద్దుకుంటే రాలేది బూడిదే కదా? మీరు చేసేది ఏమిటి? అందుకోసం మీరు రిపోర్టుపెడుతున్నారు. దయచేసి రిపోర్టు పెట్టి అధ్యయనం చేయమన్నారు మంచిగా వున్నది. ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి నూటికి 70 మంది వ్యవసాయం మీద ఆధారపడి బ్రతుకున్నారు. ఖచ్చితంగా మనం పండించేపంటకు నష్టం ఎందుకు వస్తుంది. బయట వాళ్లకి 100 రూపాయలు పెట్టుబడితే లాభం ఎందుకు వస్తుంది? ఈ విషయాలు మీరు అధ్యయనం చేయిస్తారా?

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, రైతులను పంపించాలా వద్దా అనేటటువంటి నిర్ణయం ఇంకా తీసుకోలేదు, ఇంతకుముందే చెప్పాను. It is in the preliminary stage. ఒక ఎంక్వైరీ వచ్చినప్పుడు ఇవాళ కెన్యాలో ఉన్న సాగుభూమిలో కేవలం 15 శాతం మాత్రమే కల్టివేషన్ జరుగుతోంది. ఉగండాలో 30 శాతం మాత్రమే కల్టివేషన్ జరుగుతోంది. కారణం వాళ్లకి టెక్నికల్ ఎక్స్‌పర్టైజ్ లేదు. రిసోర్సెస్ లేదు. అందువల్ల ఎవరైనా ప్రోగ్రెసివ్ ఫార్మర్స్ అక్కడకు వెళితే అక్కడ వ్యవసాయం చేసుకోడానికి అనుకూలంగా వుంటుంది. సి.సి. రెడ్డి అక్కడ వెళ్లి స్టడీ చేసి రావడం జరిగింది ఆ రిపోర్టు ఇచ్చారు. ఆ రిపోర్టు యూనివర్శిటీకి పంపించి తెప్పించుకున్నాము. ఇవాళ బలవంతంగా రైతుల మీద రుద్దేటటువంటి సమస్యే లేదు. మేము డెలిగేషన్ పంపిస్తాము, అన్నీ కోణాల నుంచి ఈవెన్ సెక్యూర్టీ కోణం కూడా స్టడీ చేసి వాటర్, ల్యాండ్ స్టడీ చేసి ఏరకంగా పంపించడానికి అవకాశం వుంటుంది అనేది స్టడీ చేసి ఉపయోగంగా ఉంటుంది, రైతుకు ఇక్కడి కంటే అక్కడ ఉపయోగంగా వుంటుంది, అంటే ఆలోచిస్తాము. ఈ రోజు డాక్టర్సు వెళ్లుతున్నారు, ఇంజనీర్సు వెళుతున్నారు, స్వచ్ఛందంగా ఎక్కడ అవకాశాలు వుంటే అక్కడకి వెళుతున్నారు. అటువంటి అవకాశాలు రైతుకు వస్తే మనం తలుపులు క్లోజ్ చేయవలసిన అవసరం లేదు. After all, it is still under examination. రైతుకు ఉపయోగంగా ఉంటేనే ఇవి అన్ని కూడా ఎగ్జామినేషన్ చేసిన తరువాత we will take final decision.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ (మేడ్చల్): అధ్యక్షా, ఈ ప్రభుత్వం ఆలోచనా విధానం చూస్తే విచిత్రమైన ఆలోచన, చిత్రవిచిత్రాలలో ఇది ఒక విచిత్రం . మన రాష్ట్రంలో ఏ సందర్భమైనా పొలాలు లేకనా, లేకపోతే వసతులు లేకనా, ఇక్కడ ఉన్నటువంటి వాటిని ఇంప్రూవ్ చేయడానికి వదిలి పెట్టి మేము ఇతర దేశాలకు రైతులను పంపిస్తాము అనే ఆలోచన చేసి అందులో ఆఫ్రికాకు అంటే మంత్రిగారిని అడగదల్చుకున్నాను. ఇంతవరకు భారతదేశంలో ప్రభుత్వ పరంగా ఎప్పుడైనాసరే ఒక ప్రాంతానికి రైతులను పంపించే సందర్భం ఏదైనా ఉన్నదా? గత చరిత్ర చూస్తే బానిసలను తీసుకొని వెళ్లి ప్రాజెక్టులు నిర్మి ంచుకొడానికి అక్కడ అభివృద్ధి చేసుకోడానికి, ఆ నాడు ఉన్నటువంటి బ్రిటీషర్సు, ఫ్రాన్సు వాళ్లు , ఆ దేశాలలో వాళ్లు అవలంబించిన సందర్భాలు మనం చూశాము. ఈ రోజు రైతాంగాన్ని తీసుకొనివెళ్లి ఉగండా లోపల అక్కడ పరిస్థితి ఏమిటి? ఎవరైనా ఇండివిడ్యువల్స్, రైతులు వెళ్లారా అన్నది చూడాలి. ఇండివిడ్యువల్‌గా వ్యాపారస్థులు వెళ్లారు, ఎవరైనా ఆపర్చ్యునిటీస్ వుంటే వెళ్లిన సందర్భాలు ఉన్నాయి. అదే విధంగా ఉగండాలో మనకు చరిత్ర వున్నది. మన వాళ్లు వెళ్లిన తరువాత భారతీయులు అక్కడ నుంచి తరిమివేయబడ్డారు. వాళ్లు అక్కడ నుంచి వెళ్లి ప్రపంచంలో రకరకాలుగా అవస్తలు పడి ఇబ్బందులు పడ్డారు ఆ విషయం మీకు తెలుసు. ఆ దేశం నుంచి తిరిగి వస్తే మనం ఇక్కడ కొంతమందికి ఎకామిడేట్ చేయవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ విషయాలు మీకు తెలుసు. మీరు ఎన్నో క్యాజువల్‌గా చేస్తున్నారు. ఇది కూడా క్యాజువల్‌గా ఆలోచన వచ్చి చెబుతున్నారా మాకు అర్థం కావడం లేదు. దాని మీద క్లారిటీ వుంటే కనీసం సభకు ఆ రిపోర్టు ఒకసారి ఇస్తే అతను ఎంత పెద్ద అడ్వైజరో మేము ఒకసారి చూస్తాము.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, సిసిరెడ్డిగారు, స్టడీ చేసిన రిపోర్టు అది అసెంబ్లీలో ఉంచుతాము. సభ్యులు చూడవచ్చు. Nothing is screte. వాళ్లు పోయి అధ్యయనం చేసినటువంటిది నేను చెబుతున్నాను. ఇది ప్రభుత్వం ఇంకా నిర్ణయించలేదు. ఎంక్వైరీ వచ్చినప్పుడు అటువంటి అవకాశాలు ఉన్నాయోమో స్టడీ చేయడం తప్పు అని నేను అయితే అనుకోవడం లేదు. మేము అయితే అరిచేతిలో వైకుంఠం చూపించలేదు. ఈ రోజు అమెరికా వెళ్లితే ఈ రాష్ట్రాన్ని అమెరికా చేస్తామని, చైనా వెళితే రాష్ట్రాన్ని చైనా చేస్తామని, జపాన్ వెళ్లితే ఈ రాష్ట్రాన్ని జపాన్ చేస్తామని, సింగపూర్ వెళ్లితే ఈ రాష్ట్రాన్ని సింగపూర్ చేస్తామని, మేము అనడం లేదు. ఇప్పుడు వాళందరిని అక్కడి పంపిస్తే స్వర్గసీమ చేస్తామని లేదా రైతులను అందరిని అక్కడికి పంపిస్తామని నేను అనడం లేదు. ఒక ఎంక్వైరీ వచ్చినప్పుడు - let us keep all the options open. తలుపులు మూయాల్సిన అవసరం లేదు.

బట్ స్టిల్ ఏదైనా అవకాశం వుంటే ప్రభుత్వం పంపిస్తుంది. ముందు ప్రభుత్వం పంపేది కేవలం ఒక టీమ్ని, ఒక స్టడీ టీమ్ అన్ని రాజకీయపార్టీలకు సంబంధించిన వాళ్లను పంపిస్తాము. స్టడీ చేసిన తరువాత కూడా గవర్నమెంటు ఏదో పంపించే సమస్యే లేదు. ఉ.9.40

ఇథియోపియాపైన మన అభిప్రాయం ఏమిటి? అక్కడ మనుష్యులను పీక్కుని తింటారనే అభిప్రాయం ఉన్నది. Many cannibals are there. మన దేశంనుండి వెళ్లిన రైతులు ఇథియోపియాలో కూడా ఉన్నారు. అక్కడ ఏదో ఉందని చెప్పగానే కాదు. మంచిగా ఉంటేనే we will take a positive decision. లేకపోతే మీరు చెప్పండి. ఒక్కసారి కూడా స్టడీటూర్కు పంపించవద్దనే ఎడ్వైజ్ ఇవ్వండి, చూద్దాం. అటువంటి ఎడ్వైజ్ ఇస్తే చూద్దాము.

## మెదక్, నిజామాబాద్ జిల్లాల్లోని ప్రాజెక్టులకు మంజీరా నీరు

ప్రశ్న నెం. 122(1968)

శ్రీమతి ఎం. పద్మాదేవేందర్రెడ్డి (రామాయంపేట) – గౌరవనీయులైన భారీసాగునీటిశాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) ప్రత్యేకించి, కృష్ణా జలాలను హైదరాబాద్కు సరఫరాచేసే విషయాన్ని దృష్టిలో ఉంచుకుని మెదక్, నిజామాబాద్ జిల్లాలలోని ప్రాజెక్టలకు మంజీరా జలాలను కేటాయించేందుకు ప్రభుత్వంవద్ద ఏదైనా ప్రతిపాదన ఉన్నదా?

ఆ) అయితే, దీనిని ఎప్పటిలోగా పూర్తిచేయడమవుతుంది?

**భారీసాగునీటిశాఖామంత్రి (శ్రీ పొన్నాల లక్ష్మయ్య):**

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీమతి ఎం. పద్మాదేవేందర్రెడ్డి: అధ్యక్షా, మంత్రిగారి సమాధానం వింటే మెదక్, నిజామాబాద్ రైతులు ఆత్మహత్యలు చేసుకోవలసిన అవసరం లేదు, గుండె ఆగిచస్తారు. ఎందుకంటే ఈ సింగూరు కట్టినప్పుడు మెదక్జిల్లావాసులకు అక్కడ ఉన్న కాలువలద్వారా 40,000 ఎకరాలకు నీరు అందించాలని ఒక జి.ఓ. తీశారు. ఘన్పూర్ ఆయకట్టుకు 4.06 టి.ఎం.సి.ల నీటి ఎలకేషన్ ఉండేది. నిజాంసాగర్ ప్రాజెక్ట్కు 8 టి.ఎం.సి.ల నీరు ఇవ్వాలనే జి.ఓ. ఒకటి ఉన్నది. అయినా ఇప్పటివరకు ఒక్క చుక్కనీరు కూడా ఘన్పూర్, నిజాంసాగర్లకు వెళ్లటంలేదు. రైతులు పంటలు వేసిన ప్రతిసారి ప్రజాప్రతినిధులమీద ఒత్తిడి పెరగటంవల్ల మినిస్టర్గారివద్దగాని, ముఖ్యమంత్రిగారివద్దగాని నీటిగురించి భిక్షం ఎత్తుకోవలసిన పరిస్థితి ఏర్పడుతోంది. కృష్ణానీరు హైదరాబాద్కు తరలించిన తరువాత ఆ జలాలను మెదక్జిల్లావాసులకు ఇస్తామని గతంలో చెప్పటం జరిగింది. త్రాగునీటికోసం ఇప్పుడు ప్రభుత్వం ప్రయారిటీ ఇస్తుందని చెబుతున్నారు. మెదక్, నిజామాబాద్ జిల్లాల్లో త్రాగునీటి సమస్య చాలా దారుణంగా ఉన్నది. ఏడుపాయల జాతర జరుగుతుంది. ఆ ప్రాంతంలో త్రాగునీటి సమస్య ఉండటంవలన ఒక్క చుక్కనీరు కూడా రావటంలేదు. మొన్న ముఖ్యమంత్రిగారిని కలిసినప్పుడు మేము చెప్పాము. .3 టి.ఎమ్.సి.ల నీటిని వదులుతామని వారుచెప్పారు. అయితే మినిస్టర్గారు .2 టి.ఎమ్.సి.లకు మాత్రమే ఆర్డర్ ఇచ్చారు. కాలువల మధ్యన గుంటలు ఉండటంవలన ఆ నీరు మధ్యలోనే ఇంకిపోవటం జరిగింది. ఒక్క చుక్కనీరు కూడా పాపన్నపేట మండలంలోని ఏడుపాయల జాతరవద్దకు వెళ్లలేదు.

త్రాగునీటి సమస్య అధికంగా ఉన్నది. ఎన్ని అడుగులు లోతుకు వెళ్లినా బోర్లలో నీరు పడటంలేదు. ట్రాన్స్‌పోర్టేషన్‌ద్వారా నీటిని సప్లై చేస్తామని ప్రభుత్వంవారు చెబుతున్నారు. ఎట్లా చేస్తారు? ట్యాంకర్స్ ఎక్కడ ఉన్నాయి? నీరు ఎక్కడ పడుతుంది? ఎక్కడనుండి తీసుకురావాలి? మెదక్ జిల్లాలో మొత్తం 10 నియోజకవర్గాలు ఉంటే 8 నియోజకవర్గాలలో ఏదో ఒక నీటి సమస్య ఉన్నది. అన్ని నియోజకవర్గాలలో నీటి అవసరం ఉన్నది. ప్రతి నియోజకవర్గంలో ఉన్న ప్రజల దాహార్తి తీర్చవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉన్నది. అయితే ఇక్కడ ఇంకో ముఖ్యమైన విషయం ఒకటి ఉన్నది. 8 నియోజకవర్గాల్లో అంతోఇంతో నీరు ఉన్నది. నారాయణఖేడ్, జహీరాబాద్, గజ్వేల్, నర్సాపూర్, సిద్ధిపేట, మెదక్‌లలో ఏదో ఒక చిన్న స్కీమ్‌ద్వారా అయినా అక్కడి ప్రజల దాహార్తిని తీరుస్తున్నారు. రామాయంపేట, దొమ్మాటలలో దారుణమైన పరిస్థితులు నెలకొని ఉన్నాయి. కొన్ని ప్రతిపాదనలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లటం కూడా జరిగింది. గజ్వేల్, నర్సాపూర్, దొమ్మాటలకు సింగూరునుండి నీరు ఇచ్చే విషయమై నాబార్డ్ ఎప్రైజల్ కోసమై ఒక ప్రతిపాదనను పంపించట జరిగింది. దానిద్వారా మెదక్ జిల్లాలోని 9 నియోజకవర్గ ప్రజల దాహార్తిని తీర్చటానికి ప్రభుత్వం కృషిచేస్తున్నది. రామాయంపేట ఏమి పాపంచేసింది? ఆంధ్రప్రదేశ్ మ్యాప్‌నుండి రామాయంపేటను తొలగిస్తారా? ఒక్క చుక్క నీరు ఇవ్వటం కూడా జరగటంలేదు. మెదక్, నిజామాబాద్ జిల్లాల్లోని అన్ని నియోజకవర్గాల్లో కనీసం మంచినీరు అయినా అందించవలసిన అవసరం ఉన్నది. మంచినీటి సమస్యను తీర్చాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్షయ్య: అధ్యక్షా, మంజీరా నీటిని మెదక్, నిజామాబాద్ జిల్లాలకు ఎక్స్‌క్లూజివ్‌గా కేటాయించే ప్రతిపాదన ఉందా అని ప్రశ్నలో అడిగారు. దానికి ప్రభుత్వంవద్ద అటువంటి ప్రతిపాదన లేదని స్పష్టంగా చెప్పాము. డ్రింకింగ్ వాటర్‌గురించి మాట్లాడుతున్నారు.

శ్రీ పి. శశిధర్‌రెడ్డి(మెదక్): అధ్యక్షా,................(అంతరాయం)

శ్రీ ఎస్. రామలింగారెడ్డి(దొమ్మాట): అధ్యక్షా, ................ (అంతరాయం)

మిస్టర్ స్పీకర్: వారు జవాబు చెప్పిన తరువాత మీరు అడగవచ్చు. దయచేసి కూర్చోండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: మంచినీటి సమస్యపై మీరు వ్యక్తంచేసిన ఆవేదనతో నేను కూడా ఏకీభవిస్తున్నాను. చాలా కష్టతరమైన సమస్య ఇది. కాని రైతులు ఆత్మహత్యలు చేసుకుంటారని పదేపదే చెప్పటం, ప్రభుత్వం ఈ ప్రతిపాదన లేదని చెప్పినంతమాత్రాన అదేదో జరుగుతుందని చెప్పటం మంచిది కాదు. చర్చించుకోవటం మంచిదే. దీనిపై సానుకూలంగా స్పందించే విషయంలో మీ సలహాలు ఏవైనా ఉంటే అవి తప్పనిసరిగా చర్చిద్దాము. సింగూరునుండి జంటనగరాలలో నీటిసరఫరాకోసం 7 టి.ఎం.సి.ల నీరు, మహబూబ్‌నగర్ కెనాల్, ఫతేనగర్ కెనాల్, ఘన్‌పూర్ ఆయకట్టుక్రింద 4 టి.ఎం.సి.లు, నిజాంసాగర్ ప్రాజెక్ట్‌కు 8.35 టి.ఎం.సి.లు, ఎవాపరేషన్, సిల్ట్ అండ్ క్యారీ ఓవర్ కెపాసిటిక్రింద 10 టి.ఎం.సి.లు, మొత్తం 29.91 టి.ఎం.సి.ల నీరు ఎలోకేట్ చేయటం జరిగింది. కాని ఈమధ్యన క్రొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత జూన్ మాసములో గౌరవసభ్యులతో సమీక్షించటం జరిగింది. సింగూరుక్రింద వ్యవసాయానికి నీరు కావాలని, 40,000 ఎకరాలకు నీరు అందించే కార్యక్రమంచేపడితే బాగుంటుందని, జంట నగరాలకు నీరిచ్చేందుకు కృష్ణానదీజలాలను తరలిస్తున్నారు కాబట్టి ఆ నీటితో అక్కడ సాగునీటి సౌకర్యం కల్పించవచ్చని ఆనాడు ప్రస్తావిస్తే దానిపై ప్రభుత్వం స్పందించి ఒక కమిటి వేశారు.

Details of the proposals are Left Bank Canal length about 48 Kms. for 37,500 acres. Right Bank Canal length about 12 Kms. For 2,500 acres. ఇది ప్రతిపాదనల స్థాయిలోనే ఉన్నది. జంటనగరాల నీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని ఒక కమిటి ఏర్పాటుచేయటం జరిగింది. ప్రిన్సిపల్ సెక్రటరి, ఇరిగేషన్, ప్రిన్సిపల్ సెక్రటరి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ఎమ్.డి., హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్, కలెక్టర్ అండ్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్, మెదక్, ఇ.ఎన్.సి., ఇరిగేషన్ హైదరాబాద్‌లతోకలిపి ఒక కమిటివేసి దీని సాధ్యాసాధ్యాలను పరిశీలించి సాంకేతిక, ఆర్థిక కోణాలు పరిశీలించి రిపోర్ట్ ఇచ్చిన

తరువాత దానిపై నిర్ణయం తీసుకుంటామని గతంలో చెప్పాము. Next meeting of the Committee scheduled for 21st of this month. ప్రశ్నకు సంబంధించిన సమాధానం ఇది. డ్రింకింగ్ వాటర్‌గురించి అడిగారు. జలాశయాల్లో చాలా తక్కువ ఇన్‌ఫ్లోస్ ఉన్నాయి. నావద్ద ఉన్న స్టాటిస్టిక్స్ ప్రకారం సింగూరు జలాశయానికి 4 టి.ఎం.సి.ల నీరు వచ్చింది. చాలా దుర్భరమైన పరిస్థితులు ఉన్నాయి. జంటనగరాలకు త్రాగునీరు ఇవ్వటానికి మంజీరానీటినే ముఖ్యంగా పెట్టుకున్నారు కాబట్టి ప్రస్తుతం ఇతర ప్రాంతాలకు ఇచ్చే పరిస్థితులు లేకపోయినా అవసరమైనప్పుడు ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుంది.

శ్రీ ఇ. రాజేందర్ (కమలాపూర్): అధ్యక్షా, స్పెసిఫిక్‌గా మూడు విషయాలు అడుగుతున్నాను. ఒకప్పుడు మంజీరాలో బోలెడంత వాటర్ ఉండేది. అప్పుడు ఆ వాటర్ ఆవశ్యకత, అవసరం అంత లేకపోయింది. కాని నిజాంసాగర్‌క్రింద ఉన్నటువంటి మొత్తం 2.75 లక్షల ఎకరాలు ఏవైతే సాగవుతున్నాయో ఈనాడు ఒక్క ఎకరం కూడా సాగవటంలేదు. ఈనాడు 400, 500 అడుగుల లోతుకు వెళ్లినప్పటికీ ఒక్క చుక్క నీరు కూడా పడటంలేదు. క్రిందకు వెళ్లేకొద్దీ ఫ్లోరైడ్ వచ్చే అవకాశం కూడా ఉన్నది. ప్రభుత్వానికి ప్రయారిటీస్ మారాయి. త్రాగునీటి కోసం కోట్ల రూపాయలు ఖర్చుపెడతున్నాము కాబట్టి, మన ప్రయారిటీస్ ఆవిధంగా ఉన్నాయి కాబట్టి ఇప్పటికైనా గోదావరి జలాలు, కృష్ణా జలాలపైన ఆధారపడుతున్న ఈ ప్రాంతాలకు నీరు ఇవ్వాలి. మెతుకులేని మెదక్‌జిల్లానుండి వాటర్ తీసుకుపోవటం సమంజసం కాదు. సాగునీరు, త్రాగునీరు ఆ ప్రాంతానికి లేకుండా ఇతర ప్రాంతాలకు తరలించటం మంచిది కాదు.

శ్రీమతి వి. సునీతాలక్ష్మారెడ్డి (నర్సాపూర్): అధ్యక్షా, మంజీరానది మా నియోజకవర్గం ప్రక్కనుండి ప్రవహించినప్పటికీ మేము నీరులేక భూములు సాగులోకి తెచ్చుకోలేని పరిస్థితుల్లో ఉన్నాము. గోదావరి బేసిన్‌లో లిఫ్ట్‌లపైన బ్యాన్ ఉన్నది. జంటనగరాలకు డ్రింకింగ్‌వాటర్ ఇస్తున్నారు. మేమ ఇవ్వవద్దని అనటంలేదు. కాని ఇక్కడకు కృష్ణావాటర్ వస్తుంది కాబట్టి ఆ వచ్చిన వాటర్‌ను లిఫ్ట్‌లద్వారా అక్కడ ఉన్న లోకల్ పీపుల్‌కు అందచేసే ప్రయత్నంచేయాలి. లిఫ్ట్‌లను మంజూయచేయాలి. ఒక లొకేషన్‌చూసి అక్కడ ఆనకట్ట నిర్మించితే గ్రావిటీద్వారా మా ఒక్క నియోజకవర్గానికేకాకుండా రామాయంపేట, మెదక్‌లకు కూడా నీరు అందించే అవకాశం ఉన్నది. తద్వారా ఎక్కువ ఎకరాలను సాగులోకి తీసుకువచ్చే అవకాశం ఉన్నది కాబట్టి ఆ దిశలో చర్యలు చేపట్టే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వంవద్ద ఉన్నదా?
ఉ.9.50

శ్రీ పి. శశిధర్ రెడ్డిః అధ్యక్షా, క్రిష్ణా జలాలను హైదరాబాదు సిటీకి తరలించే విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఆ జలాలను మెదక్, నిజామాబాద్ జిల్లాలకు కూడా సరఫరా చేసే ప్రతిపాదన ఏదైనా వుందా అంటే మంత్రి గారు లేదన్నారు. నేను వారిని సూటిగా ఒక ప్రశ్న అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః దానిలో exclusively అని వున్నది.... దానికి లేదని మంత్రి గారు జవాబు చెప్పారు.

శ్రీ పి. శశిధర్ రెడ్డిః అధ్యక్షా, మేమడిగేది మంత్రి గారి దయాదాక్షిణ్యాల కోసమో లేక గత ప్రభుత్వాల దయాదాక్షిణ్యాల కోసమో కాదు. ఘన్‌పూర్ ఆనకట్టను 1905లో కట్టారు. ఘన్‌పూర్ ఆనకట్టకు నాలుగు టి ఎం సిలు, నిజాంసాగర్‌కు ఏడు టి ఎం సిలు ఇవ్వాలని ప్రతిపాదిస్తూ ఒక జి ఒ వుంది. కాని మంత్రి గారు ఈ ప్రశ్నకు సమాధానంగా లేదని ఏ విధంగా జవాబు చెబుతారు? వర్షాలు పడకపోతే ఎవరూ ఏమీ చేయలేరు. కాని గత 27 సంవత్సరాలుగా మా జిల్లాలోని పంటలన్నీ ఎండబెట్టి హైదరాబాదుకు త్రాగునీరు ఇస్తున్నారు. ఇప్పుడు క్రిష్ణా నుండి జంటనగరాలకు మూడు టి ఎం సిల నీరు ఏదైతే వస్తుందో ఆ వాటర్‌ను కటాఫ్ చేసి దాని ద్వారా ఘన్‌పూర్ ఆనకట్టకు నీరిచ్చే ప్రతిపాదన చేస్తారా?

MR.SPEAKER: Minister Garu, you can make note of it and reply.

శ్రీ బి. గోవర్ధన్ (బాన్సువాడ): అధ్యక్షా, మెదక్ జిల్లా గౌరవ సభ్యులు సాగు నీటి గురించి మాట్లాడుతున్నారు. మా నిజామాబాదు జిల్లాకు నీరు రావాలంటే బోధన్ దాటి రావాలి. మా జిల్లాకు 0.3 టి ఎం సి ల నీరు ఇస్తామని గౌరవ ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చారు. కేవలం నిజాంసాగర్ వాటర్ వల్లనే ఈనాడు దాదాపు కొన్ని వందల గ్రామాలకు వివిధ స్కీముల ద్వారా త్రాగు నీరు సరఫరా అవుతున్నది. ప్రస్తుతమున్న నీరు దాదాపు ఏప్రిల్ వరకు మాత్రమే సరిపోతుంది. మెదక్ జిల్లాకు సాగు నీరు ఇవ్వడం వల్ల మా నిజామాబాద్ జిల్లాలో త్రాగునీటికి ఇబ్బంది ఏర్పడుతుంది. ఏప్రిల్ తరువాత చాలా ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడతాయి. ఈ నాడు బోర్లు వెయ్యి అడుగుల లోతుకు వేసినా నీరు పడని పరిస్థితులున్నాయి. అందువల్ల కనీసం ఒక్క టి ఎం సి అయినా మా జిల్లాకు ఇస్తే ఎవాపోరేటెడ్ లాసెస్ అవీ అన్నీ పోను కనీసం త్రాగడానికి అయినా నీటిని అందించడానికి వీలవుతుంది కాబట్టి మంత్రి గారు తప్పకుండా సభకు హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధన రెడ్డి(ఖైరదాబాద్): అధ్యక్షా, హైదరాబాద్ సిటీకి మంజీరా, సింగూర్ ప్రాజెక్టుల నుండి త్రాగు నీరు ఇవ్వడం జరుగుతున్నది. గతంలో హైదరాబాదు సిటీ నిజాం ప్రభుత్వానికి మాత్రమే రాజధానిగా వుండేది. అప్పుడు గండిపేట్, హిమాయత్‌సాగర్‌ల నుండి వచ్చే నీరు సరిపోయేది. ఆ తరువాత హైదరాబాదు సిటీ ఆంధ్ర రాష్ట్రానికి రాజధానిగా మారిన తరువాత 22 జిల్లాల నుండి ప్రజలు రాకపోకలు సాగించడం వల్ల ఆ నీరు సరిపోకపోవడంతో స్వర్గీయ నీలం సంజీవరెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు సింగూరు, మంజీరా ప్రాజెక్టుల నుండి నీరు తీసుకోవడం జరిగింది. ఈ క్రిష్ణా జలాలు 2000 సంవత్సరం నుండి 16.5 టి ఎం సిలు హైదరాబాదు సిటీకి తీసుకురావడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. (మైకు కట్ అయింది)

మిస్టర్ స్పీకర్: జనార్ధన్ రెడ్డి గారూ, ప్రశ్న అడగండి. It is not connected with this.

శ్రీ పి. జనార్ధన రెడ్డి: సార్ ఈ రోజున రాష్ట్రంలోని 22 జిల్లాలకు సంబంధించిన ప్రజలు హైదరాబాదు నగరంలో వుంటున్నారు. అందువల్ల త్రాగునీటికి చాలా ఇబ్బందులు ఏర్పడ్డాయి. దీనిని గుర్తించి తగిన చర్యల కోసం ఆలోచించాలి. హైదరాబాదు సిటీకి 270 ఎం జి డి లు నీటి సరఫరా కోసం తగిన చర్యలు తీసుకోవాలి. లేకపోతే చాలా ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడతాయి. ఇప్పటికే త్రాగునీటికి సంబంధించి చాలా తీవ్రమైన పరిస్థితి వుంది.(మైకు కట్ అయ్యింది.)

MR.SPEAKER: That is a different question. దాని కోసం మీరు వేరే ప్రశ్న వేయండి.

శ్రీ ఎస్. రామలింగారెడ్డి: అధ్యక్షా, మా మెదక్ జిల్లాకు ప్రభుత్వం చేసిందేమిటని నేను మీ ద్వారా అడుగుతున్నాను. సింగూరు ప్రాజెక్టు నీళ్లు హైదరాబాదుకు తరలించవద్దని మేము అనడం లేదు. మా జిల్లా అవసరాలు తీరిన తరువాతనే తరలించాలని మేము కోరుతున్నాము. బడ్జెట్‌లో రు. పది కోట్లు హైదరాబాదు మెట్రో వాటర్‌బోర్డుకు పెట్టారు. కాని ఇరిగేషన్ పద్దు నుండి ఫండ్స్ ఇవ్వడం ఎంతవరకు సమంజసమని మేము అడుగుతున్నాము. మాకు అల్ కబీర్ అని ఒక అల్లానా ఫ్యాక్టరీ ఇచ్చారు. మా జిల్లా నుండి హైదరాబాదుకు త్రాగు నీరు అందించడం వల్ల మా జిల్లాలో సాగు నీరు లేక పోవడం వల్ల పంటలు బీడు పడిపోయి రైతులు పంటలు పండించలేక కరువులు, ఆకలి చావులకు గురవుతున్నారు. పశువులకు కూడా త్రాగు నీరు లేక ఎండిపోయి యాంత్రిక వధశాలలకు తరలించబడుతున్నాయి. గౌరవ ముఖ్యమంత్రి గారు ఆకలిచావులకు గురైన రైతులకు నష్టపరిహారంగా ఇచ్చిన మొట్టమొదటి చెక్ మా జిల్లా నుండే ఇవ్వడం జరిగిందన్న విషయాన్ని గుర్తించి ఆలోచించాలని కోరుతున్నాను.

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్ఃమినిస్టర్ గారు జవాబు చెబుతారు కూర్చోండి.....

శ్రీ ఎస్. రామలింగా రెడ్డిః సార్, ఇది మా మెతుకు జిల్లాకు సంబంధించిన రైతుల ప్రధాన సమస్య సార్.....

మిస్టర్ స్పీకర్ః అందుకే కదా, ఇంత సమయం ఇచ్చాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః అధ్యక్షా, గత నాలుగైదు సంవత్సరాలుగా రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులున్న విషయం అందరికీ తెలిసిందే. నీరే లేని పరిస్థితుల్లో నీరివ్వాలని అడగడం, డిమాండ్ చేయడం అంటే నాకు అర్థం కావడం లేదు. మన రాష్ట్రంలో ఏ ప్రభుత్వాలైనా ఎక్కడైనా త్రాగు నీరు ప్రధాన అంశంగా తీసుకుంటాము. సాగు నీరు కంటే ముందుగా త్రాగు నీరు అవసరం . జంటనగరాలకు ఏడు టి ఎం సి ల నీటిని ఈ మంజీరా నుండి, సింగూరు నుండి తీసుకుంటాము. తరువాత నాలుగు టి ఎం సిలు ఘన్‌పూర్ ఆనకట్టకు ఇవ్వవలసిన అవసరముంది. ఆ తరువాత నిజాంసాగర్ నీరు ఇవ్వవలసిన అవసరముంది. ఈ విషయాలను ప్రభుత్వం కూడా ఒక జి.ఒ లో పొందుపరచింది. ఇందులో ఎవరికీ ఎటువంటి అనుమానాలుండవలసిన అవసరం లేదు. కాని ఈ మధ్య రాష్ట్ర ప్రభుత్వం అంబర్‌పేట్ వద్ద జంటనగరాల సివరేజ్ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడానికి టెండరింగ్ ప్రాసెస్ కూడా పూర్తి చేయడం జరిగింది. దాని ద్వారా ట్రీట్ అయిన వాటర్‌ను నాలుగు టి ఎం సి ల మేరకు నక్కవాగులో కలుపడానికి , తద్వారా దానిని ఇరిగేషన్ ఫెసిలిటీస్ కొరకు ఉపయోగించుకోవడానికి ఒక ఆలోచన వుంది. ఇది కేవలం ప్రాథమిక ప్రతిపాదన దశలో వుంది. సంబంధిత అధికారులందరితో ఏర్పాటైన కమిటీ దీనిని ఆర్థికంగా, సాంకేతికంగా ప్రజల మనో భావాలకు విరుద్ధం కాని విధంగా, దీని వల్ల డ్రింకింగ్ వాటర్ పొల్యూట్ అవుతుందన్న అపోహలు లేకుండా వారి మనో భావాలకు అనుగుణంగానే అన్ని అంశాలను పరిశీలన చేసి రిపోర్టు ఇచ్చిన అనంతరం ఈ కార్యక్రమం గురించి ఆలోచిస్తాము. అట్లాగే గౌ.సభ్యులు గోవర్థన్ రెడ్డి గారు నిజాం సాగర్ కింద బోధన్‌కు నీటి సరఫరా గురించి అడిగారు. సాధారణంగా 0.2 టి ఎం సి మరియు 0.3 టి ఎం సి కలిపి మొత్తం 0 .5 టి ఎంసి నీరు విడుదల చేసే పరిస్థితి వుంది. ఇది సంవత్సరానికి రెండు మూడు సార్లు విడుదల చేయడం జరుగుతుంది. గత సెప్టెంబర్‌లో 0.5 టి ఎం సిలు విడుదల చేయడం జరిగింది. ప్రస్తుతం నీటి పరిస్థితి ఆశాజనకంగా లేదు. అదేవిధంగా జనార్థన రెడ్డి గారు హైదరాబాదు సిటీకి ఆపకుండా త్రాగు నీరు సవ్యంగా ఇవ్వాలని కోరారు. త్రాగు నీటిని ప్రధాన అంశంగా ప్రభుత్వం గుర్తించింది కాబట్టి ప్రస్తుతానికి ఆ ఆలోచన లేదు.

శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డిః అధ్యక్షా, మంత్రి గారు చెప్పిన సమాధానం బాధాకరం. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా వున్నారు. కేవలం మా మెదక్ జిల్లాకు ఒకటిన్నర టి ఎం సిలు ఇస్తే సరిపోతుంది. రాష్ట్రంలో జల యజ్ఞం క్రింద కొన్ని వేల కోట్ల రూపాయలతో 26 ప్రాజెక్టులను ప్రభుత్వం చేపడుతున్నది. కేవలం వంద కోట్ల రూపాయలఖర్చుతో ఒకటిన్నర టి ఎం సిలు మా జిల్లాకు కేటాయిస్తే అన్ని నియోజకవర్గాలకు ప్రయోజనం కలుగుతుంది.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః అధ్యక్షా, సాగు నీటి కోసం వారు చూస్తున్నారు. సంబంధిత అధికారులతో నియమించబడిన కమిటీ ద్వారా ఈ విషయాలన్నిటినీ కూలంకషంగా పరిశీలించిన అనంతరం గౌ.సభ్యులకు తెలియజేస్తాము. ఏడు టి ఎం సిల సింగూరు జలాలు జంటనగరాల త్రాగునీటి కోసం కేటాయించడమైందని ఇదివరకే చెప్పాను. తరువాత నాలుగు టి ఎం సిలు ఘన్‌పూర్ ఆనకట్టకు కేటాయించడం జరిగింది. త్రాగు నీటి సమస్యకు ప్రథమ ప్రాధాన్యమిచ్చి తరువాత సాగు నీటికిఅవకాశమివ్వడం జరుగుతుంది. నిజామాబాద్ జిల్లా శాసనసభ్యుల ఆందోళనను కూడా దృష్టిలో పెట్టుకొని ఆ కమిటీ రిపోర్టు

వచ్చిన తరువాత మెదక్ మరియు నిజామాబాద్ జిల్లా శాసనసభ్యులతో ఒక సమావేశం ఏర్పాటు చేసి తగిన నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

ఉ.10.00

## చేనేత కార్మికుల సంక్షేమం

ప్రశ్న నెం.123(2092)

Sri T. Gopala Krishna (peddapuram), Sri Komireddi Ramulu (Metpally), Sri Chada Venkata Reddy (Indurthi), Sri G.Demudu (chintapalli)), Sri P. Venkat Reddy (Mungode), Sri Shaik Nazar Vali (Vijyawada West), Sri R.Ravindra Kumar (Devarakonda), Sri P. Venkateswarlu(Burgampahad) , Sri G.Babji(Parvada), Sri D.L.Ravindra Reddy (Mydukur), Sri G.S.S.Sivaji (Sompeta), Smt. K. Prabhavathamma (Rajampet)and Kumari P.Sujatha (Achanta) - Will the Chief Minister be pleased to state:

a) Whether it is a fact that several handloom workers have lost their employment and several handloom societies have become sick;
b) If so, the steps being taken by the Government for the welfare of handloom workers and to strengthen handloom industry
c) Whether there is any proposal with the Government to waive the loans taken by the handloom societies which are running in losses; and
d) The steps being taken by the Government to reduce the stocks of the cloths piled up in handloom societies?

**MINISTER FOR RURAL DEVELOPMENT(ON BEHALF OF CHIEF MINISTER) (SRI D. SRINIVAS):**

a) Yes Sir.
b) Statement is placed on the Table of the House.
c) No sir.
d) Statement is placed on the Table of the House.

**STATEMENT TO LAQ NO.2092 (STARRED)**

*ANSWER TO (b) AND (d)*

Government have taken the following measures during the last 9 months to help the Handloom Industry.

1. Interest Subsidy Rs.2.80 crores sanctioned and released by Government.
2. 30,000 Artisan Credit Cards allocated to weavers so far 6,785 artisan credit cards have been issued to weavers with financial outlay of Rs.1198.73 lakhs.
3. 9,750 Prime Minister's Rozgar Yojana (PMRY) units to the weavers, so far 1102 units have been sanctioned by Banks.
4. Government have enhanced the Handlooms and Textiles Department Budget from Rs. 50.69 crores to Rs.76.85 crores over last year.
5. Government have taken steps to conduct permanent market outlets to provide marketing facilities to local weavers for the sale of handloom cloth in (19) Netha Bazars in the Districts.
6. Government have also implemented the following developmental and welfare schemes.

*ii) DEVELOPMENTAL SCHEMES*

(i) Deendayal Hathkargh Protsahan Yojana
(ii) Integrated Handloom Village Development Scheme
(iii) Project Package Scheme
(iv) Design Development Project through the National Institute of Fashion Technology, Hyderabad
(v) Reimbursement of one time rebate under 10%
(vi) Interest Subsidy / Rebate Scheme
(vii) Exhibitions
(viii) Artisan Credit Cards
(ix) Prime Minister's Rozgar Yojana (PMRY) Scheme
(x) Integrated Handloom Training Project
(xi) Yarn Supply
(xii) Establishment of Apparel / Textile Parks

*iii) WELFARE SCHEMES*

(i) Housing Scheme
(ii) Health Package Scheme
(iii) Thrift Fund - cum - Saving and Security Scheme
(iv) Bunker Bhima Yojana
(v) Oldage Pension Scheme

*(iv) CLEARANCE OF PILED UP STOCKS*

1. Rs.10.00 crores sanctioned and released to Andhra Pradesh State Handloom Weavers Cooperative Society Ltd., (APCO) towards revolving fund for procurement of stocks from Weavers Cooperative Societies.
2. 32 exhibitions/ Special Handloom Expos have been conducted during 2004-2005 and sales effected Rs.13.47 crores. Apart from above National Handloom Expo was also conducted at Hyderabad from 16.10.2004 to 7.11.2004 and sales worth Rs.6.28 crores effected.
3. APCO procured handloom Stocks from Weavers Cooperative Societies worth of Rs. 31.88 crores.
4. APCO sales effected to the tune of Rs.71.77 crores.
5. APCO opened new two sales emporia.
6. Wages to weavers on livery increased by APCO.

శ్రీ తోట గోపాలకృష్ణ : అధ్యక్షా, రెండు విషయాలు మాత్రమే చెబుతాను. మన రాష్ట్రంలో వ్యవసాయం తర్వాత రెండవ స్థానం ఆక్రమించుకుంటున్న రంగం చేనేత రంగం . మన రాష్ట్రంలో వీవర్స్ కమ్యూనిటీవాళ్లు చాలా మంది వున్నారు. అనేక మంది చేనేత కార్మికులు తమ ఉపాధిని కోల్పోయిన విషయం, అనేక చేనేత సంఘాలు ఖాయిలా పడిన విషయం వాస్తవమేనా అని మేము అడిగిన ప్రశ్నకు మంత్రిగారు సమాధానం చెబుతూ, కరెక్టే, అవునని ఒప్పుకున్నారు. మరొక ప్రశ్న – నష్టాలతో నడుస్తున్నట్టి చేనేత సంఘాలు తీసుకున్న రుణాలను రద్దు చేసేందుకు ప్రభుత్వం వద్ద ఏదేని ప్రతిపాదన వుందా అని అడిగితే లేదని సమాధానం చెప్పారు. అధ్యక్షా, వన్ టైమ్ సెటిల్‌మెంటు చాలా మందికి ఏర్పాటు చేశారు కాబట్టి వీటికి కూడా ఆ సదుపాయం కలిగిస్తే బాగుంటుందని నా ఒపీనియన్.

ఇంకొక విషయమేమంటే, పదిశాతం రిబేటును తగ్గించామని చెప్పారు మంత్రిగారు. పూర్వం కాంగ్రెస్ ప్రభుత్వం వున్నపుడు మనం అన్ని సహకార సంఘాలకు **throughout the year 20% rebate** ఇచ్చాం కాబట్టి అదే విధంగా ఇప్పుడు కూడా స్టేట్‌గవర్నమెంటు పది శాతం, సెంట్రల్ గవర్నమెంటు మరొక పదిశాతం మొత్తం ఇరవై శాతం రిబేటు ఇస్తే బాగుంటుందని ఈ సభాపూర్వకంగా కోరుతున్నాను. మరొక విషయమేమంటే, నూలు సరఫరా గురించి చెప్పారు. కేవలం చిలుప నూలు నుంచే ఈ చేనేత రంగానికి రా మెటీరియల్ వస్తుంది కాబట్టి దాన్ని ఎలాగైనా తగ్గించాలనే ఉద్దేశ్యంతో మిల్స్ వాళ్లందరున్నారు. ఆవి

ధంగా తగ్గించడం వల్ల మొత్తం చేనేత రంగం కుంటుపడుతుంది. కాబట్టి ఈ చిలుప నూలును ఎట్టిపరిస్థితుల్లో ఆపకుండా చేయాలని మంత్రివర్యులను కోరుతున్నాను.

అదే విధంగా పొదుపు నిధి –కం– సేవింగ్, భద్రతా పథకం – Thrift Scheme ను పెట్టారు. అదేమంటే వీవర్స్ కమ్యూనిటీ సభ్యులు ఎనిమిది పైసలు వసూలు చేసి ఆ పొదుపులో వుంచుతారు. స్టేటు గవర్నమెంటు నాలుగు పైసలు, సెంట్రల్ గవర్నమెంటు నాలుగు పైసలు కలిపి ఆ పొదుపును ఒక దిక్కున పెడతారు. కాని గత ఐదు సంవత్సరాల నుంచి ఒక్క నయాపైసా కూడా ఇవ్వలేదు. దాని వల్ల ఎన్నో కోట్ల రూపాయలు మురిగిపోయాయి . కావున ప్రభుత్వం దయచేసి వాళ్లకు ఆ డబ్బులు ఇవ్వాలని కోరుతున్నాను.

అధ్యక్షా, జనశ్రీ బంకర్ బీమా యోజన పెట్టారు. ఇంతకు ముందు గ్రూపు లింకేజీ వుండేది, రూ. 20 ల చొప్పున చెల్లించిన తర్వాత వడ్డీతో సహా ప్రీమియం చెల్లించేవారు. కాని 1.4.2004 నఏమి చేశారంటే కేంద్ర ప్రభుత్వం ద్వారా ఒక జీ.ఓ. పాస్ చేసి సెపరేట్‌గా జశ్రీ ను పెట్టారు. రూ. 40 లు, రూ. 90 లు మొత్తం రూ. 130లు ఇచ్చేవారు, ఈవిధంగా పూర్వంలో లింకేజీ స్కీము ఇచ్చేవారు. కాని ఈరోజు మొత్తం వచ్చే వరకు కూడా డబ్బు ఇచ్చే పరిస్థితి లేదు. ఆ విషయానిన కూడా పరిశీలించి అమలు చేయాలని కోరుతున్నాను. జవహర్‌లాల్ నెహ్రూ గారి టైములో నాలుగు స్పిన్నింగ్ మిల్స్ ఇచ్చారు. గుంతకల్, చీరాల, రాజమండ్రి మరియు నెల్లూరు లలో ఇచ్చిన నాలుగింటిలో మొదటి రెండింటినీ కూడా జవహర్‌లాల్ నెహ్రూ గారే ఓపెన్ చేయడం జరిగింది. అవి చాలా బాగా పని చేశాయి. కాని రాజమండ్రి, నెల్లూరు లోని రెండు స్పిన్నింగ్ మిల్స్ ఏమయిందో, కాకెత్తుకపోయిందో లేక ఎవరెత్తుకపోయారో తెలియదు, అవి రెండూ కూడా మూసేయబడ్డాయి, కావున వాటిని కూడా తెరిపించవలసిందిగా కోరుతున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

మీరు చేసిన తప్పుడు పనులకు మా మినిష్టర్‌గారిని సమాధానం చెప్పమని కోరుతున్నానండీ. చేనేత పరిశ్రమను నాశనం చేసింది మీరే. మహాత్మాగాంధీగారు ఏమి చెప్పారంటే, ఖాదీని వాడమని చెప్పారు. మన చీఫ్ మినిష్టర్ రాజశేఖర్ రెడ్డిగారు ఏమి చెప్పారంటే – వారానికి ఒక రోజు ఖాదీ వస్త్రాలను ధరించాలని చెప్పారు, కావున ఆమేరకు దాన్ని అమలు చేయాలని మంత్రిగారిని ఈ సభా ముఖంగా కోరుతున్నాను. వారు(తెలుగుదేశం) చేసిన పాపాలన్నింటినీ విడమరచి చెప్పాలని మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు అనేక ప్రశ్నలు, సూచనలు ఇచ్చారు. వాటితో నేను ఏకీభవిస్తూనే మరికొన్ని విషయాలను మంత్రిగారిని అడగదలుచుకున్నాను. మంత్రిగారు సెలవిచ్చినట్లుగానే – అసలు నష్టాలలో నడుస్తున్న సంఘాలు ఎన్ని వున్నాయి? వాటిని రివైవ్ చేసి సక్రమంగా నడిపించడానికి ప్రభుత్వ పరంగా ఏవిధమైన చర్యలు తీసుకోబోతున్నారు దయచేసి మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

ఈ సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి ప్రభుత్వ స్పందన బాగుంది. కాని ఈ సంక్షేమ పథకాల విషయంలో మధ్య దళారీల ప్రమేయం లేకుండా నేరుగా లబ్దిదారులే లబ్ధి పొందేలా ఒక కార్యాచరణ పథకాన్ని చేపట్టడానికి ఆలోచన చేయాలని కోరుతున్నాను. సిరిసిల్ల, పోచంపల్లి వంటి అనేక ప్రాంతాలలో చేనేత కార్మికులు ఆత్మహత్యల పాలవుతున్నారు. వారిని ఆదుకోవడానికి ఏదైనా ఎక్స్‌గ్రేషియా ప్రకటించడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుందా? పాలి వస్త్ర చీర ధోతీ పథకాన్ని ప్రవేశపెడతామని గవర్నర్ ప్రసంగంలో చెప్పారు. ఎప్పటి నుంచి ఈ పథకాన్ని ప్రవేశపెడతారు? ఈ చేనేత సంఘాలు బకాయిలు పడ్డాయి, వాటికి సంబంధించి వన్ టైమ్ సెటిల్‌మెంటు చేయవలసిన అవసరం వుంది. ఎందుకంటే బకాయిలు చెల్లించే పరిస్థితుల్లో ఈ సంఘాలు

లేవు. గతంలో ఈ చేనేత రంగాన్ని నిర్లక్ష్యం చేయడం జరిగింది. రైతుల తర్వాత రాష్ట్రంలో ఈ చేనేత కార్మికులు గణనీయమైన సంఖ్యలో వున్నారు. ఈ చేనేత రంగాన్ని పరిరక్షించి, చేనేత కార్మికులలో ఆత్మ స్థైర్యాన్ని, మానసిక స్థైర్యాన్ని పెంచడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకోబోతోందో తెలియజేయాలని కోరుతున్నాను. ఆప్కో నుంచి ఇప్పటి వరకు చేనేత సంఘాలకు చాలా బకాయిలు రావలసి వుంది. తక్షణమే ఆప్కో నుంచి ఈ బకాయిలు చెల్లించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈ సభా ముఖంగా కోరుతున్నాను.

కుమారి పి.సుజాత ః అధ్యక్షా, ఈరోజు చేనేత రంగానికి సంబంధించిన వాళ్లు చాలా దయనీయమైన స్థితిలో వున్నారు. ఈ రంగానికి చేయూతనిచ్చి ఆదుకునే వారు కరువయ్యారని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. గతంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం వుండగా పది వేల రూపాయల వరకు రుణాలను మాఫీ చేయడం జరిగింది. ఈ చేనేత కార్మికుల దుర్భర పరిస్థితుల దృష్ట్యా , వీరి ఆత్మహత్యలు, ఆకలిచావులు నివారించేందుకు రుణాలను రద్దు చేసే ఆలోచన ఏమైనా వుందా? అధ్యక్షా, నేను స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను, కొంత ఎక్కువ టైము ఇవ్వాలని కోరుతున్నాను. టెక్స్‌టైల్ ఇండస్ట్రీలో బడా కంపెనీలకు వడ్డీ రాయతీలతో రుణ సౌకర్యం కల్పిస్తున్న జాతీయబ్యాంకులు నష్టాలలో వున్న సంస్థలకు వన్ టైమ్ సెటిల్‌మెంటు అవకాశాన్ని కల్పిస్తున్నారు. కాబట్టి చేనేత సంఘాలకు కూడా ఈ వన్ టైమ్ సెటిల్‌మెంటును కల్పించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మంత్రిగారు ఇచ్చిన వివరాలు చూస్తే, పది శాతం రిబేటు ఇస్తున్నామని చెప్పారు. గతంలో చూస్తే, 20 శాతం వరకు రిబేటు ఇచ్చి నూలు అమ్మకాలు ప్రభుత్వమే జరిపించడం జరిగింది. ఈవిధంగా పది శాతం రిబేటు ఇవ్వడం వల్ల ఈరోజు చేనేత కార్మికులు నిరాశ్రయులై ఆకలి చావులతో అలమటిస్తున్నారు. కాబట్టి ప్రభుత్వం గతంలో మాదిరిగా 20 శాతం రిబేటు ఇచ్చి వాళ్లను ఆదుకునే ప్రయత్నం ఏమైనా చేస్తుందా! అని అడుగుతున్నాను. అలాగే ప్రతి సంఘానికి రూ. 5 లక్షల చొప్పున మార్జిన్ మనీ రిలీజ్ చేసే ఉద్దేశ్యం ఏమైనా ప్రభుత్వానికి వుందా? చేనేత వస్త్రాల నిల్వలు పేరుకపోయాయి. ఈ పరిస్థితుల్లో చేనేత కార్మికులను ఆదుకునేందుకు సాంఘిక సంక్షేమ హాస్టల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్, హాస్పిటల్ స్టాఫ్‌కు కావలసిన బట్టలను విధిగా చేనేత సంఘాల నుంచే సరఫరా చేసేలా చర్యలేమైనా చేపడతారా? దయచేసి తెలియజేయాలని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

ఉ.10.10

శ్రీ డి.శ్రీనివాస్ః అధ్యక్షా, గౌరవ సభ్యులు గోపాల కృష్ణ, చాడా వెంకటరెడ్డిగారు, సుజాతగారు దీని పైన వివిధ అంశాలను అడిగారు. నేను ఆన్సర్‌లో చాలా క్లియర్‌గా ప్రభుత్వం ఏ ఏ కార్యక్రమాలు చేపడుతుందో వివరించడం జరిగింది. గత తొమ్మిది మాసాలలో తీసుకున్న స్టెప్స్‌ను పరిశీలిస్తే , ఈ హ్యాండ్‌లూమ్ సెక్టార్‌ను స్ట్రెంగ్తెన్ చేస్తూ , వీవర్స్‌కు చేయూత ఇవ్వాలని చాలా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ పైల్డప్ స్టాక్‌ను క్లియర్ చేయడానికి రు.10 కోట్లు మంజూరు చేసి చాలా వరకు స్టాక్స్ కొనడం ప్రారంభం అయింది. ఎక్స్‌పోస్ ద్వారా రు.33.58 కోట్లు బట్టలు క్లియర్ చేయడం జరిగింది. ఆప్కో సేల్స్ టుది ట్యూన్ ఆఫ్ రు.89.45 కోట్లు ఫిబ్రవరి నెల వరకు గత సంవత్సరం రు.78 కోట్లు అయితే ఈ సంవత్సరం రు.89 కోట్లు అంటే సుమారు 11 కోట్లు ఎక్కువ చేయడం జరిగింది. కొత్త సేల్స్ ఎంపోరియం ఓపెన్ చేయడం జరుగుతూ ఉంది. జనరల్ వెరైటీస్ పైన, లీవరీస్ పైన వీవర్సుకు చేయూతనివ్వాలని వేజెస్ పెంచడం జరిగింది. దీనిలో ఒక ప్రధానమైన అంశాన్ని వీవర్సు సోదరులు అర్థం చేసుకోవాలి. ఆప్కో సజెస్ట్ చేసిన వెరైటీస్ తయారు చేయడానికి సిద్ధంగా ఉంటే లీవరీస్ వేజెస్ పది శాతం నుండి పదిహేను శాతం పెంచడం ద్వారా వారికి ప్రతి నెల వారి రు.200 నుండి రు.300 లు పెంచడం జరిగింది. ఆప్కో చేసిన సలహాలు పాటిస్తే చాలా బ్రహ్మాండంగా ఉంటుంది. ఆ విధంగా చేస్తే ఆప్కో మొత్తం కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉంది. గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రభుత్వ ఉద్యోగులు అందరూ శనివారం నేత బట్టలు ధరించాలని ఒక పిలుపు ఇచ్చారు. అందువల్ల రు.15 లక్షలు కొనడం జరిగింది. గవర్నమెంట్ ఎంప్లాయిసే కాకుండా............

/అంతరాయం/

నన్ను చెప్పనివ్వండి. ఈ రోజు హౌస్‌పై ఒక గురుతరమైన బాధ్యత ఉంది. ఎంప్లాయిస్ కాకుండా హౌస్‌లో ఉన్న సభ్యులందరూ హ్యాండ్‌లూమ్ బట్టలు వేసుకున్నట్లయితే వీవర్సుకు చేయూతనిచ్చినట్లు ఉంటుంది. ఆ కార్యక్రమం ఇక్కడ నుండి మొదలు పెడితే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఆప్కో వారు చెప్పినట్లుగా చేస్తే వీవర్సుకు మార్కెట్ ప్రాబ్లమ్ ఉండదని హామీ ఇస్తున్నాను. ఏసొసైటీకి కూడా ఆప్కోనుండి బకాయిలు లేవు. మొత్తం పే చేయడం జరిగిందని సభ దృష్టికి తెస్తున్నాను. ఇన్స్యూరెన్సు విషయంలో అడిగారు. బంకర్స్ భీమా యోజన వచ్చిన తరువాత పాత స్కీమ్స్ అన్నీ రద్దు కావడం జరిగింది. దానిని సెటిల్ చేసే విషయంలో రు.2.5 కోట్లు రైట్ ఆఫ్ చేయడం జరిగింది. వన్ టైమ్ సెటిల్‌మెంట్ అనే ప్రతిపాదన ప్రభుత్వ దృష్టిలో లేదు. పది శాతం ఇచ్చే రిబేటును కంటిన్యూ చేస్తారు. త్రిఫ్ట్ కమ్ సేవింగ్సు సెక్యూరిటీస్ స్కీమ్ ఎంత ఉందో గోపాల కృష్ణగారు చాలా క్లియర్‌గా చెప్పారు. 8 శాతం వీవర్సు ఇస్తే అనదర్ 4 శాతం గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్, సెంట్రల్ గవర్నమెంట్ 4 శాతం ఇస్తుంది. ఈ అమౌంటును వారికి త్రూ డిపార్ట్‌మెంట్ ద్వారా మానిటరింగ్ చేస్తూ అవసరాన్ని బట్టి వీవర్సుకు ఇవ్వడం జరుగుతుంది. ఇన్స్యూరెన్సులో కొత్తగా వచ్చిన జనశ్రీకి 40 శాతం పర్ యానమ్ పే చేస్తే రు.20 వేలు నేచురల్ డెత్‌లో ,యాక్సిడెంట్సు లేక పర్మినెంట్ డిజేబుల్డ్ అయితే రు.50 వేలు ఇవ్వడం జరుగుతుంది...........

/అంతరాయం/

వారికి ఏమి కావాలో అర్థం కావడం లేదు. వారు గొడవ చేయడం ఒకటే నేర్చుకున్నారు. నేను చెప్పిన తరువాత ఏమైనా సందేహాలుంటే అడగండి. యార్న్ సప్లై స్కీమ్‌కు జనశ్రీ స్కీమ్ యాడ్ చేశారు. దానికి అదనంగా రు. 50లు కడితే /40 +50/ కడితే నార్మల్ డెత్‌కు రు.50 వేలతోబాటు యాక్సిడెంట్సు ఆర్ డిజెబిలిటీ వచ్చినా మెడికల్ అసిస్టెన్సు రు.50 వేలు ఇస్తూ యాక్సిడెంట్సు అయి డిజేబుల్డ్ వారికి రు. 50వేలు ఇవ్వడమే కాకుండా స్కూల్ గోయింగ్ చిల్డ్రన్ ఇద్దరు పిల్లలకు సంవత్సరానికి రు.1200 స్కాలర్‌షిప్ ఇవ్వడం జరుగుతుంది. దీని పట్ల ప్రభుత్వం ఒక ఆలోచనలో ఉంది. రు.40లు జనశ్రీ స్కీమ్ యాడ్ చేసి కట్టడానికి వారు సిద్ధంగా ఉంటే బేసిక్ స్కీమ్ జనశ్రీ గవర్నమెంట్ తరపున కట్టాలనే ఆలోచనలో ఉందని మనవి చేస్తున్నాను. ఓల్డ్ ఏజ్ పెన్షన్సు విషయంలో ఇంతకు ముందు రు.30 వేలు ఉంటే దానికి రాష్ట్ర ప్రభుత్వం రు.50 యాడ్ చేస్తే ఓల్డ్ ఏజ్ పెన్షన్సు ఇవ్వడం జరుగుతుంది. పైల్డప్ క్లాత్ రు.30 కోట్ల వరకు ఉంది. ఎక్స్‌పోస్ ద్వారా డిస్పోజ్ చేసే ప్రయత్నం జరుగుతుంది. ఆప్కో వారు సజెస్ట్ చేసినట్లుగా వెరైటీస్ తయారు చేస్తే పైలప్ అనే సబ్జక్ట్ ఉండనే ఉండదు. 30 వేలు ఆర్టిజాన్స్‌లో 25 వేల మందికి క్రెడిట్ కార్డ్స్ ఇస్తున్నారో దానిలో సుమారు 6785 మందికి రిలీజ్ చేయడం జరిగింది. సుమారు 9750 మంది పిఎమ్ఆర్‌వై యూనిట్సు క్రింద శాంక్షన్సు ఇవ్వడం జరిగింది. ఈ రకమైన ప్రోత్సహకాలు తొమ్మిది మాసాల నుండి చేస్తున్నాము. ఇది అగ్రికల్చర్ తరువాత వీవర్సు పెద్ద సంఖ్యలో ఈ ప్రొఫెషన్ మీద ఆధారపడి ఉన్నారు. వారికి కావలసిన వాటిని ప్రభుత్వం ఇస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: తమరి ద్వారా మంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఇంత పెద్ద ఆన్సర్ ఎవ్వరూ ఇవ్వలేదు. వారానికి ఒక రోజు నేత బట్టలు వాడడం వల్ల వినియోగం పెరుగుతుందని చెబుతున్నారు. మనం నూటికి నూరు శాతం రాజకీయ పార్టీలు వారు వాడాలి. ప్రభుత్వానికి అవసరం అయిన మొత్తం బట్ట, హాస్పిటల్సులో ఇతరత్రా అందరూ ఖరీదు చేయమని చెబుతున్నాము. దానిలో ఇబ్బంది ఏమిటి? 30 వేలకి పై చిలుకు క్రెడిట్ కార్డ్స్ ఉంటే దానిలో 6 వేలు మాత్రమే ఇచ్చారు. అది మీ సమాధానంలోనే ఉంది. మిగతా దానిని చేయడానికి ప్రభుత్వం ఏమి చేస్తుంది? ఆరు గజాల చీరను అగ్గిపెట్టలో పెట్ట గలిగే విధంగా నేసే నైపుణ్యం గల వారు ఉన్నారు. వారంతా చాలా ఇబ్బందులలో ఉన్నారు. రైల్వేలో చిప్పలు, కుండలు పెట్టిన తరువాత కుమ్మరి వాళ్లకు చాలా గిరాకీ వచ్చింది. నేత వృత్తికి ఇవ్వాలంటే మీరు మాన్‌డేటరీగా పెట్టండి. పదమూడు స్కీమ్స్ పెట్టారు. వాటిలో పారదర్శకత లేదు. వృద్ధాప్య పెన్షన్సు అమలు అవ్వడం లేదు.

ఉ.10.20

శ్రీ కొమిరెడ్డి రాములు ః అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో వారు తీసుకుంటున్న చర్యల గురించి చెప్పారు. అందుకు వారిని అభినందిస్తున్నాను. ముఖ్యంగా వ్యవసాయం తరువాత ఈ పరిశ్రమ పెద్దది. కూడు, గుడ్డ ఇచ్చే పరిశ్రమ ఇది. రైతుల తరువాత పద్మశాలీలు ఎక్కువగా వున్నారు. మెట్‌పల్లిలో వున్న ఖాదీ సంస్థ చాలా పెద్ద సంస్థ. ఇక్కడి నుండే ఇందిరా గాంధీ గారికి, సోనియా గాంధీ గారికి బట్టలు వెళుతూ వుండేవి. అటువంటి ఖాదీ సంస్థ ఈ రోజున సిక్ అయింది. వెంటనే ఒక ఐఏయస్., ఆఫీసర్ చేత దానిని రివైవ్ చేయిస్తారా, లేదా అని అడుగుతున్నాను. ఈ ఖాదీని చప్రాసీలకు, పోర్టర్స్‌కు, కూలీలకు మాత్రమే ఇస్తారనే భావన ప్రజలలో వుంది. ఈ ఖాదీని యూనిఫాంగా పోలీసు డిపార్టుమెంట్ వారికి ఇవ్వడానికి ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా అని అడుగుతున్నాను. ఐపియస్., ఆఫీసర్ ఈ రోజున టీ-షర్ట్ వేసుకుంటున్నాడు. వాటికి బదులు ఈ ఖాదీ బట్టలు వేసుకున్నట్లయితే బాగుంటుంది కాబట్టి దయచేసి పోలీసు ఆఫీసర్స్‌కు తప్పనిసరిగా పోలీసు యూనిఫార్మ్‌గా ఈ ఖాదీని ఇవ్వడానికి గట్టి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మెట్‌పల్లి నియోజకవర్గములోని ఖాదీ యూనిట్‌కు రిబేటు ఇప్పించి, ఒక ఐఏయస్., ఆఫీసర్ చేత రివైవ్ చేయించడానికి తగిన చర్యలు తీసుకోవాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రపురం) ః అధ్యక్షా, మంత్రిగారి హామీలు ఏవీ కూడా అమలు జరగడం లేదు. ఈ రోజున సభలో స్పష్టముగా అడుగుతున్నాను. దయచేసి మీరు ఒక్క నిమిషం సమయం ఇవ్వాలని కోరుతున్నాను. మీరు అధికారంలోకి రాకముందు, రాష్ట్రంలోని ప్రతి చేనేత కార్మికుని ఇంటి దగ్గరకు వెళ్లి, వారిని రెచ్చగొట్టి ఈ ప్రభుత్వం అన్యాయం చేస్తుంది, మాకు ఓట్లు వెయ్యండి, మేము అన్నీ చేస్తామని ప్రతి చేనేత కార్మికుని ఇంటి దగ్గరకు మీరు వెళ్లి చెప్పారు, నేను కొత్తగా ఏమీ అడగడం లేదు. మీరు ఇచ్చిన హామీలలో ఒక్కటి కూడా ఇప్పటి వరకూ నెరవేరలేదు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ తొమ్మిది మాసాలలో భోజనం లేక చేనేత కార్మికులు 249 మంది ఇప్పటి వరకూ చనిపోయారు. ఈ విషయం గురించి మంత్రిగారు ఆలోచన చెయ్యాలి. ఈ రాష్ట్రంలోని రైతులు చనిపోతే ఒక లక్షా యాభై వేల రూపాయలను మీరు ఎక్స్‌గ్రేషియగా రైతులకు ఇస్తున్నారు. అదే విధంగా ఈ రాష్ట్రంలో చనిపోయిన ప్రతి ఒక్క చేనేత కార్మికునికి కూడా ఈ నష్టపరిహారంను తప్పనిసరిగా ఇవ్వాలి. మీరు హామీ ఇచ్చిన దానిని మీరే తప్పించుకుంటున్నారు. ఆత్మహత్యలు చేసుకున్న చేనేత కార్మికులకు నష్టపరిహారం ఇస్తామని చెప్పారు. ఇంతవరకూ రాష్ట్రంలో ఒక్కరికి కూడా ఇవ్వలేదు. మంత్రి రోశయ్య గారికి ఉత్తరం రాసి చనిపోయిన పరిస్థితులు ఈ రాష్ట్రంలో చూశాము. ఈ విషయాలను పేపర్లో కూడా చూశాము, ఇంతకంటే సాక్ష్యం వుండదు. తప్పనిసరిగా ప్రభుత్వం ఈ విషయంలో ముందుకు రావాలి. రెండవ విషయం ఏమిటంటే సుమారు రెండు వందల కోట్ల రూపాయల విలువ గలిగిన వస్త్రాలు మిగిలివున్నాయి. వాటిని కొంటామని మీరు హామీ ఇచ్చారు గాని ఇంతవరకూ కొనలేదు. అవి కూడా కొనవలసిన అవసరం వుంది. మూడవ విషయం ఏమిటంటే పెన్షన్స్ మీరు పెంచారు, యాభై వేల పెన్షన్‌లు ఎక్స్‌ట్రాగా ఇస్తామని చెప్పారు. మంత్రిగారిని తమద్వారా అడిగేదేమిటంటే ఇప్పటి వరకూ 75 రూపాయలను మీరు ఇస్తున్నారు. ఈ మొత్తాన్ని మూడు వందల రూపాయలుగా చేస్తామని అన్నారు. ఇప్పుడు పెన్షన్‌ను మూడు వందల రూపాయలుగా చేస్తున్నారా, లేదా? ఈ విషయాలను స్పష్టముగా చెప్పవలసిందిగా అడుగుతున్నాను.

శ్రీ ఎం. సత్యనారాయణ రెడ్డి (హన్మకొండ)ః అధ్యక్షా, చేనేత కార్మికులు ఈ సంక్షోభం నుండి బయట పడడానికి మొక్కుబడిగా వారానికి ఒక రోజున చేనేత బట్టలు కట్టుకోవడం కాకుండా ఎట్టి పరిస్థితులలోనూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో మొత్తం చీరెలు, ధోవతులు మిల్లు బట్టలుగా రాకుండా, చేనేతకు శాశ్వితంగా కేటాయిస్తారా, లేదా అని అడుగుతున్నాను. నేను బుద్ధి తెలిసిన నాటి నుండి, నేను కొనుక్కొని కట్టుకొనే నాటి నుండి చేనేత తప్ప నా జీవితంలొ మిల్లు బట్టలు వాడలేదు. హైదరాబాద్‌లో ధోవతీ 450 రూపాయలుగా వుంది. జార్ఖండ్‌లో ధోవతీ 150 రూపాయలు వుంది. ఈ తేడా ఎందుకు వుందో గమనించాలని కోరుతున్నాను. జార్ఖండ్‌లో లాల్చి 150 రూపాయలు వుంటే, అదే క్వాలిటీ కలిగినది ఇక్కడ 400, 450 రూపాయిలుగా వుంది.

ఈ పరిశ్రమను ప్రోత్సహించడానికి చర్యలను గైకొనాలి. ధరల వ్యత్యాసమును అరికట్టాలి. చీరెలు, ధోవతులు పూర్తిగా చేనేత రంగానికే జబర్దస్తీగా కేటాయించాలని కోరుతున్నాను.

శ్రీ యం. హనుమంతరావు (మంగళగిరి) : అధ్యక్షా, చేనేత పరిశ్రమ గురించి ఈ రోజున అసెంబ్లీలో అందరూ కూడా చర్చించడం జరుగుతుంది.. వాస్తవంగా చేనేత పారిశ్రామికులు చాలా ఇబ్బందులకు గురవుతున్న మాట వాస్తవం. గతంలో జరిగినటువంటి ప్రభుత్వ విధానాల వల్ల చేనేత పరిశ్రమ, పారిశ్రామికులు పూర్తిగా సర్వ నాశనం అయినారు. దానికి కారణాలు కొన్నింటిని నేను ఉదాహరణగా చెబుతాను. సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ 9.2 శాతం అయింది. దీని వలన చేనేత, నూలు రేటు పెరిగినందు వలన మిల్లు బట్టతో పోటీ పడలేక చేనేత వస్త్రాల కొనుగోలు పూర్తిగా ఆగిపోయినవి. ఆ తరువాత ఆప్కో నిర్వీర్యం అయిపోయింది. ప్రైమరీ సొసైటీలలో తయారు చేస్తున్న బట్ట అమ్ముకోడానికి ఏర్పాటు చేసినటువంటి సొసైటీలన్నింటిలో కూడా పూర్తిగా అమ్మకం జరగక చాలా వరకు నష్టపోయినవి. అందువలన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఈ తొమ్మిది మాసాలలో చేనేత పరిశ్రమకు చేసిన కార్యక్రమాలను మంత్రి గారు వివరించారు. ఈ విషయాలన్నీ వాస్తవమైనవి. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఎక్సైజ్ డ్యూటీని తగ్గించినందువలన ఈనాడు నూలు బట్ట రేటు తగ్గింది. ఒక్కొక్క బండిల్‌కి సుమారు 200 రూపాయల నుండి 100 రూపాయల వరకూ తగ్గింది. దాని వలన ఈనాడు కొంత పని ప్రారంభించడం జరుగుతుందనే విషయాన్ని ఈ సందర్భముగా తెలియజేస్తున్నాను. ఈనాడు ఆప్కోకు పది కోట్ల రూపాయలను ఇచ్చినందు వలన కొనుగోలు ప్రారంభించారు. కొనుగోలు ప్రారంభించి మరలా పని చూపించిన మాట వాస్తవం. ఈనాడు ప్రభుత్వం చేపట్టవలసినటువంటి విధానాలను జరగనీయడం లేదు. ఈనాడు పదకొండు రకాల రిజర్వేషన్‌లను తప్పనిసరిగా అమలు పరచవలసిన అవసరం వుంది. అది జరగక పోయినట్లయితే మిల్లు బట్ట పోటీతో ప్రభుత్వం ఎన్ని రకాలైన సహాయాలను చేసినప్పటికీ కూడా పారిశ్రామికులకు, పరిశ్రమలకు న్యాయం జరిగే పరిస్థితులు లేవు. పదకొండు రకాల రిజర్వేషన్స్‌ను అమలు చేయించవలసిన అవసరం వుంది. కొన్ని వాస్తవమైన విషయాలు మాట్లాడుకోవాలి. ఆరోగ్య భీమా పథకంనకు సంబంధించి నేను ఒక్క విషయం చెప్పదలచుకున్నాను. చేనేత పారిశ్రామికులు, మగ్గాలలో వుండే వారు రెండు కళ్లతో చూడాలి, రెండు చేతులతో పని చేయాలి, రెండు కాళ్లతో తొక్కాలి. ఈ పారిశ్రామికులందరూ కూడా అనారోగ్యానికి గురవుతున్నారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో వారికి న్యాయం జరిగేటటువంటి పరిస్థితి లేదు. కనుక ఈ ఆరోగ్య భీమా పథకమును చేనేత పారిశ్రామికుల కుటుంబాలకు తప్పనిసరిగా అమలు పరచవలసిన అవసరం వుంది. ఎందుకంటే వృత్తి రీత్యా అందులో వాడే కెమికల్స్, రసాయనాల వలన పూర్తిగా అంధత్వం వచ్చే పరిస్థితి వుంది. కనుక ఆరోగ్య భీమా పథకమును అమలు చేయాలి. రెండవ విషయం ఏమిటంటే ఈనాడు చేనేత రంగం మొత్తం, ప్రైవేటు రంగములోనే ఈ పరిశ్రమ ఎక్కువగా నడుస్తుంది. ఈనాడు ప్రైవేటు రంగములో 80 శాతం, ఎనభై మంది చేనేత కార్మికులు పని చేస్తున్నారు. వారి దగ్గర బట్ట నిల్వ వుండి చాలా ఇబ్బందులకు గురి అవుతున్న మాట వాస్తవం. వారు కూడా ఈనాడు రంగులు, రసాయనాలకు ట్యాక్స్ కట్టుకోవలసిన పరిస్థితి వచ్చింది. ప్రైవేటు రంగములో వున్న వారికి కొనుగోలు మీద పది శాతం రిబేటు ఇచ్చే పరిస్థితిని ప్రభుత్వం కలుగజేసినట్లయితే పరిశ్రమకు పూర్తిగా న్యాయం కలుగుతుంది. ఆకలి చావులకు గురయ్యే పరిస్థితి వుండదు.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు (కుప్పం) : అధ్యక్షా, మీ ద్వారా మినిష్టరు గారిని అడుగుతున్నదేమిటంటే సమస్య చాలా తీవ్రంగా వుంది. ఇప్పటికే 249 మంది చేనేత కార్మికులు ఆకలి చావులతో చనిపోయారు. ముఖ్యంగా కరీంనగర్‌లో 63 మంది, మెదక్‌లో 62 మంది, వరంగల్‌లో 25 మంది, అనంతపురంలో 14 మంది, ప్రకాశం జిల్లాలో 10 మంది ఈ విధంగా 249 మంది చనిపోయిన మాట వాస్తవమేనా? అది మీ దృష్టికి వచ్చిందా?
ఉ.10.30

రైతు ఆత్మహత్య చేసుకుంటే లక్షన్నర రూపాయలు రాష్ట్రప్రభుత్వం, యాభై వేలు కేంద్రప్రభుత్వం ఇస్తున్నారు. అంతకంటే దారుణంగా ఆకలిచావులతో చనిపోయారు. ఇది చాలా బాధాకరం. అలాంటి వారికి కూడా ఈ పథకం వర్తింపచేస్తారా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. అదే విధంగా జనతా చీరలు ధోవతుల పథకాన్ని పునరుద్ధరిస్తామని ఎలక్షన్ మ్యానిఫెస్టోలో చాలా స్పష్టంగా చెప్పారు, అదే కాకుండా ప్రభుత్వ రంగ సంస్థల అవసరాల కోసం ప్రాథమిక సంఘాల నుండి స్వయం సహాయక సంఘాల నుండి వస్త్రాలు కొనుగోలు చేస్తామని చెప్పారు, అది ఇంప్లిమెంట్ చేస్తున్నారా? వలస పోయిన చేనేత కార్మికులందరినీ పిలిపించి వారికి ఉపాధి కల్పిస్తామన్నారు, ఉండే వాళ్లకే ఉపాధి లేదు, దీనికి ఏ విధంగా చేస్తారో చెప్పాలని అది విధంగా సబ్సిడీ రేటు ఇస్తామన్నారు, ఇంకా ఆప్కో షాప్స్ పెడతామన్నారు ఇవన్నీ ఏ విధంగా చేస్తారు? వారికి పది కోట్లు రిలీజ్ చేసామని చెప్పారు, ఇంకా చేరలేదు, వాళ్లకిచ్చిన డబ్బులనే అడ్జెస్ట్ చేసుకోమంటున్నారు, దాని వల్ల కొనుగోళ్లు నిలిచిపోయాయి. ఆ పది కోట్ల రూపాయలు రిలీజ్ చేసారా? రిలీజ్ చేస్తే ఎప్పుడు రిలీజ్ చేశారో చెప్పాలి. జి.ఓ కాదు, డబ్బులు రిలీజ్ చెయ్యాలని మంత్రి గారిని అడుగుతున్నాను. అదే విధంగా ఈనాడు చేనేత మగ్గాలు చాలా తగ్గిపోయాయి, దీనిపై చర్య తీసుకొని, ఎవరికైతే ఉపాధి అవకాశాలు కావాలో వారికి ఉపాధిఅవకాశాలు కల్పించాలని కోరుతున్నాను. అదే విధంగా వైట్ రేషన్ కార్డ్స్ లేకుండా అవస్త పడుతున్నారు, వారికి కార్డ్స్ ఇవ్వడం, బియ్యం ఇవ్వడం వంటివి చేస్తే బాగుంటుంది. ఆకలిచావులను అరికట్టడం కోసం ఏ చర్యలు తీసుకుంటున్నారో మంత్రి గారు చెప్పాలి. ముప్పై కోట్ల రూపాయల స్టాక్ ఉందని చెప్పారు. ఒక్క సహకార సంఘాలు కాకుండా సహకారేతర సంఘాలున్నాయి. అందులో కూడా చాలా స్టాక్ ఉంది. దాని పైన ఏ నిర్ణయం తీసుకుంటున్నారో చెప్పాలి. ఆటోమ్యాటిక్‌గా వాళ్లకు ఇబ్బందులు వస్తున్నాయి. దాని పై న ఏమి చేస్తున్నారో ఆలోచించాలి. ఫైనల్‌గా, ఇవన్నీ స్టాక్స్ పోవాలంటే కనీసం 20 శాతం సబ్సిడీ ఇవ్వాలని, ఇచ్చి కొనుగోలు చెయ్యాలని ఆ విధంగా చెయ్యకపోతే స్టాక్ అమ్ముడుపోయే పరిస్థితి లేదని, ఆ విధంగా చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, ఇది చాలా తీవ్రమైన సమస్య, దాంట్లో రెండవ మాట లేదు. స్టాక్స్ ఏ విధంగా పైల్ అప్ అయ్యాయో, ఇష్యూస్ కూడా అదే విధంగా పైల్ అప్ అయ్యాయి. గత పది సంవత్సరాలుగా పైల్ అప్ అయ్యాయి. గత తొమ్మిది నెలలుగా ఈ ప్రభుత్వం తీసుకున్న స్టెప్స్ వల్ల కొద్ది కొద్దిగా పరిస్థితులు మారుతూ మెరుగైన దిశలో నడుస్తున్నాయి, దాంట్లో ఏమాత్రం అతిశయోక్తి లేదు. ఇది వాస్తవమని మనవి చేస్తున్నాను. క్రెడిట్ కార్డ్స్ సుమారు ఏడు వేలకు పైగా ఇష్యూ చేశామని, ఇంకా ఇష్యూ చెయ్యవలసినవి ఉన్నాయని, బ్యాంక్స్‌లో ప్రాసెస్‌లో ఉన్నాయ్యని, ఆ ప్రాసెస్ కంప్లీట్ చేసి, త్వరగా పూర్తి చేస్తామని మనవి చేస్తున్నాను. రెండవది, గత 9 నెలల్లో తీసుకున్న స్టెప్స్ వల్ల ఈ స్టాక్స్ యొక్క పర్చేస్ చాలా మట్టుకు పెరిగిపోయాయి. లివరీ వెరైటీస్‌లోనే 2.5 లక్షల మీటర్లు లాస్ట్ ఇయర్ అమ్ముడుపోతే, ఈసారి 6 లక్షల మీటర్లు అమ్ముడుపోయాయి. ఇప్పుడిప్పుడే అవగాహనకు వస్తున్నారు, నేను ఈరోజు ఖచ్చితంగా చెబుతున్నదేమిటంటే, గవర్నమెంట్ డిపార్ట్‌మెంట్స్‌లో ఎక్కడెక్కడైతే యూనిఫార్మ్స్ ఉన్నాయో, వారికి ఏ క్లాత్ అవసరమో ఆ క్లాత్ ఆప్కో వాళ్లు తయారు చేసినట్లయితే మార్కెటింగ్‌కు ఏ మాత్రం ప్రాబ్లం ఉండదని మనవి చేస్తున్నాను. అదే విధంగా మాస్టర్ వీవర్స్ విషయానికొస్తే for outside co-operative sector లో ప్రొడక్షన్ క్లాత్ గురించి చూస్తే, వాటి సేల్స్ కోసం 19 నేత బజార్లు ఈ రాష్ట్రంలో ప్రపోజ్ చెయ్యడం జరిగింది. ఇదివరకటి ప్రభుత్వం ప్రపోజ్ చేసి, దానిని అలాగే వదిలేయడం జరిగింది. 19 నేత బజార్లు పెట్టడానికి సరైన రీతిలో చర్యలు తీసుకుంటామని మీ ద్వారా మనవి చేస్తున్నాను. అదే విధంగా ఆప్కో ద్వారా 100 శాతం వర్కింగ్ సొసైటీస్‌కి ప్రొడక్షన్ ప్రోగ్రామ్ 2005-06 కి రిలీజ్ చేయడం జరిగింది. ఏప్రిల్ 1వ తేదీ నుండి అది ఇంప్లిమెంట్ అవుతుంది. ఆ ప్రోగ్రామ్ జరిగినట్లయితే పర్చేస్ తాలుకు స్టాక్ చాలా ఈజీగా అవుతుందని మనవి చేస్తున్నాను. అదే విధంగా డెత్స్ ఏవైతే చెప్పారో, మా ఇన్‌ఫర్మేషన్ ప్రకారం నేచురల్ డెత్స్ 43, సూసైడ్స్ 27 అని మా దగ్గర ఇన్‌ఫర్మేషన్. 11 ఐటమ్స్‌లోని రిజర్వేషన్ గురించి చెప్పారో, సెంట్రల్ గవర్నమెంట్ యాక్ట్ ప్రకారం ....

( అంతరాయం )

సెంట్రల్ గవర్నమెంట్ యాక్ట్ ప్రకారం we have an enforcement and monitoring cell to implement and take care of. అదే విధంగా ఈనాడున్న సొసైటీస్ పరిస్థితి చూసినట్లయితే సుమారు 90 వేల లూమ్స్‌లో ..

( అంతరాయం )

దాంట్లో యాక్టీవ్‌గా ఉన్న లూమ్స్ 33,311 అయితే 56,857 లూమ్స్ ఉన్నాయి. దీంట్లో 16 వేలు టోటల్‌గా డిఫంక్ట్ అయ్యాయి. మిగతావి మేము తీసుకొని, వాటిని రివైవ్ చేస్తామని చెబుతున్నాను. అదే విధంగా ఖాదీ కమీషన్ గురించి మెట్‌పల్లి ఖాదీ సంస్థ గురించి సభ్యులు ఒక మాట చెప్పారు. దానిని ఖాదీ కమీషన్ ఆఫ్ ఇండియా మరియు ఖాదీ విలేజ్ ఇండస్ట్రీట్ బోర్డ్ దృష్టికి తీసుకొచ్చి సరైన చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను. అదే విధంగా పెన్షన్స్ అనౌన్స్ చేశాము, యాభై వేలు + ముప్పై వేలకి వంద రూపాయల చొప్పున ప్రస్తుతానికి ఇవ్వడం జరుగుతుందని సభ దృష్టికి తీసుకొస్తున్నాను.

( అంతరాయం )

అధ్యక్షా, పది కోట్ల రూపాయలు ఏవైతే రిలీజ్ చెయ్యడం జరిగిందో, ఈ పది కోట్ల ద్వారా ఎక్యుమిలేటెడ్ స్టాక్స్ పర్చేస్ చేయడమే కాకుండా ఇంకా కొంత డబ్బు అవైలబుల్‌గా ఉంది. దాని ద్వారా ఫెస్టివల్ వచ్చినప్పుడల్లా కోటి, కోటిన్నర రూపాయలు ఖర్చుపెడితే ప్రొక్యూర్ అవుతుంది. ఎందుకంటే, ఫెస్టివల్ వచ్చినప్పుడు చాలా ఫైల్ అప్ అవుతుంది. దీనికి మనందరం ప్రోత్సహించవలసి ఉంటుంది. దీనికి ఏ స్టెప్స్ అయితే తీసుకుంటామో ఆ రకంగా ప్రభుత్వానికి ప్రోత్సహిస్తే వీవర్స్, వీవర్స్ సొసైటీని తప్పకుండా ఆదుకోగలము. తప్పకుండా there will be a lot of improvement ఉండే అవకాశం ఉంది.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్) : అధ్యక్షా, అధ్యక్షా, .....

MR. SPEAKER: Qn.Nos. 2122, 2361 are postponed.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఈ సమస్య చాలా తీవ్రంగా ఉంది. ఆ తీవ్రత ఏ విధంగా ఉందో నేను మంత్రి గారికి చాలా సార్లు చెప్పారు. ఎన్ని సార్లు చెప్పినా, మంత్రి గారైతే ఆశాజనకంగా రిప్లై ఇవ్వలేదు. ముఖ్యమంత్రి గారు పోచంపల్లిలో ఎక్స్‌గ్రేషియా ఇస్తామని ఎలక్షన్స్ కంటే ముందు ప్రకటించారు. ఆ విధంగా ఇవన్నీ చెప్పిన తరువాత నేచురల్ డెత్స్ గురించి మాట్లాడుతున్నారు. మీ డిపార్ట్‌మెంట్ సహజ మరణాలు రికార్డ్స్ చేస్తున్నారు కాని ఆకలి చావులు, ఆత్మహత్యలు రికార్డ్ చెయ్యడం లేదు. 249 మంది ఆకలి చావులతో ఆత్మహత్యలు చేసుకున్నారు.

ఉ.10.40

నా దగ్గర డేటా ఉంది. ఆ డేటా మీకు పంపిస్తాను. అందుకని ఈ 249 మందికి ఎక్స్-గ్రేషియా ఇవ్వమని డిమాండ్ చేశాము. కేంద్రం ఇచ్చే రు. 50 వేలు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రు.1.50 లక్ష రెండూ కలిపి రు.2.00 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వమని మేము కోరిన దానికి మీరు ఇవ్వకుండా పోయిన దానికి నిరసనగా మేము వాకౌట్ చేయదలచుకున్నాము. అదే మాదిరిగా మీరు ఎన్నికల మ్యానిఫెస్టోలో చేనేత చీరలు, ధోవతులు పబ్లిక్ రంగ సంస్థలతో కూడా కొనిపిస్తాము అని చెప్పారు. ఇంతవరకూ వారు వీటినికొనే పరిస్థితులలో లేరు. దానికి నిరసన తెలియజేస్తున్నాము. బడ్జెట్‌లో రు.76 కోట్లు పెట్టారు. ఎన్నికలలో య.300 కోట్లు పెడతాము అన్నారు. ఆ విధంగా ఆ డబ్బులు పెట్టకుండా కాలయాపన చేస్తున్నారు. మీరు రు.10 కోట్లు రిలీజ్ చేశాము అన్నారు. ఆ డబ్బు ఇంకా రిలీజ్ కాలేదు. ఆ విషయం మేము చెబితే మీరు ఏమాత్రం సమాధానం చెప్పలేదు. ఆ డబ్బులు వారికి

చేరుకోలేదు. దానికి నిరసన తెలియజేస్తున్నాము. చేనేత సహకార రంగం కాకుండా సహకారేతర సంఘాలలో ఎక్కువ స్టాక్ ఉంది. వారి నుంచి కొనడం లేదు. దీని వల్ల సమస్య ఇంకా జటిలం అవుతోంది. దానికి నిరసన తెలియజేస్తున్నాము.

(అంతరాయం)

20 శాతం రిబేటు కూడా ఇవ్వడం లేదు. దానికి నిరసన తెలియజేస్తున్నాము. మీరు ఇచ్చే పెన్షన్ సరిపోవడం లేదు. రు.225 లు ఇస్తామన్నారు. అది ఇవ్వమని డిమాండ్ చేస్తున్నాము. మీరు ఇవ్వనంటున్నారు. దానికి నిరసన తెలియజేస్తున్నాము.

MR.SPEAKER: What is this? You have to just register your protest. If you are not satisfied, you register your protest. I need not enlighten you on the ways of protest. ఇది బడ్జెట్ డిస్కషన్ కాదు. ప్రశ్నోత్తరాల సమయం.

శ్రీ పి. శశిధర్ రెడ్డి:- మాకు సమయం ఇవ్వమంటే ఇవ్వడం లేదు. మాకూ అవకాశం ఇవ్వండి. మేము కూడా చెబుతాము.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, ఇది చాలా తీవ్రమైన సమస్య. ఈప్రభుత్వం ఏమాత్రం కూడా స్పందించడం లేదు. ఈ సమస్య ఎంత జటిలంగా ఉందంటే చీరాలలో ఆర్థిక శాఖామాత్యులకు ఒక లెటరు రాసి ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చింది. ఈ సమస్య పైన కాలయాపన చేస్తున్నారు. ఇది మంచిది కాదు.

(అంతరాయం)

మీరు ఏమీ పట్టించుకోవడం లేదు. కాబట్టి ఈ ప్రభుత్వ పని తీరుకు నిరస నగా, మీరు ఇచ్చిన సమాధానం సరిగా లేనందుకు నిరస నగా మేము వాకౌట్ చేస్తున్నాము.

**(తెలుగ దేశం పార్టీ శాసన సభ్యులు వాకౌట్ చేశారు)**

SRI D.SRINIVAS: Sir, I would like to go on record that....

(Interruptions from Sri G.Kishan Reddy)

MR. SPEAKER: Kishan Reddy Garu, do you want to register your protest? No more speeches on this. If you want to register your protest, you do it.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- ఎందుకు ప్రొటెస్ట్ చేస్తున్నామో చెప్పాలి కదా?

మిస్టర్ స్పీకర్:- మీరు ఒకటి అర్థం చేసుకోండి. This is question hour. క్వశ్చనవర్‌లో లిమిటెడ్ ఇన్‌ఫర్మేషన్ ఉంటుంది. మీరు handloom sector ను పూర్తిగా ప్రశ్నోత్తరాల సమయంలో చర్చించి మళ్లీ నిరశన తెలియజేస్తాము అంటే ఎట్లా? ఇది క్వశ్చన్ అవర్. బడ్జెట్ చర్చ కాదు.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- సి.ఎమ్.ఆర్.పై కి 10 శాతం మాత్రమే టార్గెట్ అచీవ్ చేశారు. సి.ఎమ్.ఆర్.పై కి సంబంధించి వైఫల్యం చెందారు. అదే విధంగా అభివృద్ధి పథకాలలో కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి 90 శాతం ఉన్నాయి. వాటిని వదిలివేశారు. ఆత్మహత్యలు చేసుకున్న చేనేత వారి కుటుంబాలను ఆదుకోవడానికి ఎలాంటి హామి ప్రభుత్వం ఇవ్వడం లేదు. ఈ రోజు

వ్యవసాయ రంగం తరువాత ఈ రాష్ట్రంలో చేనేత కార్మికులు ఎక్కువ శాతం ఆధారపడి ఉన్నారు. వ్యవసాయ రంగం తరువాత అత్యంత ప్రాధాన్యత ఇవ్వవలసిన రంగం చేనేత పరిశ్రమ. ప్రభుత్వం ఈ విషయంలో నిర్లక్ష్యం చేస్తున్నది. ఇచ్చిన ప్రశ్నలకు సరైన జవాబులు చెప్పలేకపోతోంది కాబట్టి భారతీయ జనతా పార్టీ తరఫున నిరసన తెలియజేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

**(భారతీయ జనతా పార్టీ శాసన సభ్యులు వాకౌట్ చేశారు)**

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, మొసలి కన్నీరు సార్. మొసలి కన్నీరు కారుస్తుంది ఏమీ దొరకకపోతే. ఇప్పుడు 9 మాసాల పాలన అయింది. ఈ 9 మాసాల పరిపాలనకు సంబంధించి ఎన్నికలలో చేసిన వాగ్ధానాలు ఖచ్చితంగా అమలు కావాలి. కానీ ఈ 9 మాసాలలో ఆత్మహత్యలు వచ్చాయి దానికి కారణం ఈ 9 మాసాల పాలన అని అనడానికి సిద్ధంగా లేను. నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేది మీరు చెప్పిన మేరకు అమలు కావడం లేదు. మధ్యదళారులు దోచుకుంటున్నారు. అయ్యగారు హరికథ లో ఉల్లిపాయ తాను మాత్రమే తింటూ మందిని మాత్రం వద్దు అంటాడు. ప్రభుత్వానికి సంబంధించి అన్ని విభాగాలకు చేనేత బట్ట ఖరీదు చేయించండి. మీరు దానిని అమలు చేస్తారా, లేదా? గత ప్రభుత్వం దీనిని యాక్సెప్ట్ చేయలేదు. ఆ విధంగా యాక్సెప్ట్ చేయడం వల్ల కొంత వినియోగం పెరుగుతుంది. ప్రభుత్వ ఉద్యోగులు అందరూ కూడా వారానికి ఒకరోజు పర్టిక్యులర్‌గా ఖచ్చితంగా వేసుకోవాలని ప్రభుత్వం ఒక మ్యాండేటరీ ఇవ్వండి. మీరు ఇస్తేనే అది కొంత పెరగడానికి వీలుంది. మీరు ఇస్తున్న పెన్షన్ ఇంకా పోవడం లేదు. మధ్యదళారులు తింటున్నారు. దీన్‌దయాల్ యోజనకు సంబంధించి ఇబ్బంది జరుగుతోంది. వీటిని అన్నిటినీ చేస్తారా, లేదా?

శ్రీ చాడా వెంకట రెడ్డి:- వాస్తవంగా 9 1/2 సంవత్సరాల తెలుగు దేశం ప్రభుత్వ పాలనలో అనేక మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారు. దానికి సంబంధించి ఈ 9 మాసాలలో చేనేత కార్మికుల బ్రతుకులు బాగుపడతాయని వారు ఆలోచించినా, వీరు ఆలోచించినా ఇదేమీ రెడీమేడ్‌గా చేసేది కాదు. ఈ వృత్తికి సంబంధించి సంక్షోభంలో ఉంది. దీనికి సంబంధించి ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకుంటున్నది. ఆ చర్యలకు సంబంధించి ఇంకా క్రింది దాకా వెళ్లాలి. మధ్యదళారులకు అందకుండా చర్యలు తీసుకోవాలి. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే ఏ విధంగా ఎక్స్‌గ్రేషియో ఇస్తున్నారో అదే విధరగా చేనేత కార్మికులకు కూడా ఇచ్చి వారిని ఆదుకోవడానికి ప్రయత్నం చేయాలి. తెలుగు దేశం పార్టీ వారి తీరు మొగుడ్ని కొట్టి మొర పెట్టుకుంది అని తెలంగాణాలో ఒక సామెత ఉంది. ఆ విధంగా వారు చేసిన తప్పుల నుంచి తప్పించుకోవడం తప్ప మరొకటి కాదు. ఈ చేనేత కార్మికులను ఆదుకోవడానికి భ్రుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు:- అధ్యక్షా, రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం ఏదైతే చేసిందో చంద్రబాబు నాయుడి గారి ప్రభుత్వం కంటే లక్ష రెట్లు ఎక్కువగా హితవు చేసింది. చేనేత కార్మికుల గురించి చాలా మేలు చేసింది. దాని మీద వారు వాకౌట్ చేశారు. కామ్రేడ్ నర్సింహయ్య గారు ఇప్పుడు చెప్పిన ప్రకారం వారికి ఇంకా సరిగా మేలు జరగాలి. మంత్రి గారు ఒక విషయం చెప్పలేదు. మెట్‌పల్లిలో ఖాదీబోర్డు గురించి చెప్పాము. పోలీసు డిపార్టుమెంట్‌లో ఖాదీ వాడకం కంపల్సరీ చేసినట్లయితే ఐ.పి.ఎస్ అధికారి నుంచి కానిస్టేబుల్ వరకు ఖాదీ యూనిఫారమ్ పెటినట్లయితే విప్లవాత్మకమైన మార్పు తెచ్చినట్లవుతుంది. మంత్రి గారు సాధ్యం కాదని చెబుతున్నారు. దయచేసి ఆలోచించండి. టీషర్టులు వేసుకునే దాని కంటే ఖాదీ యూనిఫారమ్ వేసుకుంటే బాగుంటుంది.

శ్రీ డి. శ్రీనివాస్:- అధ్యక్షా, నర్సింహయ్య గారు, వెంకటరెడ్డి గారు, రాములు గారు వివిధ ప్రశ్నలు అడిగారు. నేను వారికి జవాబు చెప్పిన తరువాత వేరే విషయాలు మాట్లాడతాను. నేను చాలా వివరంగా చెప్పాను. As on today సోషల్ వెల్‌ఫేర్ కానీ, ట్రైబల్ వెల్‌ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో కానీ, రెసిడెన్షియల్ స్కూల్స్‌లో కానీ, బిసి వెల్‌ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో కానీ, గురుకులం స్కూల్స్‌లో రెగ్యులర్‌గా వీటి కొరకు మనం పర్చేజ్ చేస్తున్నాము. టెంపుల్స్‌లో యూనిఫారమ్ క్రింద చీరలు సప్లయ్ చేస్తున్నాము. డిపెప్ వారికి

కూడా యూనిఫారమ్ పర్చేజ్ చేస్తున్నాము. ఇతర డిపార్టుమెంట్లలో మేము ప్రిస్క్రైబ్ చేసినట్లుగా క్లాత్ వీవర్స్ తయారు చేసినట్లయితే ఇంకా ఇతర డిపార్టుమెంట్స్‌కు కూడా ఎక్స్‌టెండ్ చేయడానికి తప్పకుండా ప్రయత్నం చేస్తాము. తప్పకుండా ముఖ్యమంత్రి గారు మ్యాన్‌డేటరీ చేయమంటున్నారు. We will be very positive about it. అది కూడా చాలా బాగుంటుంది అన్న విషయాన్ని తప్పకుండా ప్రభుత్వం దీని గురించి ఆలోచిస్తాము. రాములు గారు ఖాదీ గురించి చెప్పారు. అది డిపార్టుమెంట్‌కు సంబంధించిన వ్యవహారం కాకున్నా తప్పకుండా ఖాదీ కమిషన్ వారికి లోకల్‌గా ఉన్న ఖాదీ వారికి ఇన్‌ఫారమ్ చేసి వాటి పైన తప్పకుండా సమగ్రమైన చర్యలు తీసుకుంటాము. వీటిని ఇన్‌స్పెక్ట్ చేసి రిపోర్టు పంపించమని వారిని మేము కోరడం జరిగింది. ఒక్క విషయం మాత్రం మీ ద్వారా సభ దృష్టికి తెలియజేయదలచుకున్నాను. రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత handloom sector ను సేవ్ చేయడానికి ఏ ఏ మెజర్స్ తీసుకోవాలో వాటిని తీసుకోవడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఈ దుర్గతి ఎందుకు పట్టిందో గత 10 సంవత్సరాల నుంచీ అందరికీ తెలుసు. ఇవ్వాళ పెద్ద పెద్ద మాటలు చెబుతున్నారు. ఆత్మహత్యలు చేసుకుంటే ఆనాటి ముఖ్యమంత్రి కాని, మంత్రులు కాని ఎవరు పోయి వారిని కలిశారు? ఏమి సహాయం ప్రకటించారు? ఏమి సహాయం చేశారు? ఏ చర్యలు తీసుకున్నా మేమే చేశాము. I am proud of Textile Department and APCO. We have shown so much of improvement. ఇంకా చేయవలసింది ఉంది. ఈ సెక్టార్‌ని మేము విస్మరించము. After all they are the dedicated class.

ఉ.10.50

వారికి అది తప్ప మరొకటి లేదు. ప్రభుత్వం సూచించిన బట్టలు తయారు చేస్తే ఒక్క ఇంచ్ క్లాత్ మిగలకుండా కొనుగోలు చేయడానికి ఈనాడు ప్రభుత్వం సిద్ధంగా వున్నదని మనవిచేస్తున్నాను. రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వం It is committed to the cause of weavers. అన్నిరకాల చర్యలు తీసుకుంటాము. వారు పది సంవత్సరాల పాలనలో వీవర్స్‌ను దారుణంగా సముద్రంలో ముంచి పోయారు. ఒకేసారి వారిని పైకి తేవడం ఎవరి వల్లా కాదు. సమగ్ర పథకాల ద్వారా తప్పకుండా వీవర్స్ కమ్యూనిటీని కాపాడడానికి దోహదం చేస్తామని మనవి చేస్తున్నాను. దీనికి సంబంధించి ఫ్లోర్ లీడర్స్, ఇతర పార్టీల లీడర్స్ సూచనలు తీసుకోవడానికి , ఈ శాఖ ముఖ్యమంత్రిగారి దగ్గర వుంది కనుక వారిని సంప్రదించి పిలుస్తాము. చేనేతకు సంబంధించి ఫ్లోర్ లీడర్స్, ఇతర పార్టీల వారు యిచ్చిన సూచనలను విథిన్ ది పర్వ్యూ ఆఫ్ గవర్నమెంట్ తీసుకొని తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, మంత్రిగారు సవివరంగా సమాధానం చెప్పారు. ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ ప్రత్యేకంగా ఆర్థిక శాఖ మంత్రిగారు ప్రాతినిధ్యం వహిస్తున్న చీరాలలో యిద్దరు చేనేత కార్మికులు మరణించారని, వారు తమ లేఖల్లో తమకు ఏరకమైన సహాయం అందనట్లు చెప్పారని చెప్పారు. వారి తొమ్మిది సంవత్సరాల పరిపాలనా కాలంలో 900 ఉత్తరాలకు తక్కువ కాకుండా ఇటువంటి ఉత్తరాలు వచ్చాయి. 900 కాదు 9000 వేల ఉత్తరాలు వచ్చాయని సభ్యులు అంటున్నారు. నేను ఆ ఉత్తరాలు ఎలా వచ్చాయో, చనిపోయినప్పుడు లేని ఉత్తరాలు తరువాత ఎలా వచ్చాయో ఆ వివరాల్లోకి వెళ్లి చనిపోయిన వారి ఆత్మలకు శాంతి లేకుండా చేయడం న్యాయం కాదు. అధ్యక్షా, తమ అనుమతితో రెండు మాటలు చె బుతాను. కేంద్రంలో వీరు మద్దతు యిస్తున్న యన్.డి.ఎ. ప్రభుత్వం పనిచేస్తున్నప్పుడు , చేనేత పైన ఏమాత్రం దయలేకుండా చేనేత పైన 8 శాతం ఎక్సయిజ్ డ్యూటీ, దానిపైన 15 శాతం అడిషనల్ ఎక్సయిజ్ డ్యూటీ వేస్తే మొత్తం చిలప నూలుపైన 9.2 శాతం ట్యాక్స్ కట్టవలసి వచ్చింది. యన్‌డిఎ ప్రభుత్వం 9.2 శాతం ట్యాక్స్ వేస్తే , మేము, రాజశేఖర రెడ్డి గారు గవర్నమెంట్‌లో లేకపోయినా చేనేత సముద్ధరణ కోసం కాంగ్రెస్ పార్టీ తరఫున వాజ్‌పాయి గారిని కలిశాము. రాణా గారిని కలిశాము. ఫైనాన్స్ మినిస్టర్ గారిని కలిశాము. ఢిల్లీలో అనేక రిప్రజెంటేషన్స్ చేశాము. శ్రీమతి సోనియా గాంధీ గారి దగ్గరకు వెళ్లి ' అమ్మా ప్రైమ్ మినిస్టర్ గారికి లెటర్ వ్రాయండి ' అని చెప్పి లెటర్ వ్రాయించాము. తరువాత యన్‌డిఎ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొలిషన్ గవర్నమెంట్ రాగానే చేసిన మొట్టమొదటి నిర్ణయం 9.2 శాతం ట్యాక్స్ తీసివేయడమే.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

ఇన్ని వేదాంతాలు చెబుతున్నారు కదా నిన్నటివరకు ఆప్కోలో వారి ఆధిపత్యమే వుంది. గతంలో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఆధిక్యత వచ్చి వారి వారే చైర్మెన్‌గా వున్నారు. హ్యాండ్‌లూమ్ డిపార్ట్‌మెంట్, ముఖ్యంగా ఆప్కో వారికి ప్రొడక్షన్ ప్రోగ్రామ్ యిస్తుంది. మార్కెట్‌లో సర్వే చేసి సొసైటీలకు యిన్ని లక్షల మీటర్ల బట్ట తయారు చేయండి అని చెప్పండి, 100 శాతం తీసుకుంటాము అంటే , ప్రొడక్షన్ ప్రోగ్రామ్ మేము అంగీకరించము అని చెప్పింది ఆ పార్టీ నాయకత్వంలోని ఆప్కో. ఆప్కో ఏమి చెప్పిందంటే ' మీరు యిటువంటివి పెట్టకూడదు. కావలసిన బట్ట తయారు చేయడం కాదు, మా దగ్గర ఏ స్టాక్ వుంటే అది ఇదివరలో కొన్నారు, యిప్పుడు కొనండి' అన్నారు. రు. 10 కోట్ల సరుకు, చెత్త సరుకు, సంవత్సరాల తరబడి మూలుగుతున్న సరుకును వారు కొంటే , 20 శాతం నుండి 70 శాతం వరకు రిబేట్ యిప్పించి తొమ్మిది మాసాల్లో రు. 5.50 కోట్ల సరుకును అమ్మించడానికి నానా అగచాట్లు పడ్డాము. రు. 4 కోట్ల సరుకు యింకా వుంది. రు. 139 కోట్ల టర్న్‌వోవర్ అంతకుమునుపు వుంటే, మహానుభావులు, వారు కాలు పెట్టిన వేళా విశేషంరు. 30 కోట్లకు టర్న్‌వోవర్ పడిపోయింది. అంతేకాదు, వ్యవసాయం గిట్టుబాటు గాని దండగమారి పరిశ్రమ అన్నారు. మగ్గం కొట్టుకోవడం పనికి రాదు, కంప్యూటర్స్ పెట్టుకోండి అని చెప్పిన పెద్ద మనిషి ఈనాడు వేదాంతం చెబుతున్నాడు. లెవెన్ వెరైటీస్ రిజర్వ్ చేయాలి చేనేతకు సంబంధించి అని సుప్రీంకోర్టు జడ్జిమెంట్ వుంది. వారి తొమ్మిది సంవత్సరాల పరిపాలనా కాలంలో ఆ ప్రొటెక్షన్ దొరికే చర్యలు తీసుకున్నారా? మేము తీసుకుంటూ వున్నాము. ముఖ్యమంత్రిగారు హ్యాండ్‌లూమ్‌కు ప్రాధాన్యత యిచ్చి స్టడీ కమిటీ వేస్తే, ఆ కమిటీలో నేను కాదు, టిడిపి నుండి ప్రాధాన్యత వహిస్తున్న రంగనాయకులు గారు, మిగతావారు చేనేత రంగం నుండి వచ్చిన వారిని పెట్టి డీప్‌గా స్టడీ చేసి , దీక్షగా కార్యక్రమం తీసుకొని , లెవెన్ వెరైటీస్‌కు ప్రొటెక్షన్ వుండే విధంగా , వారు చేసిన బట్ట తీసుకోవడమే కాకుండా వారికి గిట్టుబాటు లేబర్ రావడానికి కూడా చూస్తున్నాము. 30 వేలమంది చేనేత వృత్తి వారికి క్రెడిట్ కార్డులు యిచ్చాము. ఈ సంవత్సరం రాజశేఖరరెడ్డి గారి నాయకత్వంలో ప్రభుత్వం 50 వేలమంది చేనేత కార్మికులకు అదనంగా పెన్షన్స్ యివ్వడానికి నిర్ణయం చేస్తే ఒక్క మంచి మాట అనే యోగ్యత లేకపోగా ' మేము వాకౌట్ చేస్తున్నాము' అంటూ వెళ్లిపోయారు. ఎందుకు వాకౌట్? ఇన్ని మంచి పనులు మేము చేస్తూవుంటే జీర్ణం చేసుకోలేకా? వారికి సహాయం చేస్తూ వుంటే చూచి వోర్వలేకా? నిరాధారమైన ఆరోపణలు చేయడమే పనిగా పెట్టుకుంటే ఎలా? ప్రజలు గమనిస్తున్నారు. తొమ్మిది సంవత్సరాల కాలంలో మీరు ఏమి చేశారో వారు గమనించారు. తొమ్మిది నెలల కాలంలో ఈ ప్రభుత్వం ఏ రకమైన చర్యలను తీసుకొని ఈ రంగాన్ని ఉద్ధరించడానికి ఆలోచన చేస్తుందో అనేది , మిత్రులు టివిచూస్తూ వుంటారు కనుక చూసి అర్థం చేసుకోండని కోరుతున్నాను.

## కరీంనగర్ జిల్లాలో పత్తి రైతులకు నష్టాలు

ప్రశ్న నం . 126(2618)

శ్రీ కొమిరెడ్డి రాములు - గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

(అ) ఆశించిన దిగుబడి అందక కరీంనగర్ జిల్లాలోని పత్తి రైతులు భారీగా నష్టాలు పొందుతున్న విషయం వాస్తవమేనా?

(ఆ) ప్రభుత్వం ఈ విషయాన్ని అధ్యయనం చేయవలసిందిగా ఏదైనా నిపుణుల ఏజన్సీని కోరిందా?

(ఇ) లేనట్లయితే ప్రభుత్వం ఈ విషయంలో తీసుకోవాలని ప్రతిపాదిస్తున్న చర్యలు ఏమిటి?

**వ్యవసాయ శాఖా మంత్రి ( శ్రీ యన్. రఘువీరారెడ్డి): అధ్యక్షా,**

(అ) లేదండీ. సాధారణ దిగుబడి హెక్టారుకు 336 కెజిల లింట్ వుండగా , 2004 ఖరీఫ్‌లో కరీంనగర్ జిల్లాలో సగటుగా పత్తి దిగుబడి హెక్టారుకు 500 కెజిల లింట్ నమోదయింది.
( ఆ) లేదండీ.
(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కొమిరెడ్డి రాములు: అధ్యక్షా, మంత్రిగారిని, ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. అంతకుముందు పత్తి దిగుబడి లేక కరీంనగర్ జిల్లాలో ఎక్కువగా ఆత్మహత్యలు వుండె. గౌరవ రాజశేఖరరెడ్డి గారు పాద యాత్రలకు వచ్చినప్పుడు పత్తి రైతులను ఆదుకుంటామని చెప్పారు. గౌరవ రఘువీరారెడ్డి గారు పత్తి దిగుబడి పెరిగిందని, పత్తి రైతులకు లాభం చేకూరుతుందని చెప్పినందుకు నేను వారిని అభినందిస్తున్నాను. బుగ్గారం, మెట్‌పల్లి, దొమ్మాట, మెదక్ ఈ ప్రాంతాలన్నింటిలో విస్తారంగా పత్తి పండించేందుకు ఏమయినా చర్యలు తీసుకుంటారా? ఇంకా పత్తి రైతులకు ఎక్కువ కల్టివేషన్ కొరకు యిన్సెంటివ్ యిప్పిస్తారా? బ్యాంక్ రుణాలు సకాలంలో దొరకడం లేదు. నకిలీ పురుగు మందులు, ఫెర్టిలైజర్స్‌ను అరికట్టడానికి ఏమయినా చర్యలు తీసుకుంటారా అని తమ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.
ఉ.11.00

ముఖ్యంగా మెట్‌పల్లి నియోజకవర్గంలో ఎక్కువ పత్తి దిగుబడులు వచ్చే విధంగా పంట సస్యరక్షణ చర్యలు చేపట్టేందుకు గౌ.మంత్రిగారు శ్రద్ధ వహించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, ఇప్పటికే పత్తి పంట విస్తీర్ణం బాగా పెరిగింది. ఈ ఏడాది 8.4 లక్షల హెక్టార్ల పంట విస్తీర్ణం ఉంది. ఉత్పత్తి కూడా 18.90 లక్షల మె.ట.ల మేరకు అనూహ్యంగా పెరిగింది. దాని వల్ల ఒకవైపు రేట్లు బాగా పడిపోతున్నాయి. ఏమైనప్పటికీ గౌ.సభ్యులు చెప్పినట్లు, ఎవరయితే కాటన్ గ్రోయర్స్ ఉన్నారో, వారి యొక్క ప్రయోజనాలను కాపాడటానికి నకిలీ విత్తనాలు కాని, నకిలీ పురుగు మందులను కాని వాడటం వల్ల కలిగే నష్టాల గురించి రైతుల్లో అవగాహన కల్పించడమే కాకుండా, Farmers Field School అనే కొత్త స్కీమ్‌ను ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రారంభించడం జరిగింది, పత్తిని పండించే రైతులను కూడా అందులో చేర్చుకుని, కెమికల్ ఫర్టిలైజర్స్, కెమికల్ పెస్టిసైడ్స్ ఉపయోగం నుండి వారిని దూరం చేసి, సేంద్రీయ ఎరువుల పట్ల మొగ్గు చూపే విధంగా వారిని ఒప్పించడానికి, ప్రొడక్టివిటీ పెంచడానికి ఆ రైతులకు అన్ని విధాల సహకరించడానికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

MR. SPEAKER : Question Nos. 127(1947) and 128(2505) are postponed at the request of Members.

## హైదరాబాదులో లిక్విడ్ పెట్రోలియమ్ గ్యాస్‌ను ప్రవేశపెట్టుట

ప్రశ్న నెం. 129 (1987)

సర్వశ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి (మలక్‌పేట), కె. వెంకటరెడ్డి(నల్గొండ), గాలి ముద్దుకృష్ణమనాయుడు(పుత్తూరు) - గౌరవనీయులైన రవాణా శాఖమంత్రి గారు దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాదు నగరంలో కాలుష్యాన్ని అధిగమించేందుకు వాహనాలను నడపడానికి లిక్విడ్ పెట్రోలియం గ్యాస్ (ఎల్.పి.జి.)ను ప్రవేశపెట్టే ప్రతిపాదన ఏదైనా ఉందా?
(ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

**రవాణా శాఖ మంత్రి (శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి ):**

(అ) అవునండీ.
(ఆ)రవాణాయేతర వాహనాల విషయంలో ఎల్.పి.జి.ని ఫ్యూయల్‌గా మార్చి వాడుకోవడానికి అనుమతించడమవుతున్నది.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి : అధ్యక్షా, ఇది చాలా ప్రధానమైన సమస్య. ఎందుకంటే ఈ మధ్య కాలంలో మీరు కూడా చూస్తున్నారు, మన రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో ఫ్లోరైడ్ నీటిని తాగడం వల్ల 20 సంవత్సరాల వయస్సు ఉన్న వారు 60 ఏళ్లుగా కనపడే పరిస్థితి తలెత్తుతున్నది. అదే విధంగా నగరాల్లో వాహనాలు వెదజల్లుతున్న కాలుష్యం వల్ల 20 ఏళ్ల వాడు 80 ఏళ్ల వృద్ధుడు మాదిరిగా కనపడే పరిస్థితి దాపురించింది. అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారికి మనవి చేసుకుంటున్నాను-- వాహనాలు వెదజల్లేటటువంటి కాలుష్యంతో నగరం అల్లాడుతున్నది. వాయి కాలుష్యం వల్ల ఊపిరి కూడా పీల్చుకోలేని పరిస్థితి ఉండటంతో, ప్రజల యొక్క జీవితాలతో ఈ కాలుష్యం చెలగాటమాడుతున్నది.

అధ్యక్షా, ఈ మధ్య కాలంలో సుప్రీంకోర్టు ఒక చాలా చక్కటి మాట చెప్పింది. జంటనగరాలతోపాటు, విజయవాడ, విశాఖపట్టణం, రాజమండ్రి ప్రాంతాల్లో కూడా వాయి కాలుష్యం ప్రమాదకరమైన స్థాయికి చేరుకుందని సుప్రీంకోర్టు హెచ్చరించింది. కాబట్టి వెంటనే కాలుష్య నియంత్రణకు చర్యలు చేపట్టని పక్షంలో నగరాలతోపాటు, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలు కూడా కాలుష్య కాసారంగా మారే ప్రమాదం పొంచి ఉందని సుప్రీంకోర్టు హెచ్చరించింది. వాయు కాలుష్య నియంత్రణ కొరకు కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ శ్రీ భూరేలాల్, ఇతర సభ్యులతో కూడిన ఒక బృందం నగరాలను సందర్శించి, వాయు కాలుష్యం ప్రజల పట్ల సైలంట్ కిల్లర్‌గా మారిందని, అందువల్ల దీని మీద వెంటనే చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అయితే అధ్యక్షా, అధికారులేమో ప్రణాళికలు రూపొందిస్తున్నారు, కాని అవి అమలుకు నోచుకోవడం లేదు. ఒకటిన్నర సంవత్సరం కిందటే ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంట్‌కు సంబంధించిన అధికారులు .......

మిస్టర్ స్పీకర్ : ప్రశ్న అడగండి.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి : అధ్యక్షా, కాలుష్యాన్ని కనుక నివారించకపోతే ప్రజల మనుగడ కష్టసాధ్యం. ముఖ్యమంత్రిగారే స్వయంగా ఈ రాష్ట్రంలో ఫ్లోరైడ్ వాటర్ వల్ల 20 సంవత్సరాల వయస్సుకే 60 సంవత్సరాలు నిండిన వారిగా తయారయ్యే విధంగా ప్రజల ఆరోగ్యం దెబ్బతింటున్నది అనే విషయాన్ని దృష్టిలో పెట్టుకుని కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి ఫ్లోరైడ్ బాధిత జిల్లాల్లో రక్షిత మంచి నీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అదే రకమైన చర్యలను వాతావరణ కాలుష్య నియంత్రణ విషయంలో కూడా తీసుకోకపోతే, హైదరాబాద్‌లో కాని, ఇతర నగరాల్లో కాని నివసించే ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడే

ప్రమాదం పొంచి ఉంది. కాబట్టి ఈ విషయంలో చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. అవసరమయితే ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు స్వయంగా తక్షణమే ఈ విషయం మీద స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. సంతోష్ రెడ్డి : అధ్యక్షా, గౌ.సభ్యులు చెప్పిన విషయం యదార్థము. కాబట్టే వాహన కాలుష్యం నివారించడానికి రవాణా శాఖ అనేక చర్యలు చేపట్టింది. ఎల్.పి.జి.ని ఆల్టర్‌నేటివ్ ఇంధనంగా ప్రోత్సహించడానికి ప్రయత్నం చేస్తున్నాము. జంట నగరాల్లో ఎల్.పి.జి.ను సప్లయ్ చేసే 8 సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఇంకా ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. ఇప్పటి వరకు, 2582 ద్విచక్ర వాహనాలు, 3800 నాలుగు చక్రాల వాహనాలకు మాత్రమే ఎల్.పి.జి. కన్వర్షన్‌కు పర్మిషన్ ఇవ్వడం జరిగింది. ఇంధన కల్తీ నివారణకు రెండు టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. జంటనగరాల్లో ఒకటి, రంగారెడ్డి జిల్లాలో ఒకటి ఏర్పాటు చేయడమయింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో జాయింట్ కలెక్టర్ల ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ కేంద్రాలు ఏర్పాటు చేయడమయింది. డొమెస్టిక్ ఎల్.పి.జి. సిలిండర్లను వాహనాలకు వాడకుండా చర్యలు చేపట్టడమయింది. దీని వల్ల ప్రాణ హానితోపాటు, సబ్సిడీ భారం కూడా తగ్గుతుంది. గౌ.సభ్యులు చెప్పినట్లుగా, పొల్యూషన్ వల్ల జంట నగరాల్లోని ప్రజలకు చాలా ఇబ్బంది కల్గుతున్నది. భూరేలాల్ రిపోర్టు ఉన్న మాట వాస్తవమే. ఆ నివేదిక ప్రకారం పొల్యూషన్‌ను అరికట్టే విషయంలో ఇంకా తదుపరి చర్యలు తీసుకోవలసి వస్తే, తప్పనిసరిగా రాష్ట్ర ప్రభుత్వం ఆ మేరకు చర్యలు తీసుకుంటుంది. అవసరమయితే, ఈ ప్రశ్న వేసిన శాసనసభ్యులనే కాకుండా, జంటనగరాలకు చెందిన శాసనసభ్యులందరినీ నా ఛాంబర్‌లో ఏర్పాటు చేసే మీటింగ్‌కు ఆహ్వానించి చర్చలు జరపడమవుతుంది. అదే విధంగా ఈ విషయంలో సివిల్ సప్లయిస్ శాఖకు కూడా సంబంధం ఉంది కాబట్టి, ఆ శాఖ మంత్రిగారిని కూడా ఆ సమావేశానికి ఆహ్వానించి, సమగ్రమైనటువంటి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

MR. SPEAKER : Question No.130(2681) is postponed at the request of the Member. Now, Short Notice Questions.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## నెల్లిమర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయి పెంపు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 130-ఎ (2732-పై )

శ్రీ పి. సాంబశివరాజు(సతివాడ) – గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ కింది విషయాలు తెలియచేస్తారాః

(అ)విజయనగరం జిల్లాలోని నెల్లిమర్ల పి.హెచ్.సి. ని 30 పడకల ఆసుపత్రిగా స్థాయిని పెంచిన విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, అవసరమయిన మౌలిక సదుపాయాలను, సిబ్బందిని, సమకూర్చడం జరిగిందా?

(ఇ) లేనట్లయితే, ఎప్పటిలోగా సమకూర్చబడతాయి?

**ఆర్థిక శాఖ మంత్రి (ముఖ్యమంత్రి గారి తరఫున) (శ్రీ కె. రోశయ్య):**

(అ) అవునండీ.
(ఆ)లేదండీ.
(ఇ) త్వరలోనే అవసరమయిన మౌలిక సదుపాయాలను, సిబ్బందిని సమకూర్చడం జరుగుతుంది.

శ్రీ పి. సాంబశివరాజు : అధ్యక్షా, స్వర్గీయ కోట్ల విజయ భాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నెల్లిమర్లలో ఉన్న పిహెచ్‌సి సెంటర్‌ను 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయడానికి మంజూరు ఇవ్వడం జరిగింది. దాని ప్రకారం ఒక కోటి రూపాయల వ్యయంతో హాస్పిటల్ బిల్డింగ్‌ను కట్టుకున్నా, కావలసిన ఎక్విప్‌మెంట్‌ను సమకూర్చుకున్నా, ఆనాటి నుండి ఈనాటి వరకు స్టాఫ్‌ను మంజూరు చేయలేదు. వెంటనే మంజూరు చేయవలసిందిగా గౌ.మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, గౌరవనీయులైన సాంబశివరాజుగారు చెప్పినట్లుగా 20-1-1994వ తేదీన నెల్లిమర్లలో ఉన్న పిహెచ్‌సిను, దానితోపాటుగా మరికొన్ని కలిపి 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ అయితే చేయడం జరిగింది.
ఉ.11.10

అప్‌గ్రేడెడ్ హాస్పిటల్స్‌కి స్టాఫ్ కావలసినవి ఆ జీవో లోనే సూచించడం జరిగింది. దురదృష్టం ఏమిటంటే, 1994 నుంచి ఇప్పటి వరకూ బిల్డింగ్సు కట్టేరు గానీ స్టాఫ్ మంజూరు జరగలేదు. ఇలాంటివి మొత్తం చూస్తే 1991 నుంచి 2001 వరకూ లెక్క తీస్తే 1991లో 1, 1992లో 1, 1993లో 1, 1994లో 11, 2001లో 41 మొత్తం 55 హాస్పిటల్సును పిహెచ్‌సిలు గాని, హెల్త్ సెంటర్సును గాని అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. వీటన్నింటినీ లెక్క వేస్తే వీటికి మొత్తం 162 మంది డాక్టర్సు కావాలి. దీనికి సంవత్సరానికి రూ.8 లక్షల నుంచి 9 లక్షల వరకూ ఖర్చు అవుతుంది. అంతేకాకుండా at the rate of Rs.16.81 lakhs per institution. ఎక్విప్‌మెంట్ కోసం రూ.7 కోట్ల 56 లక్షలు కావాలి. బడ్జెటులో డ్రగ్స్ కోసం రూ.2 కోట్ల 39 లక్షలు సాలీనా ఇవ్వాలి. కాబట్టి మొత్తం లెక్క వేస్తే మొదటి సంవత్సరం రూ.19 కోట్లు 2 లక్షలు కావాలి. దరిమిలా ప్రతి సంవత్సరం రూ.11 కోట్ల 45 లక్షలు కావాలి. గత 10 సంవత్సరాలుగా దీనిలో చర్య తీసుకున్న పరిస్థితి లేదు. ఈ గవర్నమెంటు, విద్యతో బాటు మెడికల్ విద్య కు కూడా ప్రాధాన్యత ఇచ్చాము కాబట్టి ఈ సంవత్సరం హాస్పిటల్ ఎక్విప్‌మెంట్ కోసం బడ్జెటులో 2005-06లో రూ.30 కోట్లు కేటాయించాము. దానిలో రూ.7 కోట్ల 56 లక్షలు సర్దుబాటు చేయడానికి ప్రయత్నం చేస్తాము.

అలాగే ఇటీవల రిమోట్ ఏరియాలలో డాక్టర్సు లేకపోతే వెయ్యి మంది డాక్టర్సును రిమోట్ ఏరియాస్‌లో పనిచేసే షరతు మీద రిక్రూట్ చేయమని చెప్పాము. దానిలో సర్దుబాటు చేయడానికి చాలదు. ప్రత్యేకంగా రిక్రూట్ చేయాల్సిన అవసరం ఉంది. దీనిపైన ముఖ్యమంత్రి గారు ఒక రెవ్యూ మీటింగు తీసుకుని సాధ్యమైనంత త్వరలో ఏదో ఊరికే వేశారనే మాట కాకుండా అప్‌గ్రేడెడ్ హాస్పిటల్సులో బెటర్ మెడికల్ ట్రీట్‌మెంట్ కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ పి. సాంబశివరాజు : అధ్యక్షా, ఈ 55 హాస్పిటల్సు ఒక్కసారి మంజూరు చేసినవి కావు. 1991-94లో మంజూరైన మంజూరైనవి ఉన్నాయి. 2005 బడ్జెటులో వీటికి మంజూరు చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : ఆ ప్రాధాన్యత తప్పకుండా పాటిస్తాము.

MR. SPEAKER: Question No. 2728-J (130-B) has been withdrawn at the request of the Members. Before I go into the zero hour, Minister for Legislative Affairs will say some thing about the short discussion.

శ్రీ కె. రోశయ్య :అధ్యక్షా, ఆర్‌డిఎస్ గురించి ఈవేళ అడ్జెర్నుమెంటు మోషన్ను ద్వారా లేవనెత్తిన అంశాన్ని తమరిందాకా ప్రస్తావించారు. రేపు షార్టు డిస్కషను పెట్టుకోడానికి ప్రభుత్వానికి అభ్యంతరం లేదు. మీరు ప్రోగ్రాములో ఇన్‌క్లూడ్ చేస్తే మాకు అభ్యంతరం లేదు. అలాగే నరసింహులు గారు పంటలకు సక్రమంగా నీరు లేనందువల్ల పంటలు ఎండిపోతున్నాయన్నారు. ఈ విషయం అధికారులతో మాట్లాడాను.

డా.ఎన్. జనార్ధన రెడ్డి : ఆర్‌డిఎస్ గురించి చెప్పాలి.

MR. SPEAKER: Please take your seat. వారు చెప్పింది అదే. మీరు సరిగా వినాలి. The Minister has said that the matter raised today by way of adjournment motion will be taken up tomorrow under short discussion. You have to concentrate on the proceedings.

శ్రీ కె. రోశయ్య : జనార్ధన రెడ్డి గారు కోపం తగ్గించుకుంటే వినబడుతుంది. నేను చెప్పింది ఆర్‌డిఎస్ గురించే. మీరు రెయిజ్ చేసిన దాన్ని గురించే. లోపల కూడా మట్లాడేము. రేపు షార్టు డిస్కషను పెట్టుకోవడానికి ప్రభుత్వానికి అంగీకారమే. మీరు సమయం ఫిక్సు చేయండి అనే మాట చెప్పాను.

## జీరో అవర్

శ్రీ సిహెచ్. అయ్యన్న పాత్రుడు (నర్శీపట్నం) : అధ్యక్షా, ఇది ముఖ్యమంత్రి గారికి సంబంధించింది. కడప జిల్లాలో పులివెందుల నియోజకవర్గంలో ఆదర్శ గ్రామాల పేరిట రూ.40 కోట్ల నిధులు విడుదల చేయడం జరిగింది. ఈ రూ.40 కోట్లు నామినేషను పద్ధతిలో కాంగ్రెసు వారికి, ఖద్దరు చొక్కాల వారికి ఇవ్వడానికి కార్యక్రమం జరుగుతోంది. మరి పూర్వం ఏ కార్యక్రమం చేసినా స్థానిక సర్పంచులకు, జడ్‌పిటిసిలకు, మండల ప్రెసిడెంట్లకు తెలియకుండా జరిగేవి కావు. కాని స్వయంగా ముఖ్యమంత్రి గారి నియోజకవర్గంలో పులివెందులలో అక్కడున్న స్థానిక సంస్థలకు ఏ మాత్రం తెలియకుండా కార్యకర్తలకు సుమారు రూ.10 లక్షల నుంచి 20 లక్షల వరకూ నామినేషను మీద ఇచ్చే పద్ధతి కొనసాగుతోంది. ఇది నేను చెప్పలేదు. పత్రికలలో వచ్చింది. ( వార్తా పత్రిక తీసి చదివేరు)

ఆదర్శ గ్రామాల పేరిట పనులు పందారం. కాంగ్రెసు కార్యకర్తలకు ఫలహారం, పులివెందులలో అవినీతి భాగోతం. ప్రభుత్వ ధనం ఈ విధంగా దుర్వినియోగం అయితే ఎలా? రెండవ న్యూస్ పేపరులో – నామినేషను విధానం ఉండగా టెండర్లెందుకు దండగ. మండల స్థాయిలో పనులు ...

( అంతరాయం)

MR. SPEAKER: This is zero hour. You have made your points very clear. అవునండీ. The issue has been raised and the Government is reacting to it. Please take your seats.

{Interruptions}

Do you want to read all the news papers?

శ్రీ సిహెచ్. అయ్యన్న పాత్రుడు : అధ్యక్షా, ఒక గెస్టు హౌస్ విషయానికి వస్తే దానికి రూ.50 లక్షలతో ప్రభుత్వ నిధులు శాంక్షను చేసి, ఈ రోజు కోటి రూపాయలకు పెంచారంటే ప్రభుత్వ ధనం ఏ విధంగా దుర్వినియోగం అవుతున్నదో ఆలోచించండి. గతంలో తెలుగుదేశం వారు పనికి ఆహార పథకంలో మొత్తం టిడిపి వాళ్లే తినేశారని అని చెప్పి, ఇప్పుడు కాంగ్రెసు నాయకులు ఈ విధంగా కాంగ్రెసు వారికి కోట్లాది రూపాయలు ఇవ్వడానికి ముఖ్యమంత్రి నియోజకవర్గంలో చేస్తున్నారు.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, వారు చేసిన ఆరోపణను నోట్ చేసుకున్నాం. తగిన చర్య తీసుకుంటాము.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నేను తమరి ద్వారా ప్రస్తావించేది ..

( తెలుగు దేశం పక్షానికి చెందిన గౌ. సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : జీరో అవర్లో లేవనెత్తిన విషయాన్ని జీరో అవర్లో నోట్ చేసుకున్నారు. అంతకంటే ఎక్కువ జవాబు రాదు. Yes, the Government will get back to you.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నేను ప్రస్తావించే విషయం పెద్దలు ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకుని రక్షించవలసినది. లక్ష్మయ్య గారు భారీ ప్రాజెక్టుల మంత్రిగా పరిశీలించాల్సిన అంశం. ఎఎంఆర్ ప్రాజెక్టుకు సంబంధించి 93 చెరువులను నింపుతామన్నారు. వాటిలో కనీసం 15 నుంచి 20 చెరువులు అసలు నిండలేదు. త్రాగడానికి కూడా నీళ్లు లేక మామిడాల, మర్రూరు వంటి గ్రామాలలో ప్రజలు చచ్చిపోతున్నారు. 2 టిఎంసిల నీరు ఎఎంఆర్ ప్రాజెక్టుకు ఇవ్వమంటున్నాం. చివరి నుంచి పై వరకూ నింపమని కలెక్టరు గారు రిపోర్టు పంపించారని చెబుతున్నారు. చాలా ఇబ్బందిగా ఉంది. 2 టిఎంసి ల నీరు ఎఎమ్ఆర్‌కు ఇవ్వండి. ఏఇ లకు సంబంధించి ఇస్తామన్నారు. రోజుకు రెండు గంటలు కూడా కరెంటు లేక పంటలు ఎండిపోతున్నాయి. రోశయ్య గారు దయచేసి పరిశీలన చేసి, ఎండిపోయే పంటలకు రెండు గంటల సేపైనా కరెంటు ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. ఎఎమ్ఆర్ ప్రాజెక్టుకు 2 టిఎంసిల నీరివ్వాలి.

శ్రీ కె. రోశయ్య : వారు చెప్పిన సూచన ఆమోదిస్తున్నాను. అవసరమైన ఇన్‌స్ట్రక్షన్సు ఇచ్చి సాధ్యమైనంత వరకూఎక్కడెక్కడ షార్టేజీ ఉందో అక్కడ పంట పొలాలకు ఏమాత్రం నష్టం రాకుండా చూస్తాము.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ (దేవరకొండ) : అధ్యక్షా,ఇది స్కూల్ ఎడ్యుకేషనుకు సంబంధించింది.

{Interruptions from Sri P. Kesav}

మిస్టర్ స్పీకర్ : జీరో అవర్ మీద, the Government will react in a specific period of time. It has been mentioned earlier also.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ : రాష్ట్రవ్యాప్తంగా బిఇడి, టిటిసిలు చేసిన విద్యార్థులు చాలామంది ఉన్నారు. వారికి సంబంధించింది. ఎస్‌జిటి పోస్టులలో బిఇడి, ఎంఇడిలు చేసిన వారిని మాత్రమే ఎస్‌జిటి పోస్టులలో తీసుకుంటున్నారు. అనేక సందర్భాలలో సర్వేలు నిర్వహించి, ఎస్‌జిటి పోస్టులలో బిఇడి, పిటిసిలను తీసుకున్నట్లయితే నాణ్యమైన ప్రాథమిక విద్యను అందించడానికి వీలుంటుందని అనేక సందర్భాలలో సర్వే చేసిన వారు చెబుతున్నారు.

ఉ 11 .20

అదేవిధంగా ఎంసిఇఆర్‌టి వారు చేసిన సర్వే ప్రకారం బి ఇడి, పిటిసి గానీ చేసిన వారిని తీసుకోవడం వలన ప్రాథమిక విద్య సులువు అవుతుంది అంటున్నారు. మన రాష్ట్ర హైకోర్టు కూడా జివో ఎంఎస్ నెం. 538, సెప్టెంబరు 18, 2004 చెల్లదని తీర్పు ఇచ్చారు. దానికంటే ముందు ఉన్న జివో ఎంఎస్ నెం. 278 ను ఇంప్లిమెంట్ చేసి బిఇడి, పిటిసి చేసిన వారిని ఎగ్జిస్టింగ్ పోస్టులలో తీసుకోవడం వలన మంచి ఫలితాలు సాధించడానికి సులువైన మార్గంగా ఉంటుందని చెబుతున్నాము. బిఇడి, ఎంఇడి ట్రైనింగ్ 9 మాసాలు మాత్రమే చేస్తున్నారు. దీనికి సంబంధించి బిఇడి రెండు సంవత్సరాలు ట్రైనింగ్ ఉంటుంది కాబట్టి .........

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి: స్పీకర్ సర్, నోట్ చేసుకున్నాను. ఈ విషయం ప్రభుత్వదృష్టిలో ఉంది. తగుచర్యలు తీసుకుంటాము.

جناب سید احمد پاشاہ قادری ۔ شہر حیدرآباد کی سڑکوں پر تقریباً 18 لاکھ گاڑیاں چلتی ہیں جیسے Buses, Lorries, Vans, Cars, Touries, Autos, Scooters etc. پولیس اور بلدیہ کے آفیسرس مختلف عنوانات پر ان غریب لوگوں کو پریشان کررہے ہیں ۔ سیون سیٹرس آٹو رکشہ چلانے والے لوگ ہزاروں کی تعداد میں ہے جو یہ آٹو رکشہ چلا کر اپنی زندگی گذار رہے ہیں ۔ ٹریفک کے ایڈیشنل کمشنر پولیس نے سیون سیٹر آٹو رکشہ والوں پر ان سڑکوں پر آٹو رکشہ نہ چلانے کیلئے پابندیاں لگا دی ہیں جیسے چارمینار سے مہدی پٹنم' پرانے پل سے شمس آباد' پرانے پل سے تاڑ بن' چندرائن گٹہ سے کوٹھی' چندرائن گٹہ سے چارمینار' دلسکھ نگر سے کوٹھی' مہدی پٹنم سے ایرہ گڈہ اور ایرہ گڈہ سے سکندرآباد وغیرہ ۔ ایڈیشنل کمشنر پولیس ٹریفک نئے نئے پابندیاں لگا رہی ہیں جس سے مسلمانوں کے کاروبار پر اثر پڑ رہا ہے ۔ اولڈ سٹی میں ٹریفک کے مسئلہ پر ہماری پارٹی ایک ارجنٹ موشن (Adjurnment Motion) دی تھی ۔ اس تعلق سے آپ کو بھی توجہہ دلائے تھے ۔ آپ ایک میٹنگ سٹی ایم۔ایل۔ایز اور ہوم منسٹر کے ساتھ رکھنے کا وعدہ کئے لیکن وہ میٹنگ آج تک بھی نہیں ہوئی ۔ سیون سیٹر رکشہ چلانے والے شہر حیدرآباد میں تقریباً 2 لاکھ افراد ہیں۔ اُن لوگوں کو بے روزگار کیا جارہا ہے۔پولیس کی زیادتیوں کی وجہہ سے سیون سیٹر آٹو رکشہ چلانے والاایک آدمی سید خواجہ حفیظ پاشاہ' ساکن شاہین نگر بارکس New Life Hospital چادر گھاٹ میں زیر علاج ہے اور وہ بہت ہی تشویش ناک حالت میں ہے ۔ سیون سیٹر آٹو رکشہ چلانے والے لاکھوں لوگوں کا مسئلہ ہے ۔ اس مسئلہ کو حل کرنے کی ضرورت ہے ۔

جناب محمد فرید الدین ۔ جناب سید احمد پاشاہ قادری نے جو تجاویز پیش کئے ہیں اُس کو حل کرنے کے لئے متعلقہ منسٹر صاحب کے علم میں لا دوں گا ۔

---

శ్రీ ఎస్ రామలింగారెడ్డి: అధ్యక్షా, ఇటీవల జరిగిన రెండు సంఘటనలు చాలా విషాదకరమైనవి. మేము తెలంగాణా రాష్ట్ర సమితి తరఫున తీవ్రంగా ఖండిస్తున్నాను. ఒకటి బేగంపేట మారణకాండ. మానాల మారణ కాండ రెండవది. ఇవి జరగకూడని సంఘటనలు. మన రాష్ట్రంలో ప్రజలు శాంతిని కోరుకుంటున్నారు. దయచేసి నేను గవర్నమెంట్‌ను రిక్వెస్ట్ చేసేది ఏమిటంటే, గతంలో శాంతి ప్రక్రియ పునరుద్ధరణ పేరుమీద చంద్రబాబు నాయుడు గారి

ప్రభుత్వం చేపట్టిన అప్రజాస్వామిక చర్యలు పునరావృతం కాకుండా చూడాలని గౌరవ ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను . ఈ రోజు ముఖ్యంగా తెలంగాణా ప్రాంతం రక్తసిక్తం అయ్యే ప్రమాదం ఉంది . ప్రభుత్వం శాంతిభద్రతల పరిరక్షణ పేరుతో రాజ్యాంగానికి అతీతంగా పనిచేసే గ్రూపుల మీద విషప్రయోగం చేయడం చాలా జుగుప్సాకరమైన చర్య . ఇలాంటి చర్యలు బ్రిటిష్‌కాలంలో కానీ, రజాకార్ కాలంలో గానీ జరగలేదు . ప్రజాస్వామ్యంలో ఎంతో ఎడ్వాన్స్‌గా ఉన్న ఈ సమాజంలో మనకు వ్యతిరేకంగా పనిచేసే, ప్రజాస్వామ్య బద్ధంగా పనిచేసే ఉద్యమకారులపై విషప్రయోగం చేయడం చాలా హేయమైన పని . మానాల డెడ్‌బాడీలను చూచినా, వేంపెంట డెడ్ బాడీలను చూచినా ఫ్యాక్షన్ తరహా రాజకీయాలు జరుగుతున్నాయి . ఎన్‌కౌంటర్ చేసిన డెడ్‌బాడీల చేతులు కాళ్లు నరుకబడ్డాయి . దీనికి , విషప్రయోగం జరిగిందా లేదా అనే విషయం బయటపడేదానికి సిబి ఐ ఎంక్వయిరీ వేయాలని కోరుతున్నాను .

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి : గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను . హోంమినిస్టరుగారికి ఈ విషయాలు తెలియజేస్తాను .

శ్రీమతి డి.కె అరుణ(గద్వాల్) : అధ్యక్షా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎయిడెడ్, జూనియర్ కాలేజ్‌లలో పనిచేస్తున్న కంట్రాక్టు లెక్చరర్స్‌ను రెగ్యులరైజ్ చేసే ఆలోచన ప్రభుత్వం వద్ద ఉందా ? ఉన్నతవిద్యా శాఖ మంత్రిగారు ఈ విషయం తెలియజేయాలని కోరుతున్నాను .

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి : విషయం నోట్ చేసుకున్నాను . సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తాను .

శ్రీ ఎల్ . రాజారావు (పాడేరు) : అధ్యక్షా, విశాఖ జిల్లా గిరిజన ప్రాంతాంలో ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహాలు, భవనాలు చాలావరకు పాడైపోయాయి . నివాసయోగ్యంగా లేవు . పశువుల పాకల కంటే అధ్వాన్నంగా ఉండి, కిటికీలు, తలుపులు, గోడలు పూర్తిగా పాడైపోయాయి . విషయం ఐ టిడిఎ అధికారుల దృష్టికి తెస్తే నిధులు లేని కారణంగా మరమ్మతు చేయలేక పోతున్నామని వాళ్లు అంటున్నారు . కాబట్టి వీటి మరమ్మతులకు, అదనపు వసతి కల్పించడానికి వెంటనే ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందా లేదా అని తమద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను .

శ్రీ డి ఎస్ రెడ్యానాయక్ : మంత్రిగారు చెప్పింది నోట్ చేసుకున్నాను . తగుచర్యలు తీసుకోవడం జరుగుతుంది .

శ్రీ జి గురునాథ రెడ్డి (పెద్దపల్లి) : అధ్యక్షా, ఇది ఉన్నతవిద్యా శాఖ మంత్రిగారికి సంబంధించిన విషయం . 1967 లో ఓరియెంటల్ కాలేజ్ కొడంగల్‌లో స్థాపించబడింది . ఈ మధ్య ప్రభుత్వం కొన్ని కాలేజ్‌లను రద్దుచేసే ఆలోచలో ఉందని తెలుస్తున్నది . కొందరు అధికారులు ఇనస్పెక్షన్‌కు వచ్చి నాతో చెప్పారు . నేను ప్రభుత్వాన్ని ఒకటే కోరుతున్నాను . నేను ఆ కాలేజ్‌కు కరస్పాండెంట్‌గా ఉన్నాను . అందులో 60 మంది విద్యార్థులు ఉన్నారు . రు . 20 లక్షల విలువైన భవనాలు ఉన్నాయి . 22 ఎకరాల భూమి ఉంది . అటువంటి కాలేజ్‌ను రద్దు చేయడానికి కారణం ఏమిటంటే, విద్యార్థుల స్ట్రెంగ్త్ తక్కువగా ఉందని అంటున్నారు . నేను 10 సంవత్సరాల నుండి కరస్పాండెంట్‌గా ఉండి లెక్చరర్ పోస్టుల గురించి కోరాను . ఒక్కపోస్టుతో కాలేజ్ నడుస్తుంటే, ఏ తల్లిదండ్రులైనా విద్యార్థులను పంపడానికి ఆలోచిస్తారా లేదా అనేది గమనించాలని కోరుతున్నాను . మీరు పోస్టులు వేస్తే తప్పకుండా విద్యార్థులు వస్తారు గానీ ఒక్కపోస్టుతో కాలేజ్ నడుపుతున్నామంటే, గతంలో చదువుకున్న విద్యార్థులను రిక్వెస్ట్‌చేసి వారితో కాలేజ్ నడుపుతున్నాము . ఈ ప్రాచ్య కళాశాల తప్పకుండా నడపవలసిన అవసరం ఉంది . దీని కొరకు మంత్రిగారిని కోరుతున్నాను . దయచేసి కొడంగల్ కాలేజ్‌ను రద్దు చేసే ప్రయత్నం చేయవద్దని కోరుతున్నాను .

శ్రీ డిఎస్ రెడ్యానాయక్ ః గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను . సంబంధిత మంత్రిగారికి కొడంగల్ కాలేజ్ వివరాలు చెబుతాను .

శ్రీ డి. సాంబయ్య (సంతనూతలపాడు) ః అధ్యక్షా, పొగాకు రైతుల గిట్టుబాటు ధర విషయం గురించి మాట్లాడడానికి అనుమతి తీసుకున్నాను . ముఖ్యమంత్రిగారు ప్రమాణస్వీకారం చేసినవెంటనే రైతుల విన్నపం మీద జిల్లా శాసనసభ్యులం అంతా కలిసి ముఖ్యమంత్రిగారి దగ్గరకు రైతులు పొగాకు కొనుగోలు కేంద్రాలలో సరైన ధర కంపెనీవాళ్లు ఇవ్వడంలేదని చెప్పారని మేము చెబితే, ముఖ్యమంత్రిగారు వెంటనే స్పందించి దయతో రైతు బాంధవుడు కాబట్టి వెంటనే రు . 10 కోట్లు మంజూరు చేశారు . ఈ రు . 10 కోట్లు మంజూరుచేసిన తరువాత రు 8 కోట్లు ఖర్చుచేసి పొగాకు కొనుగోలు చేయడం జరిగింది . దీనివలన కొంత పోటీతత్వం పెరిగి ఐ టిసి మొదలైన కంపెనీ వాళ్లు ఎక్కువ ధరలకు రైతుల దగ్గర నుండి కొనడం జరిగింది .
ఉ.11.30

మళ్లీ ఈ సంవత్సరం వేలం కేంద్రాలలో రైతులు పొగాకు అమ్ముకోడానికి ఉద్యుక్తులైనపుడు ఐ.టి.సి. వంటి కంపెనీలన్నీ సిండికేట్‌గా ఫార్మ్ అయి రైతులకు కిలోకు రు.50/- రావలసి వుండగా వారికి కిలోకు రు.30, 31/- చొప్పున మాత్రమే చెల్లించి కొనుగోలు చేయడానికి ప్రయత్నిస్తూ వుండగా రైతులు నిరసన వ్యక్తం చేసి, రోడ్డు మీదకు వచ్చి బైఠాయింపు చేసి, రాస్తారోకోలు నిర్వహించి, కలెక్టర్ ఆఫీసు ముందర ధర్నాలు చేయడం జరిగింది.

ఇందులో వున్న సీరియస్‌నెస్ ఏమిటనేది ఆలోచిస్తే, ఒక ఎకరంలో పొగాకు పంట పండించాలంటే, రైతుకు దొర పొగాకుకు రు.20,000 చొప్పున ఖర్చవుతుంది. అయితే వారి పంటను రు.30, రు.31 చొప్పున కొనడానికి పైన చెప్పిన కంపెనీలు ప్రయత్నిస్తున్నాయి. ఒక్కొక్క క్వింటాల్‌కు రు.3000 చొప్పున దిగుబడి వుంటుంది. ఒక్కొక్క ఎకరానికి 7 క్వింటాళ్లు పండించినా రైతుకు మొత్తం రు.21000 కంటే ఎక్కువ రాదు. కాని 7 క్వింటాళ్లు కూడా అన్ని చోట్లా పండడం లేదు. 5, 6 క్వింటాళ్లు మాత్రమే పండుతోంది. ఆ విధంగా రైతుకు నష్టం వస్తోంది కాబట్టి ముఖ్యమంత్రి గారు వారికున్న అధికార ప్రాబల్యాన్ని ఉపయోగించి కేంద్ర ప్రభుత్వంతో సంప్రతించి, సమాఖ్యకు రు.50 కోట్లు ఇచ్చినట్లయితే పోటీ తత్వం పెరుగుతుంది, రైతులకు గిట్టుబాటు ధర కూడా కలుగుతుంది.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి ః అధ్యక్షా, విషయాన్ని నోట్ చేసుకున్నాను, తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ బి. గోవర్ధన్ (బాన్సువాడ)ః అధ్యక్షా, ఇది చాలా దురదృష్టకరమైన సంఘటన. నిన్ననే అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడం జరిగింది. అంతకంటే ముందే మార్చి 6వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన చందన అనే అమ్మాయి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. అక్కడ వున్న విద్యార్థులందరూ చాలా పెద్ద ఎత్తున ఆందోళనను వెలిబుచ్చడం జరిగింది. ఆ అమ్మాయి తన సహచర విద్యార్థిని యొక్క సెల్‌ను దొంగిలించిందనే నిందను మోపడం జరిగింది. ఆ తరువాత ఆ సెల్‌ఫోన్ ఆమె దగ్గర కాకుండా వేరే విద్యార్థిని దగ్గర దొరకడం వల్ల ఆమె అవమానాకి గురై పెస్టిసైడ్ త్రాగి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది.

ఆమె విషం త్రాగిందని వార్డెన్‌కు ఫిర్యాదు చేసినా, వార్డెన్ సకాలంలో స్పందించకుండా, అంబులెన్స్‌ను వెంటనే ఏర్పాటు చేయకుండా అలసత్వం చూపడం వల్ల, ఆసుపత్రికి తీసుకువెళ్లడంలో ఆలస్యం జరగడం వల్ల ఆమె మరణించడం జరిగింది. పేద

కుటుంబానికి చెందిన ఆమె బాగా చదువుకుని, తల్లితండ్రులకు బాసటగా నిలబడవలసి వుండగా, ఆమె అర్ధాంతరంగా మరణించడం చాలా దురదృష్టకరమైన సంఘటన. గౌరవ వ్యవసాయ శాఖా మంత్రిగారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఆమె పెస్టిసైడ్ త్రాగిన తరువాత వెంటనే స్పందించి వైద్య సదుపాయాన్ని కలిగించడంలో విపరీతమైన అలసత్వం ప్రదర్శించిన అధికారులపై తీవ్రమైన చర్య తీసుకుంటే తప్ప భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా మనం ఆపలే ము. అంతే కాకుండా ఆ అమ్మాయి కుటుంబానికి రు.10.00 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి : అధ్యక్షా, ఇది స్పెషల్ మెన్షన్ కాబట్టి ఒక్క ముక్క చెబుతాను. ఇది చాలా దురదృష్టకరమైన సంఘటన. పారదర్శకత వుండాలనే ఉద్దేశ్యంతో విద్యార్థి సంఘ ప్రతినిధులతో కలిపి, ఒక కమిటీని కాన్‌స్టిట్యూట్ చేసాము. ఆ కమిటీ రిపోర్ట్ రాగానే జరిగిన సంఘటనపై తగు చర్య తీసుకుంటాము.

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు (సిరిసిల్ల) : అధ్యక్షా, గత నెల 7వ తేదీనాడు కరీంనగర్ పట్టణంలో జలపతి రెడ్డి అనే ఒక సీనియర్ అడ్వొకేట్ మర్డర్ చేయబడ్డారు. మర్డర్ చేసింది ఎవరో కాదు, ఆయన సొంత కుమారుడే. ఆయన 45 సంవత్సరాలపాటు ప్రాక్టీస్ చేసిన సీనియర్‌మోస్ట్ అడ్వొకేట్. ఆయన 1964 నుంచి 67 వరకూ బార్‌లో నాతో పనిచేసారు. ఇటువంటి దురదృష్టకరమైన పరిణామాన్ని కరీంనగర్ జిల్లా ప్రజలు ఖండించారు, బార్ అసోసియేషన్ ఎంతో ఆందోళనతో తమ కర్తవ్యాన్ని నిర్వహించాలని చూస్తోంది.

అయితే పోలీసులు ఇంత వరకూ నిందితులను అరెస్ట్ చేయలేకపోయారు. మరి ఆయనకు ఎంత డబ్బు వుందో, పలుకుబడి వుందో నాకు తెలియదు కాని, పోలీసులు అరెస్ట్ చెయలేకపోయారు. చివరకు ఆయనంతట ఆయనే సరెండర్ అయ్యారు. బార్ అసోసియేషన్ వారు చాలా భయపడుతున్నారు, చాలా ఆందోళన పడుతున్నారు. కేసును నీరు గార్చే ప్రయత్నాలు చేయవచ్చు, ఛార్జ్‌షీటు దాఖలు చేయకుండా వుండవచ్చనే సందేహాలను బార్ అసోసియేషన్‌లోని పెద్ద మనుషులు వ్యక్తం చేస్తూ మన శాసన సభ దృష్టికి తీసుకు రావలసిందిగా కోరుతూ ఒక మెమోరాండం నాకు ఇవ్వడం జరిగింది. దానికి నేను నా ఉత్తరాన్ని జత చేస్తూ తమ ద్వారా ముఖ్యమంత్రి గారికి పంపిస్తున్నాను. ఇది చాలా సీరియస్ ఇష్యూ. అలసత్వాన్ని ప్రదర్శించిన పోలీసులపై కఠిన చర్యలను తీసుకోవాలని, నిందితులకు కఠినమైన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని గౌరవ ముఖ్యమంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి : గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను, సంబంధిత మంత్రి గారికి పంపించడం జరుగుతుంది.

MR. SPEAKER: All the papers are deemed to have been placed on the Table.

## సభా సమక్షములో పెట్టిన పత్రములు

A copy of the salient features of Information Technology and Communications Policy 2005-2010.

## ప్రభుత్వ బిల్లు

## 2005, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI KANNA LAKSHMINARAYANA (MINISTER FOR CO-OPERATION): I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 2005."

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 2005."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

MR. SPEAKER: Now Tea break for ten minutes.

(The House then adjourned at 11.37 AM for tea)

**( The House re-assembled at 11.56 a.m. after the tea break with the Hon'ble Speaker in the Chair)**

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

## రాష్ట్ర ప్రభుత్వంచే ఇందిరా క్రాంతి కార్యక్రమం అమలు గురించి

MR.SPEAKER: Now, let us take up the matter posted under Rule 304.

**IMPLEMENTATION OF INDIRA KRANTHI PROGRAMME BY THE STATE GOVERNMENT**

(INTERRUPTIONS FROM THE MEMBERS BELONGING TO TELUGU DESAM PARTY)

MR.SPEAKER: They came to me and met me in my office. దాని పైన నేను మాట్లాడి చెప్పాను. We will take it up. We are taking it up.

శ్రీమతి వి. సునితా లక్ష్మారెడ్డి (నర్సాపూర్)ః డ్వాక్రా, వెలుగు రెండూ ఒకే రకమైన కార్యక్రమాలు....

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః అదే చెప్పాను. మీ లీడర్స్‌తో మాట్లాడాను. Yes I have already told them with regard to Electrification in SC, ST Colonies. దాని మీద క్లారిఫికేషన్ కావాలో, I have already informed them. I have also fixed the time. Now, please take your seats.

శ్రీమతి వి. సునితా లక్ష్మారెడ్డిః రెండూ ఒకే రకమైన కార్యక్రమాలు అమలుచేయడం వల్ల ఈ రెండూ కలిపి ' ఇందిర క్రాంతి ' అనే పథకం అమలుచేసి ఈ సంఘాలను నడిపించి బలోపేతం చేయాలనే ప్రభుత్వ నిర్ణయం నిజంగా హర్షించదగింది.

( అంతరాయం )

MR.SPEAKER: I have already informed them. I have also decided the time. I have told them. Please take your seats now. ఎస్.సి., ఎస్.టి కాలనీస్‌పైన వివరణ కావాలన్నారు. దానికి టైమ్ ఫిక్స్ చేశాను. Let us first complete the 304. I have said, after 304, we will take it up. Now, please take your seats.

శ్రీమతి వి. సునితా లక్ష్మారెడ్డిః అధ్యక్షా, మహిళలకు మాట్లాడే అవకాశం చాలా తక్కువగా వస్తుంది. ఎంకరేజ్ చేయమనండి. నిన్ననే మహిళా దినోత్సవం సంధర్భంగా మహిళలపట్ల గౌరవాన్ని ప్రదర్శిస్తూ, మాట్లాడే అవకాశం కల్పించాలని కోరుతున్నాను. డ్వాక్రా సంఘాలకు, వెలుగు గ్రూపులకు పావలా వడ్డీకి ఋణ సదుపాయం అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఎక్కడ స్త్రీలు లబ్ధి పొందుతారో, గౌరవించబడతారో అక్కడ సుఖశాంతులు ఉంటాయని పెద్దలు అన్నారు. ఆ విధంగా రాష్ట్ర జనాభాలో సగమైన మహిళలకు అనుచితమైన స్థానం కల్పించి ఆర్థికంగా, సామాజికంగా ఎదిగి, వారి కాళ్ల మీద నిలబడడమే కాకుండా, వారి కుటుంబాలను అన్ని విధాలా ఆదుకోవడమే కాకుండా, సమాజంలో ఒక ఉన్నతమైన స్థానంలో సమాజానికి తగ్గ విధంగా ఉండాలన్న ఆలోచనతో మహిళాభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న మన ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారికి మహిళలందరి తరపున ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

మ.12.00

ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత శ్రీ అమర్త్యసేన్‌గారు ' మహిళాభివృద్ధిని కేవలం స్త్రీలకు సంబంధించిన అంశం గానే చూడకుండా, సమాజానికి వెలుగుగా భావించాలి' అన్నారు. అంటే, స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యం, ఆమెని స్వశక్తురాలిగానే చేయకుండా, తన కుటుంబానికి, సమాజానికి, సమాజంలోని పెను మార్పులకు కారణమౌతోందని ఆయన ఆనాడు భావించారు. అందుకే, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మ్యానిఫెస్టోలో స్త్రీల కోసం ప్రత్యేకంగా కొన్ని అంశాలు పొందుపరచడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే, మహిళల పేరుతో ఇళ్ల స్థలాలు, ఇంటి రిజిస్ట్రేషన్‌ని మాహిళలపేరుతో చేస్తే, రిజిస్ట్రేషన్ ఫీజ్‌ని తగ్గిస్తామని చెప్పడం జరిగింది. 'డ్వాక్రా' స్వయం సహాయక సంఘాలకు, కేవలం పావలా వడ్డీకే ఋణ సదుపాయం కల్పిస్తామని చెప్పడం జరిగింది. ఎన్నికల్లో గెలిచి అధికారం చేపట్టిన కొద్ది రోజులకే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు పరుస్తోంది. ఈ ఘనత కాంగ్రెస్ పార్టీకి, మన గౌరవ ముఖ్యమంత్రి గార్కి దక్కుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. రాష్ట్రంలోని మహిళల మరియు 'డ్వాక్రా సంఘా'ల పక్షాన ముఖ్యమంత్రి గార్కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

కాంగ్రెస్ పార్టీ నీడన, సుఖ శాంతులతో ఉండగలమన్న ఆత్మ విశ్వాసం, ప్రతి మహిళలో నేడు కలుగుతోందని తెలియజేస్తున్నాను. ప్రపంచ చరిత్రలో ఎక్కడా లేని విధంగా, ఈనాడు పావలా వడ్డీకే ఋణ సదుపాయం కల్పించిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానికే దుక్కుతుందని, ఇది ఒక రికార్డుగా పరిగణిస్తున్నాను. జూలై ఒకటవ తేదీ, 2004 తరువాత, ఋణం తీసుకున్న ప్రతి ఒక్క మహిళా గ్రూప్‌కి, కేవలం మూడు శాతానికి వడ్డీ అంటే పావలా పైసల వడ్డీకే ఋణ సదుపాయం కలుగుతుంది. మహిళలు ఆర్థికుగా ఎదగడానికి ఇది ఒక మైలురాయిగా, ఒక వరంగా నేను భావిస్తున్నాను. మహిళా సంఘాలకు గతంలో, ఇతర సంస్థల నుండి 13నుండి 16శాతం వడ్డీకి ఋణం లభించేది. ఈనాడు, కేవలం పావలా పైసలకే ఋణ సదుపాయం కల్గించడం వల్ల మహిళలకు ఊరట కలులుతుందని తెలియజేస్తున్నాను.

ఎన్నికల ముందు, తెలుగుదేశం వారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే, ఈ డ్వాక్రా సంఘాలన్ని మూత పడతాయని, భవిష్యత్తులో వీరు ఎటువంటి సహాయం అదించరని విస్తృ త ప్రచారం చేశారు. మహిళలలో అలజడి సృష్టించారు. దీని ద్వారా రాజకీయ లబ్ది పొందాలని చూశారు. టి.పి.పి హయాంలో డ్వాక్రా సంఘాల పనితీరు చూస్తే, ఈ డ్వాక్రా గ్రూపుల మహిళలచే, కేవలం వారి పార్టీ జండాలను మోయించి, వారి మీటింగ్స్‌ని విజయవంతం చేసుకోడానికే వాడుకొన్నారు. ఎవరికి ఋణ సదుపాయం కల్పించిన పాపాన పోలేదని గుర్తు చేస్తున్నాను. ఆనాడు, ఆ సంఘాల వారు ఆత్మగౌరవాన్ని చంపుకొని, తెలుగుదేశం నాయకులు ఋణ సదుపాయం కల్పిస్తారన్న నమ్మకంతో, అర్థాకలితో, బిడ్డని చంకనెత్తుకొని, ఆ తెలుగుదేశం వారు ఏర్పాటు చేసిన సభలకు వెళ్లి, వాటిని విజయవంతం చేశారు. అంత చేసినా, ఆ పార్టీ నాయకులు ఋణాలు ఇప్పించకుండా మొండి చేయి చూపించారు. ఇలా నిర్జీవం చేసిన పరిస్థితులు కోకొల్లలు అని తెలియజేస్తున్నాను. డ్వాక్రా మహిళలు, తెలుగుదేశం పార్టీ మీటింగ్స్‌కి రాకపోతే ఋణాలు మంజూరు చేయించమని చెప్పి, వారిని భయభ్రాంతులను చేసి, మీటింగ్స్‌ని సక్సెస్ చేసుకొన్నారు. గత ప్రభుత్వ హయాంలో, ఎప్పుడు చూసినా మహిళలు ఆఫీసు చుట్టూ, బ్యాంకుల చుట్టూ తిరిగే వారు. వారికి ఋణ సదుపాయం కల్పించాలన్న ఆలోచన కూడా ఆ ప్రభుత్వానికి లేకుండా పోయింది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల లోపే, దాదాపు రూ.1100 కోట్లను డ్వాక్రా సంఘాలకు ఇప్పించడం జరిగింది. అది చరిత్రలో రికార్డుగా తెలియజేస్తున్నాను. మండలానికి కోటి రూపాయలచొప్పున 'డ్వాక్రా సంఘాలకు' ఋణాలు ఇవ్వాలని మన గౌరవ ముఖ్యమంత్రి గారు నిర్ణయించడం, ఈ ప్రభుత్వంకి మహిళపట్ల ఉన్న చిత్తశుద్ధిని నిదర్శనమని తెలియజేస్తున్నాను. స్త్రీలు ఆర్థిక ప్రగతి ద్వారా, సామాజిక రక్షణ, సమానత్వం సాధించగలరన్న సిద్ధాంతపరమైన విధానాలతో, స్త్రీలను జన జీవన స్రవంతిలో తీసుకురావడం ద్వారా, ఆర్థికాభివృద్ధి సాధించడానికి గాను, స్త్రీ స్వయం శక్తి ఉద్యమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభిస్తోందని ఆనాటి ముఖ్యమంత్రి గారు ప్రగల్భాలు పలికిన సందర్భాలు ఉన్నాయి. స్త్రీల శ్వయంశక్తి ఏమో కానీ, తెలుగుదేశం శక్తిగా ఆనాడు పెంచుకోగలిగారు. వారు మహిళల కోసం, మహిళాభ్యుదయం కోసం కట్టుబడి ఉన్నామని ప్రచారం చేసుకొన్నారే తప్ప, ఏఒక్క కార్యక్రమం కూడా మహిళలకు ఉపయోగపడేట్లు చేపట్టకపోవడం దురదృష్టకరమైన విషయం. ప్రచారాని మాత్రం కోట్లాది రూపాయలను వెచ్చించారు. ఏకంగా 'మహిళా జన్మభూమి' నే నిర్వహించారు. ఆ జన్మ భూమి కార్యక్రమంలొ 15 అంశాలు చెప్పడం జరిగింది. ఒక లక్షా 50 వేల మందికి వితంతు, వృద్ధాప్యపు పెన్షన్స్ ఇస్తామని అన్నారు. 7లక్షల మంది మహిళలతో 48వేల పొదుపు సంఘాలను, మూడు లక్షల మహిళలలతో 19482 డ్వాక్రా బృందాలను ఏ ర్పాటుచేసి, 50కోట్ల రూపాయలు మ్యాచింగ్ గ్రాంటుగా మంజూరు చేస్తామని చెప్పారు. కానీ ఇవ్వలేదు. మహిళా బ్యాంకులను ఏర్పాటు చేస్తామని అన్నారు. దానికి అవకాశం ఇవ్వలేదు. 55వేల మంది బాలికలకు ఆడపిల్లల సంరక్షణ పథకం, మళ్లీ బడికి అనే పథకానికి, రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేసి రూ.25కోట్లు కేటాయిస్తామని చెప్పారు. అదీ చేయలేదు. 25వేల కొత్త అంగన్‌వాడీ కేంద్రాలను, తల్లుల కమిటీలను ఏర్పాచేస్తామని అన్నారు. నాలుగు లక్షల ఇళ్లు కట్టడం, రేషన్ షాపులను అప్పగిస్తామని అన్నారు. గ్రామ స్థాయిలో మహిళలకు వైద్య శిబిరాలు కల్పిస్తామని అన్నారు. మహిళా స్వయం సహాయక బృ ందాలకు ప్రాధాన్యతపైన సామాజిక పనులు అప్పగిస్తామని చెప్పారు. ఏ కార్యక్రమాలు ఇవ్వలేదని తెలియజేస్తున్నాను.

ఆపద్బంధు, ఇతర జాతీయ బ్యాంకుల క్రింద అర్హులైన మహిళలకు ఆర్థిక సహాయం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా కేవలం కొంత మందికి మాత్రమే ప్రయోజనం కలిగేట్లు చేశారు. అవసరమైన మహిళలకు న్యాయ సహాయం చేయడానికి గాను న్యాయ సలహా కేంద్రాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. కానీ, ఎక్కడా ఏర్పాటు చేసిన పాపాన పోలేదని తెలియజేస్తున్నాను. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఎంత వరకు వారు నెరవేర్చారో ఆలోచన చేయాల్సి ఉందని తెలియజేస్తున్నాను. ఎన్నికల కంటే ముందు, ఆ ప్రభుత్వం, కొత్త కొత్త పేర్లతో, కొత్త కొత్త పథకాలు తీసుకురావడం జరిగింది. ఆ పథకాలకు అయ్యే ఖర్చు కంటే, ప్రచారానికే ఎక్కువగా ఖర్చు చేయడం జరిగింది. మళ్లీ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే, మా నిరుపేద జీవితాల్లో కొత్త ఆశలు చిగురిస్తాయని అనుకొనేలా వారు, జనాల్లో ఒక భ్రాంతిని కల్గించారు. 'వెలుగు, ముందడుగు, రోష్నీ, దీపం, కోటి వరాలు, దుకాన్ ఔర్ మకాన్ ' వంటి అనేక పథకాలను వారు ప్రవేశపెట్టారు. కానీ, గ్రామీణ ప్రాంత ప్రజల జీవితాల్లో వెలుగు నింపలేకపోయారు. బలహీన, బడుగు వర్గాల వారికి ఒక్కడుగు ముందుకు వేయలేకపోయారు. ఆదరణ కరువైంది.
మ. 12.10

ఒక్క మైనారిటీ సోదరుని ఇంట్లో కూడా రోష్నీ చూడలేదు. ఒకరి ఇంట్లో కూడా దుకాన్ లేదు మకాన్ లేదు. అదే విధంగా వీరు డ్వాక్రా గ్రూపులను మేమే స్థాపించాము మేము ఉద్ధరించాము అనే రీతిలో చెబుతున్నారు తప్ప వాటిని ఎవరు స్థాపించారో తెలుసుకోవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. అదే విధంగా ఈ గ్రూపులకు దాదాపు రూ. 20 వేలు మ్యాచింగ్ గ్రాంటు ఇస్తామని వారు ఆ నాడు చెప్పారు. ఒక్క గ్రూపుకు కూడా ఈ రూ. 20 వేల మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వలేదని తెలియ జేస్తున్నాను. మరి ఈ డ్వాక్రా ఉత్పత్తులను ప్రజలకు మార్కెట్ చేస్తామని వారు ఆనాడు హామీ ఇచ్చారు. ఈ కామర్స్ ద్వారా డ్వాక్రా బజారులో విప్లవాత్మమైందని ఆ నాడు ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు అన్నారు. అంటే డ్వాక్రా బజారులో అమ్మే వస్తువుల జాబితాలను ఇంటర్‌నెట్‌లో పెట్టి ఈ కామర్స్‌తో మహిళలను ఉద్ధరిస్తామని అన్నారు. ఒకసారి ఆలోచిస్తే డ్వాక్రా ఉత్పత్తులంటే ఏమిటి? విస్తరాకులు, పచ్చళ్లు, ఉలెన్ టాయిస్, స్వెట్టర్స్, టి.వి. కవర్స్, మాట్స్, మసాలా పౌడర్స్, బ్యాట్స్, అద్దాల చీరెలు, బేకరీ ఐటెమ్స్, సోప్ మేకింగ్, ప్రింటింగ్ ఈ అన్నీ వారి ఉత్పత్తులు. వీటన్నింటినీ కూడా ఇంటర్నెట్‌లో పెట్టి డ్వాక్రా ఉత్పత్తులను అమ్మి చాలా లాభం చేస్తామని వారు ఆ నాడు మహిళలకు ఒక భ్రమ కల్పించారు. ఇది సాధ్యమా? అసాధ్యమైన ఈ కార్యక్రమాన్ని కూడా వారు సాధ్యం అయినట్లుగా నమ్మించి మోసం చేయడం జరిగింది. ఒక పూటకు కూడా సరిగా భోజనం చేయలేని ఆర్థిక పరమైన ఇబ్బందులలో ఉన్న గ్రామీణ ప్రాంతాల మహిళల ఆర్థిక పరిస్థితి తెలిసి కూడా టిడిపి వారు ఆ విధంగా ఒక సంచలనాన్ని సృష్టిస్తున్నారు. ఆ విధమైన సంచలనం సృష్టించిన ఘనత కేవలం వారికే దక్కిందని ఈ సందర్భంగా నేను తెలియజెస్తున్నాను. డ్వాక్రా గ్రూపులకు స్వయం సహాయక సంఘాలు స్థాపించారు. ఆ నాడు 1983-84 వ సంవత్సరంలో కాంగ్రెసు పార్టీ కేంద్రంలో ఉండగా ప్రధానమంత్రిగా ఉన్న శ్రీ పి.వి. నరసింహా రావు గారు ఈ డ్వాక్రా సంఘాల ప్రక్రియ ప్రారంభించిన విషయం వారికి తెలిసి కూడా మేమే సాధించాం , మేము ఉద్ధరించాము అనే రీతిలో ప్రవర్తిస్తున్నారు. ఆ నాడు కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఈ డ్వాక్రాగ్రూపులు ఏర్పాటు చేయడం జరిగిందని సభ దృష్టికి తెస్తున్నాను.

అదే విధంగా 1999-2000 సంవత్సరంలో ఎజిఆర్‌పై లో వాటిని కలపడం జరిగింది. ఈ నాడు డ్వాక్రా సంఘాలకు ప్రభుత్వం తరఫున మూడు రాయితీలు వస్తున్నాయి. పావలా వడ్డీకి రుణ సదుపాయం జి.ఓ.ఎమ్.ఎస్ . నెం . 217 బ్యాంకు రుణాలపై స్టాంప్ డ్యూటీ రద్దు, జి.ఓ.ఎమ్.ఎస్.నెం . 398 అదే విధంగా అమ్మకం పన్ను రాయితీ, జి.ఓ.ఎమ్.ఎస్. నెం . 1037 . ఈ మూడు జి.ఓలు కూడా ఆ నాడు కాంగ్రెస్ పార్టీ కల్పించిందని ఈ నాడు నేను గర్వంగా తెలియజేస్తున్నాను. ఈ రోజు పెద్ద ఎత్తున ఈ చేపట్టబోతున్న బ్యాంక్ లింకేజ్ పథకం 1992-93 సంవత్సరంలో కాంగ్రెసు పార్టీ ప్రారంభించింది అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

నేడు స్వయం సహాయక సంఘాలకు మరి మహిళలలో ఆత్మ విశ్వాసాన్ని కల్పించి, మా కాళ్లపై మేము నిలబడగలమనే నమ్మకాన్ని , స్ఫూర్తిని ఇచ్చింది ఈ కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే అని నేను తెలియజేస్తున్నాను. గతంలో 13 శాతం నుంచి 18 శాతం వరకూ బ్యాంకులు ఈ రోజు డ్వాక్రా సంఘాలకు రుణాలుగా అందించడం జరిగింది. ఆ విషయమై ఈ నాడు కాంగ్రెసు పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రి గారు డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ప్రత్యేక చొరవ తీసుకుని బ్యాంకర్స్‌తో మాట్లాడటం జరిగింది. ఆంధ్రా బ్యాంక్, స్టేట్ బ్యాంక్‌లతో మాట్లాడారు. రుణం మొత్తంతో నిమిత్తం లేకుండా 8 శాతం వడ్డీకే రుణ సదుపాయం కల్పించడం జరిగింది. అదే విధంగా ఎస్‌బిఐ రూ. 2 లక్షల వరకూ 8.75 శాతం, ఆ పైన 9.05 శాతం వడ్డీ రుణ సదుపాయం కల్పిస్తుంది. సిండికేట్ బ్యాంక్ 10.5 శాతం , రాయలసీమ, అనంత, గోదావరి గ్రామీణ బ్యాంకులు 10 శాతం రుణ సదుపాయాలు కల్పించడం జరుగుతోంది. ఆయా బ్యాంకులలో జూలై 1 వ తేదీ 2004 సంవత్సరం తర్వాత రుణాలు పొందిన స్వయం సహాయక సంఘాలకు కేవలం 3 శాతం అంటే పావలా వడ్డీ రుణ సదుపాయం ఇప్పించడం జరుగుతోంది. మిగతా వడ్డీ 6 నుంచి 8 శాతం వరకూ అది ప్రభుత్వం ఆయా బ్యాంకులకు నేరుగా సబ్సిడీ కింద చెల్లిస్తున్నది. ఈ రాష్ట్రంలో 5,43,538 డ్వాక్రా గ్రూపులకు , 70,31,415 మంది సభ్యులు ఈ ఏడాది జనవరి వరకూ 7 నెలల కాంగ్రెసు పార్టీ పాలనలో రూ 2,16,517 ఖర్చు పెట్టారు. అదే విధంగా రూ. 858 కోట్లు 18,42 వేల రుణాలకు ఎస్‌హెచ్‌బి బ్యాంక్ లింకేజ్ కింద రుణాలు ఇప్పించడం జరిగింది. ఈ బ్యాంకు లింకేజ్ స్కీమ్‌ను అప్పుడు కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలో ఉండగా ప్రారంభించడం జరిగింది. అప్పుడు ఎస్‌బిఐ , వైశ్యా, అనంత గ్రామీణ మరి 8 సంఘాలకు రుణాలు ఇవ్వడం ద్వారా ఉన్న ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని తెలియజేస్తున్నాను. అన్ని జాతీయ , కోపరేటివ్ బ్యాంకులు కూడా దీనిలో పాలు పంచుకొని ప్రతి మహిళకూ రుణ సదుపాయం కల్పించే విధంగా ఈ నాడు ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. గత ప్రభుత్వం చేయనటువంటి వాటిని, అదే విధంగా చేసిన వాటిని కూడా గోరంతలు కొండంతలుగా చేసి ప్రచారం కొరకు రూ. కోట్లు ఖర్చు పెట్టింది.

పని చేసే ప్రభుత్వానికి ప్రచారం అవసరం లేదనేదే ఈ నాడు కాంగ్రెసు పార్టీ ప్రచార సిద్ధాంతం, విధానం, ఉద్దేశ్యం, నమ్మకం అని కూడా నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. రూ. 46 వేల కోట్ల నిధులతో తలపెట్టిన జల యజ్ఞానికి కూడా ప్రచారం లేదు. రాష్ట్ర చరిత్రలో సర్ ఆర్థర్ కాటన్ తర్వాత సేద్యపు నీటి కల్పన కోసం నిరంతరం కృషి చేసిన వారు ఎవరంటే కేవలం మన ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిగారే అనేది అందరూ ఒప్పుకొనే సత్యమని నేను ఈ సందర్భంగా తెలియజెస్తున్నాను. మంచిని స్వాగతించాలి. చెడును విమర్శించాలి. అలాంటి ప్రభుత్వాన్ని ఎవరయినా స్వాగతిస్తారు.
తప్పును సరిచేసుకోవడానికి మా ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. కానీ తెలుగు దేశం వారు విమర్శల కోసమే విమర్శలు చేస్తారు తప్ప వారికీ తెలుసు ఇవి ఎంతవరకూ సమంజసమో . ఇంతటి గొప్ప పని ఇంక ఎవరి వల్లా సాధ్యం కాదని కూడా వారికి తెలుసు. మరి ఇప్పుడు డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి ఆధ్వర్యంలో ఈ ప్రభుత్వం ఈ ప్రాజెక్టులను కనుక నిర్మించింది అంటే ఇక టిడిపి వారికి రాష్ట్రంలో, వారి పని అధోగతే . ఇక వారికి తిరిగి ప్రభుత్వంలోకి వచ్చే అవకాశం ఉండదు. ఈ విధంగా ప్రతి విషయాన్ని వారు రాజకీయం చేస్తూ , ఇక్కడ సమయాన్ని వృథా చేయడం జరుగుతోంది.

అందువనల్ల రాజీవ్ పల్లెబాట సందర్భంగా ముఖ్యమంత్రి గారు మా నియోజక వర్గానికి రావడం జరిగింది. వారు ఎప్పుడూ కూడా ఏదైనా గ్రామానికి వెళ్లినపుడు, వారు వస్తూనే మైకును అక్కడ ఉన్న మహిళ చేతికి ఇచ్చి అక్కడ ఉన్నటువంటి సమస్యలను చెప్పమని అంటారు. ఆ విధంగా మా సూరారం మండలం లోని సిరిపురం గ్రామంలో ఒక మహిళకు ముఖ్యమంత్రి గారు మైకును ఇచ్చారు. మేము ఏమి చెబుతుందో, ఏ విమర్శ చేస్తుందో అని చాలా భయపడ్డాం . కానీ ఆమె మైకును అందుకుని ' మీరు అన్న మాట నిలబెట్టుకున్నారు. మహిళలకు కేవలం పావలా వడ్డీకి రుణ సదుపాయం ఇస్తామన్నారు. అలాగే మీ మాటను నిలబెట్టుకున్నారు. మేము చాలా సంతోషిస్తున్నాం, మీరు చేసిన ఈ పనిని స్వాగతిస్తున్నామని

' ఆమె అంది. నిజంగా మేము ఆమె మాటలు విని చాలా ఆశ్చర్యపోయాం . ఆ చెప్పిన మహిళ టిడిపికి సంబంధించిన మహిళా అధ్యక్షురాలు. వారు కూడా ఈ పావలా వడ్డీని సమర్థించారు అంటే మీ నాయకులు ఏదో విమర్శించడమే పద్ధతిగా పెట్టుకోవడం మంచి పద్ధతి కాదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

మహిళా సాధికారికత కోసం వచ్చే రెండు ఏళ్లలో అన్ని డిపిఎల్ కుటుంబాలకు స్వయం సహాయక గ్రూపులలో చేర్పించాలని, వారందరికీ రుణ సదుపాయాలు కల్పించాలన్న దృఢ సంకల్పంతో, విశ్వాసంతో ఈ ప్రభుత్వం ఉంది. డ్వాక్రా మహిళ చేసినటువంటి ఉత్పత్తులను కూడా మార్కెటులో సులభంగా అమ్ముకోవడానికి అన్ని జిల్లా కేంద్రాలలో సెంటర్స్‌ను, మేళాలను ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. దీని వల్ల మహిళలకు చాలా లాభం వస్తుందని తెలియజేస్తున్నాను. కూరగాయల ఉత్పత్తులు, పూల పెంపకం, ఆహార పంటలు, కోళ్ల పెంపకం, గొర్రెల పెంపకం, పందుల పెంపకం, పాల ఉత్పత్తి, డైరీ వంటి దాదాపు 450 కార్యక్రమాల ద్వారా ఎస్‌హెచ్ జి లలో లబ్ధి పొందుతున్నారు. ఇప్పటి వరకూ 51 శాతం డ్వాక్రా గ్రూపులకు మాత్రమే బ్యాంకు లింగేజ్ ద్వారా రుణాలు ఇప్పించడం జరిగింది. వచ్చే రెండు నెలలలో అన్ని గ్రూపులకూ రుణాలు ఇప్పించాలన్న దృఢ సంకల్పంతో ఈ ప్రభుత్వం ఉంది. వీటన్నింటికీ వీలైనంత తొందరలో రుణ సదుపాయం కల్పించాలని మీ ద్వారా మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.
మ.12.20

డ్వాక్రా గ్రూపులు అంటే టిడిపి వారి సొంతం అన్నట్లుగా వారు భావించారు. కొందరిని కొన్నిసార్లు మోసం చేయవచ్చు అందర్ని అన్నిసార్లు మోసం చేయలేరని చెప్పి టిడిపి వారు తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా వున్నది. మొన్నటి ఎన్నికల్లో మహిళా శక్తి ఏమిటో చవిచూసినటువంటి టిడిపి ఇంకా ఆ షాక్ నుంచి తేరుకోలేదు అనుకుంటా, అందుకని ఏదేదో మాట్లాడతావున్నారు. నిన్న మహిళాదినోత్సవం సందర్భంగా మనం చూడడం జరిగింది. ఇంతకుముందు ఎన్నోసార్లు కూడా మేము ఈసభలో మహిళాసాధికారిత గురించి మాట్లాడడం జరిగింది. మహిళల ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలనే ఆలోచనతోనే మాట్లాడడం జరిగింది. అప్పుడు మేము మాట్లాడిన మాటలకు కనీసం కొంచెము అప్పుడు ఉన్న టిడిపి ప్రభుత్వం నుంచి రెస్పాన్సు రాలేదు. మహిళలు పడుతున్నటువంటి ఇక్కట్లు గురించి చెప్పాను. వారి సమస్యలను పరిష్కరించాలని ఆలోచన అప్పటి ప్రభుత్వానికి లేకపోయింది. ఎన్నిసార్లు చెప్పినా వాళ్లు ప్రచారానికి ఎక్కువ విలువ ఇచ్చి సమస్యలు పరిష్కరించాలని ఆలోచనతో పనిచేయలేదు. నిన్న జరిగిన మహిళాదినోత్సవానికి ఒక ప్రత్యేకత వుంది. ముఖ్యమంత్రిగారు నిన్న కొన్ని హామీలను మహిళలకు ఇవ్వడం జరిగింది. మహిళలు అందరు కూడా చాలా సంతోషంగా ఆనందగా వున్నారు. మహిళలు అందరి తరుపున గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఇంతకుముందు ఆడపిల్ల జన్మిస్తే వారికి 5 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతోంది. అవి అన్నీ కరెక్టుగా ఆ పాలసీ ఇంప్లిమెంటు కాలేదు. కాని నిన్న ముఖ్యమంత్రిగారు హామీ ఇవ్వడం జరిగింది. ఎవరైనా ఒక ఆడపిల్లతో ఆపరేషన్ చేయించుకొన్నట్లైతే వివాహ సమయానికి లక్ష రూపాయలు ఇస్తామని అనడంతో ఆడపిల్ల కన్న మహిళలు అందరు కూడా నిజంగా వారి పెండ్లి భారంగా భావించేటటువంటి తల్లిదండ్రులకు చాలా ఆనందగా వున్నది. అదే విధంగా శిశు విద్యను ఎంకరేజ్ చేసే విధంగా 9,10,11,12 సంవత్సరాల వారికి 1200 రూపాయలు స్కాలర్‌షిప్ ఇవ్వడం జరుగుతావున్నది. ఒక్క ఆడపిల్ల ఉన్న తల్లిదండ్రులు చనిపోతే వారికి 50 వేల రూపాయలు ఇస్తామని చెప్పడం కూడా జరిగింది. ఇది చరిత్రలో లేనటువంటి విషయంగా నేను భావిస్తున్నాను. ఆడపిల్ల కన్న తల్లిదండ్రులకు ఉన్న ఇబ్బందులను తెలుసుకొని ముఖ్యమంత్రిగారు ఇటువంటి కార్యక్రమం చేపట్టడం నిజంగా చాలా సంతోషించతగ్గ విషయంగా నేను తెలియచేస్తున్నాను. ఇద్దరు ఆడపిల్లలు ఉన్నట్లైతే వారి పెండ్లి సమయానికి 30 వేల రూపాయలు ఇస్తామని చెప్పి నిన్న ప్రకటించడం జరిగింది. మహిళలు ఆర్థికంగా ఎదగాలన్న ఆలోచనతోనే రాజీవ్‌యువశక్తి పథకంలో కూడా మహిళలకు 80 శాతం కేటాయించడం నిజంగా కూడా చాలా సంతోషించ తగ్గ విషయంగా నేను తెలియచేస్తున్నాను. ప్రతి గ్రామీణ మహిళ తన ఆర్థిక పరిస్థితులను మెరుగయ్యే విధంగా ఒక బర్రో లేకుంటే ఒక గొర్రో ఇవ్వాలని ఉద్దేశ్యం ముఖ్యమంత్రిగారు నిర్ణయించడం నిజంగా మహిళలో ఆత్మవిశ్వాసాన్ని

సెంపొందించారని తెలియచేస్తున్నాను. మహిళలకు పావలా వడ్డీ రుణ సదుపాయం కల్పించడం జరుగుతోంది. నిజంగా కూడా చాలా సంతోషించ విషయంగా భావిస్తున్నాను. ఇందిరా క్రాంతి పథం ఇంకా మేలైన రీతిలో ఇంకా ఎక్కువమంది మహిళలకు ఉపయోగపడే విధంగా ఈకార్యక్రమాలను చేపట్టాలని చెప్పి మీ ద్వారా మంత్రిగారికి తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి.నరేంద్రకుమార్ (పొన్నూరు): అధ్యక్షా, ఇందిరా క్రాంతి పథకం గురించి చర్చ జరుగుతావున్నది. ఇందిరా క్రాంతిపథం, పథకమో, పథమో మాకు తెలియదు. కాని మినిష్టర్‌గారి నోట్‌లో పథం అని వుంది. పథకం అని లేదు. అందుకని అడుగుతావున్నా మంత్రిగారియొక్క ఇందిరా క్రాంతి పథం దానికి సంబంధించి చర్చించి సందర్భంలో వారి ఇచ్చిన నోటు కూడా చూశాను. దీనిలో ఎట్లా వుంది అంటే దీనిని చూస్తే ఒకటి,రెండు అంశాలు తప్పితే దీనిలో కొత్తగా ఈ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు ఏమి లేవు. ఈ ప్రభుత్వం ఏర్పడిన 9 నెలల కాలంలో......................................................

శ్రీ డి.శ్రీనివాస్: అధ్యక్షా, వారు నోటీస్ మీద సంతకం పెట్టి వుంటే వారికి తెలిసేది. This issue pertains to Pavala Vaddi ఇందిరా క్రాంతి పథం ద్వారా పావలా వడ్డీకే రుణాలు ఇచ్చే దానిపైనే చర్చ అది.

శ్రీ పి. కేశవ్: అధ్యక్షా, మంత్రిగారు చాలా అగ్రిసివ్‌గా చెబుతున్నారు. నోటీసుకి సంతకం పెట్టి వుంటే తెలిసేది అన్నారు. .Most urfortunate thing అదే రోజు మేము కూడా నోటీసు ఇచ్చాము, నరేంద్రకుమార్ One of the signatories అది లిస్టు కాలేదని స్పీకర్‌గారి దృష్టికి తీసుకొనివస్తే లేదు సప్లమెంటరీ లిస్టు నా దగ్గర వున్నది I will allow you to talk స్పీకర్‌గారు చెప్పారు అది మంత్రిగారికి తెలియచేస్తే బెటర్.

శ్రీ డి.శ్రీనివాస్: అధ్యక్షా, నేను నరేంద్రకుమార్‌గారు మాట్లాడితే అడ్డుపడడం లేదు. వారు మాట్లాడేదానికి ఏమి అడిగినా అడగండి, నా దగ్గర సమాచారం వుంటే చెబుతాను నాకు ఏమి అభ్యంతరం లేదు. ఈ రోజు 304కు సంబంధించిన అంశం పావలా వడ్డీకి సంబంధించినది. మీరు సంతకం పెడితే తెలిసేది Please hear మీరు అరుపులు ఒక్కటే నేర్చినారు బాధ్యతగల మెంబర్సు ఇది కాదు చేసేది. అరుపులు ఒక్కటే నేర్చారు అంతే మీరు మాట్లాడేది చక్కగా మాట్లాడుకోకుండా మంత్రిగారు ఈ రెండు అంశాలపైన చెబుతున్నారు, మాకు అయితే అర్థం కాలేదు, పథమా, పథకమా ఏమిటండి అదీ Is it the way the respectable Members behave మీరు సమస్య ఏది ఉన్నదో దానికి అదనంగా మీరు అడిగితే అడగండి, నాకు అయితే అభ్యంతరం లేదు. నా దగ్గర సమాచారం వుంటే చెబుతాను , Please confine to the subject. That is all నేను ఎవర్ని మాట్లాడవద్దు అనలేదే.?

శ్రీ డి.నరేంద్రకుమార్: అధ్యక్షా, మంత్రిగారిని ఒకసారి రిక్వెస్టుచేసేది ఏమంటే వారు ఇచ్చిన నోట్‌లో కేవలం పావలా వడ్డీ గురించి వారు ఇచ్చి వుంటే దాని మీదే మాట్లాడే వాడిని. అలాగే ఇంతకుముందు మాట్లాడిన గౌరవ సభ్యురాలు ఏవో విషయాలు చెప్పారు. ఈ రాష్ట్రంలో సర్ ఆర్థర్‌కాటన్ తరువాత అపర భగీరథుడు రాజశేఖరరెడ్డిగారు అని చెప్పారు. వాటి జోలికి పోను.

(అంతరాయం)

అవునో కాదో కాలమే నిర్ణయిస్తుంది. మనం ఎందుకు అప్పుడే తొందరపడడం ఇంకా చాలా సమయం వున్నది. ఇంకా 4 సంవత్సరాల 3 నెలల కాలం వున్నది. అప్పుడు చూద్దాం , మంత్రిగారు దాని ఒక్క దానికే పరిమితమై వారియొక్క సమాధానం ఇచ్చివుంటే పావలా వడ్డీ మీదనే నేను మాట్లాడేవాడిని, మంత్రిగారి యొక్క సమాధానంలో ఇందిరా క్రాంతి పథం పేరు పెట్టిన కార్యక్రమం క్రింద వారు నోట్‌లో చెప్పారు. డ్వాక్రా, వెలుగు కార్యక్రమాలు రాష్ట్రంలో అమలు చేస్తున్నారో వాటిని ఒక సమగ్రమైన పథకం క్రింద ఇందిరా క్రాంతి పథం చెప్పి మేము కార్యక్రమం తీసుకున్నాము చెప్పి చెప్పారు. పావలా వడ్డీ అన్నప్పుడు అసలు ఇందిరా క్రాంతి పథం లేదు, పావలా వడ్డీ అని చెబితే మీరు దాని వరకే పరిమితం కావాలంటే ఎట్లా? అసలు ఇందిరా క్రాంతి పథం

దానిలో one of component ఇందిరా కాబట్టి ఏమంటే గౌరవ మంత్రిగారు ఇచ్చిన సమాధానం ఏమిటి, వారికి అర్థం కాకపోతే నేను ఏమి చేయలేను.

మ.12.30

సభకు సమర్పించిన నోట్‌లో రెం డు, మూడు అంశాలకు మించి క్రొత్త పథకాలు, క్రొత్త కార్యక్రమాలు ఏమీలేవు. ఇంగ్లీష్‌లో ఒక సామెత ఉన్నది, 'Old wine in new bottle.' అన్నీ పాత కార్యక్రమాలే. తెలుగులో మరీ మొరటుగా ఉంటుంది, అందుకని తెలుగులో చెప్పలేదు.

గతంలో తెలుగుదేశంపార్టీ అధికారంలో ఉన్నప్పుడు తీసుకున్న కార్యక్రమాలు ఏవైతే ఉన్నాయో వాటిని ఒక గొడుగుక్రిందకు తీసుకువచ్చి, దానికి 'ఇందిరాక్రాంతి పథం' అని పేరుపెట్టి నూతన కార్యక్రమం తీసుకువస్తున్నామని చెప్పటం ఎంతవరకు సహేతుకం? ఇది ఎంతో సత్యదూరం. ఈ రాష్ట్రంలో ఎప్పటినుండో డ్వాక్రా కార్యక్రమాలు అమలుచేయబడుతున్నాయి. నారా చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్న గత ప్రభుత్వకాలంలో ఈ రాష్ట్రంలో ఉన్న బీదప్రజలను, below the poverty line ఉన్నవారిని, కులమతాలకు అతీతంగా బీదవర్గాలవారందరినీ సామాజికంగా, ఆర్థికంగా ముందుకుతీసుకెళ్లాలనే ఒక సమున్నతమైన లక్ష్యంతో ' వెలుగు' కార్యక్రమాన్ని గత ప్రభుత్వం తీసుకున్న మాట వాస్తవం కాదా? ఆనాడు ఈ రాష్ట్రంలో ఉన్న బీదవారి కోసం రాష్ట్రవ్యాప్తంగా వెనుకబడిన మండలాలు ఏవైతే ఉన్నాయో వాటిని ఐడెంటిఫైచేసి ఆయా మండలాలలో నిరుపేదలు ఎవరైతే ఉన్నారో వారిని ఆర్థికంగా ముందుకుతీసుకెళ్లాలని, వారికి కూడా సమాజంలో ఒక స్థానాన్ని కల్పించాలనే ఉద్దేశ్యంతో వెలుగు కార్యక్రమాన్ని గత ప్రభుత్వం చంద్రబాబునాయుడుగారి ఆధ్వర్యంలో అమలుచేయటం జరిగింది. రూ.3,600 కోట్లతో ఆ పథకాన్ని రూపొందించిన మాట వాస్తవమా, కాదా? గతంలో ఎన్నో కార్యక్రమాలు ఉన్నాయి. ఒక్కో వర్గానికి ఒక్కో ప్రత్యేక కార్యక్రమం తీసుకునేవారు. ఎస్.సి.లకు ఒక ప్రత్యేకమైన కార్యక్రమం, ఎస్.టి.లకు ఒక ప్రత్యేకమైన కార్యక్రమం, మైనారిటీలకు ఒక ప్రత్యేకమైన కార్యక్రమాలద్వారా పథకాలు తీసుకోవటం ఈ రాష్ట్ర చరిత్రలో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఎన్ని ఉన్నాయి? అన్ని కులాలకు సంబంధించి, అన్ని వర్గాలకు సంబంధించి అమలుచేసిన కార్యక్రమాలు రాష్ట్ర చరిత్రలోగాని, దేశ చరిత్రలోగాని ఏదైనా ఉందంటే అది వెలుగు కార్యక్రమమం కాదా అని అడుగుతున్నాను. అటువంటి మహత్తరమైన కార్యక్రమాన్ని ఆనాడు అమలుచేయటం జరిగింది. ఈనాడు మీరు ఏమిచేస్తున్నారు? వెలుగు మరియు డ్వాక్రాలను ఒకే గొడుగుక్రిందకు తీసుకువచ్చామని మంత్రిగారు చెబుతున్నారు. డి.ఆర్.డి.ఎ.కు ఒక పి.డి., వెలుగుకు మరొక పి.డి. గతంలో ఉండేవారు. దీనివల్ల కొన్ని సమస్యలు వస్తున్నాయి. ప్రభుత్వం బీదవర్గాలవారికోసం తీసుకునే కార్యక్రమాలలో కొంత గందరగోళం వస్తోంది. సక్రమంగా ఒక కార్యక్రమం రూపొందించి అమలుచేసే పరిస్థితి లేదనే ఉద్దేశ్యంతో గత ప్రభుత్వ హయాంలోనే జిల్లాస్థాయిలో ఒకే పి.డి. క్రిందకు డ్వాక్రా మరియు వెలుగు కార్యక్రమాలు తీసుకువచ్చిన మాట వాస్తవం కాదా? ఈరోజు మీరు ఏదో క్రొత్తగా ఒక గొడుగుక్రిందకు తీసుకువచ్చామని చెబుతున్నారు. దానికి మీ నాయకురాలు ఇందిరాగాంధీగారి పేరు పెట్టుకుంటామని చెబితే ఇది సబబా? ప్రజలు మీకు అధికారం ఇచ్చారు, పేరు పెట్టుకునే అధికారం ఇచ్చారు. కాబట్టి దానిగురించి మాట్లాడము. అయితే మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే ఈ పథకాలను ఒకే గొడుగుక్రిందకు తీసుకువచ్చిన మాట గుర్తుంచుకోవాలని మంత్రిగారికి తెలియచేస్తున్నాను.

ఇందిరాక్రాంతి పథకంగురించి మంత్రిగారు ఇందాకే చెప్పారు. 3% వడ్డీకి ఋణాలు ఇస్తున్నామని, ఎస్.హెచ్.జి, బ్యాంక్ లింకేజ్ కార్యక్రమం ఒకేసారి చేస్తున్నట్లు చెప్పారు. జులై 1 నుండి మీరు ఇచ్చారు. గత సంవత్సరాల్లో ఎన్ని గ్రూప్స్‌కు లోన్స్ ఇచ్చారు, ఏవిధంగా ప్రతి సంవత్సరం వీలైనన్ని ఎక్కువ గ్రూప్స్‌కు ఋణాలు ఇచ్చేవిధంగా గత ప్రభుత్వం బ్యాంకుల సహకారం తీసుకున్నదనే వివరాలు కూడా చెప్పి ఉంటే తప్పనిసరిగా మీరు చేసిన కృషిని కూడా మేము అభినందించేవారము. ఈ రాష్ట్రంలో డ్వాక్రా గ్రూప్స్ పెట్టినప్పుడు చాలామంది బ్యాంకర్స్ ఎకౌంట్స్ ఓపెన్‌చేయటానికి కూడా ముందుకురాని పరిస్థితి ఉండేది. సహకారవ్యవస్థకు సంబంధించిన బ్యాంకులలో ఎకౌంట్స్ ఓపెన్ చేసుకున్న రోజులు ఉన్నాయి. కాలక్రమేణా ప్రభుత్వం ఇచ్చిన ప్రోత్సాహం, మహిళలు చొరవ తీసుకుని ముందుకురావటంవంటి చర్యలు బ్యాంకర్స్ దృక్పథంలో మార్పు తీసుకువచ్చింది.

ఎస్.హెచ్.జి బ్యాంకర్స్ లింకేజ్ అనే కార్యక్రమం గతంనుండి అమలుచేయబడుతున్న కార్యక్రమం అనేది వాస్తవం కాదా? ఎస్.హెచ్.జి బ్యాంకర్స్ లింకేజ్ అనే కార్యక్రమం ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తీసుకున్న కార్యక్రమం కాదు. ఇది నిరంతరం, ప్రతి సంవత్సరం జరిగే ప్రక్రియ. మొదటి సంవత్సరం 10 గ్రూప్‌లకు ఇస్తే రెండవ సంవత్సరం 20 గ్రూప్‌లకు, మూడవ సంవత్సరం 30 గ్రూప్‌లకు, ఆ తరువాత 40 గ్రూప్‌లకు ఇవ్వటం జరుగుతుంది. తెలుగుదేశంపార్టీ హయాంలో ఈ కార్యక్రమానికి ప్రాధాన్యత ఇచ్చి, లోకల్ గ్రూప్స్‌కు ప్రాధాన్యత ఇచ్చి ఋణాలు అందచేసిన విషయాన్ని గుర్తుచేసుకోవాలి. 3% వడ్డీకి ఇస్తున్నామని మంత్రిగారు చెబుతున్నారు.

నాకు బాగా గుర్తు ఉంది. రాజశేఖరరెడ్డిగారు పాదయాత్ర చేసేప్పుడు ఒక ముసలావిడతో మాట్లాడుతూ సంవత్సరం ఆగితే ఆమె సమస్యలన్నీ తీరిపోతాయని చెప్పారు. మీరు ఇస్తామన్న పావలా వడ్డీని మీ లెక్కల ప్రకారం చూసినట్లయితేనే 2,24,635 గ్రూప్స్‌కు రూ.917 కోట్ల ఋణాలను ఇచ్చామని చెబుతున్నారు. ఇవి ఈ సంవత్సరం క్రొత్తగా వచ్చిన గ్రూప్స్ కాదు. చాలా సంవత్సరాల క్రితంనుండే ఈ గ్రూప్స్ పనిచేస్తున్నాయి. బ్యాంక్స్‌తో ఫస్ట్, సెకండ్, థర్డ్ లింకేజ్ ఉన్నదనే విషయాన్ని ఒక్కసారి గౌరవసభ్యులందరికీ గుర్తుచేస్తున్నాము. మీరిచ్చే పావలా వడ్డీ జులై 1 నుండి అమలుచేస్తామని అంటున్నారు. దానివల్ల ఈనాడు రాష్ట్రంలో ఉన్న ఒక్క గ్రూప్‌కు అయినా ఒక్క సంవత్సరంవరకు దానియొక్క ఫలితం అందుతుందా? మీరు ఈనాడు ప్రవేశపెట్టిన ఈ పథకంయొక్క ఫలితం అందుతుంది. మీరు చెప్పిన కటాఫ్ డేట్ ప్రకాంం జులై 1 నుండి మీరు ఈ కార్యక్రమాన్ని అమలుచేస్తున్నామని చెబుతున్నారు. 2005 జులై 1 తరువాత వారికి దీనియొక్క లాభం అందుతుంది కాని ఈ సంవత్సరంలో అందదు. మీరు చెప్పే 2,24,635 గ్రూప్స్ మాత్రమే కాకుండా ఈ రాష్ట్రంలో మరొక 4,50,000 గ్రూప్స్ ఉన్నాయి. మిగిలిన గ్రూప్స్‌కు ఈ పథకం ఏవిధంగా ఉపయోగపడుతుందో తెలియదు. ఆ 2,24,365 గ్రూప్స్ మాత్రమేకాక సుమారు మరొక మూడు లక్షల గ్రూప్స్ ఈ రాష్ట్రంలో సమర్ధవంతంగా నడుస్తున్నాయి. ఈ పథకాన్ని జులై 1 నుండి అమలుచేయండి. జులై 1 తరువాత తీసుకున్న లోన్‌ను ఎవరైతే సక్రమంగా పే చేస్తారో ఆవిధంగాచేసే ప్రతి ఒక్క గ్రూప్‌కు దీనిద్వారా పావలా వడ్డీకి ఋణాలు ఇప్పించేట్లు చర్యలు తీసుకోవాలి.

రాష్ట్రంలో వెలుగు కార్యక్రమం అమలుచేయబడుతున్న మండలాల్లో చిన్న సమస్య కూడా ఉన్నది. పావలా వడ్డీ అనేది డి.ఆర్.డి.ఎ. క్రింద ఎస్.హెచ్.జి బ్యాంకర్స్ లింకేజ్ అనే కార్యక్రమంలో ఇస్తున్నారుగాని వెలుగు ప్రాజెక్ట్‌క్రింద ఏర్పాటుచేసుకునే గ్రూప్స్‌కు ఇవ్వటంలేదు. వెలుగు ప్రాజెక్ట్ క్రింద ఏర్పాటుచేసుకున్న గ్రూప్స్ వారివద్ద రూపాయికి పైబడిన వడ్డీని వసూలుచేస్తున్నారు. ఈ పావలా వడ్డీ ఏదైతే ప్రవేశపెట్టారో వెలుగు పథకం అమలుచేయబడుతున్న మండలాల్లో వెలుగుక్రింద పనిచేస్తున్న గ్రూప్స్‌కు కూడా వర్తించేట్లు చూడాలి.

మ.12.40

డ్వాక్రా గ్రూప్ మెంబర్స్‌కు ఏ విధంగా పావలా వడ్డీకే రుణాలిస్తున్నారో వెలుగు గ్రూప్ మెంబర్స్‌కు కూడా అదే విధంగా ఇచ్చేలా తగు ఆదేశాలివ్వాలని కోరుతున్నాను. ఎందుకంటే ఒకే గ్రామంలోని వివిధ గ్రూపుల మధ్య వివక్షత తలెత్తే ప్రమాదం వుంది కాబట్టి ఆ వివక్షత లేకుండా చూడాలని కోరుతున్నాను. అంతేకాకుండా ఈ రోజు మంత్రి గారు చెప్పారు . అదేవిధంగా అనేక మంది గౌ.సభ్యులు కూడా చెప్పారు. గతంలో దీపం పథకం సరిగా అమలు కాలేదని రకరకాలుగా చెప్పారు. మా ప్రభుత్వంలో డ్వాక్రా మహిళల కోసం దీపం పథకాన్ని అమలు చేయడం జరిగింది. మీరు ఈ దీపం పథకానికి మార్పులు చేయడం జరిగింది. మీరు మార్పులు చేసి అమలు చేస్తున్న ఈ పథకంలో నిరుపేదలకు అవకాశం ఇవ్వవద్దని మేము అనడం లేదు. గతంలో మహిళల కోసం ప్రత్యేకించి తీసుకున్న కార్యక్రమాలు ఏవైనా ఉంటే, వాటిని సక్రమంగా అమలు చేసి కొత్త కార్యక్రమాలు తీసుకుంటే బాగుంటుంది. కాని, గతంలో మేము అమలు చేసిన దీపం పథకానికి అనేక మార్పులు చేసి దానిని నిర్వీర్యం చేయడం సమంజసం కాదు. మీరు చేస్తున్న మార్పుల వల్ల గతంలో డ్వాక్రా మహిళలు ఎవరైతే గ్యాస్ కనెక్షన్ కోసం ఎదురుచూస్తున్నారో

వారికి సరైన న్యాయం జరిగే అవకాశం లేదు కాబట్టి ఈ దీపం పథకాన్ని గతంలో ఏ విధంగా స్వయం సహాయక గ్రూప్స్ అన్నిటికి ఏ విధంగా అమలు చేయడం జరిగిందో అదే పద్ధతిని కొనసాగించాలని దానితోబాటుగా మీరు అధనంగా మరొక కార్యక్రమం తీసుకుంటే మాకు అభ్యంతరం లేదు కాని అందులో నిరుపేదలకు ఎక్కువ అవకాశం కలిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఈ పావలా వడ్డీకార్యక్రమానికి ఇందిరా క్రాంతి పథం అని పేరు పెట్టారు.కాని ఈ పథకం యొక్క ఫలితాలు తక్షణమే కాకుండా సంవత్సరం తరువాత అందేలా చర్యలు తీసుకోవడం సమంజసం కాదు. ఎందుకంటే ఇంతకుముందు మీరు తీసుకున్న ఇందిర ప్రభ కార్యక్రమానికి తక్షణమే ఫలితాలు అందేలా చర్యలు తీసుకొని ఈ పథకానికి మాత్రం సంవత్సరం తరువా ఫలితాలు వచ్చేలా చేయడం కాకుండా తక్షణమే ఫలితాలు అందేలా ఆదేశాలివ్వాలని కోరుతున్నాను. మీరు అమలు చేస్తున్న కార్యక్రమాలకు ఇందిరా ప్రభ, ఇందిర క్రాంతి పథకం ఇలాంటి పేర్లు పెట్టి అమలు చేసినంత మాత్రాన వ్యవస్థ మారిపోదు.

(బెల్)

ఏవైతే రెండు లక్షల ఇరవై నాలుగు వేల గ్రూపులు సమర్థవంతంగా నడుస్తున్నాయో వాటికి జూలై 1, 2004 నుండి ఈ పావలా వడ్డీ కార్యక్రమం వర్తింప చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. వాటితోబాటు ఇంకా ఎవరైతే సమర్థవంతంగా లోన్స్ కరెక్టుగా కడుతున్నారో ఆ గ్రూప్స్‌కి కూడా ఈ పథకాన్ని వర్తింప చెయ్యాలి. దాని వల్ల వారికి తక్షణమే సహాయం అందే అవకాశం ఉంటుంది. మీరు ప్రకటించిన ఈ కార్యక్రమం యొక్క గైడ్‌లైన్స్ చూసినట్లయితే రాబోయే సంవత్సరంలో అంటే జూలై 1, 2004 నుండి తీసుకోకుండా ఏ గ్రూపులైతే సమర్థవంతంగా తాము తీసుకున్న లోన్స్ తిరిగి పే చేశాయోవారందరికీ ఈ పావలా వడ్డీ పథకాన్ని వర్తింపచేయాలి. మీరు ప్రకటించిన ఇందిర ప్రభ కార్యక్రమాన్ని ఇప్పటికిప్పుడే అమలయ్యే విధరగా తీసుకున్నారు కాని దీనిని ఎందుకో సంవత్సర కాలం తరువాత అమలయ్యే విధంగా తీసుకుంటున్నారు. కాబట్టి వన్ ఇయర్ అనే టైం ఫ్రేమ్ లేకుండా ఏవైతే గ్రూపులు సమర్థవంతంగా తిరిగి రుణాలు కట్టేస్తున్నాయో ఆ గ్రూపులకు పావలా వడ్డీ విధానం అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. డ్వాక్రా గ్రూపుల నిర్వహణలో గత ప్రభుత్వం చేసిన కృషిని మీరు మరచిపోకూడదు. మీరు మంచి కార్యక్రమాలు తీసుకుంటే మేము కూడా హర్షిస్తాము. మీరు పావలా వడ్డీకి లోన్స్ ఇస్తున్నారని మేము విమర్శించడం లేదు. కాని, వారికి తక్షణమే ఆ సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, మిత్రుడు నరేంద్ర కుమార్ గారు ఈ పథకం తక్షణమే అమలయ్యేటట్లు చూడమన్నారు. అధ్యక్షా, ఇది అట్లాగే అమలవుతుంది. ఎట్లా అంటే, ఇప్పుడు తీసుకున్న అప్పు పై సంవత్సరం తరువాత కట్టే వడ్డీకి ఈ మినహాయింపు వస్తుంది. అంటే, ఇవాల్టి నుండే సహాయం జరిగినట్లే. వడ్డీ కట్టేటప్పుడు మినహాయింపే తప్ప కట్టకుండానే మినహాయింపంటే ఎట్లా? ఎందుకంటే, వడ్డీ కట్టేటప్పుడు ఏ రోజుకారోజు కాలుక్యులేట్ చెయ్యరు కదా! ఇదివరలో ఉన్న సిస్టమ్ కూడా అదే కదా! మీ సలహా మంచిదే కాని, అవగాహన చేసుకోవడంలో కొంత పొరపాటు జరిగింది. మనం ఎప్పుడైతే తిరిగి వడ్డీతో రీ పే చేస్తామో అప్పుడే పావలా వడ్డీ చొప్పున కాలుక్యులేట్ చేస్తారు. కనుక ప్రాక్టికల్‌గా ఈ స్కీమ్ ఇప్పటి నుండే అమలు లోకి వస్తుంది తప్ప మరొకటి కాదు. అధ్యక్షా, మరో విషయం మనవి చేస్తాను. ఉదాహరణకి జనాభా లెక్కలు తీసుకుంటే, 2001లో లెక్కలు తీసారు. తరువాత 2004లో తీసారు. అంటే, 2001లో తీసినప్పుడు ఇంతకుముందున్న జనాభాను మినహాయించరు కదా? అట్లాగే ఇదివరలో ప్రారంభం అయిన గ్రూపులను కూడా కలిపి చెబితే కొత్తవి ఎన్ని పెట్టారు, దానిలో పాతవి తీసెయ్యండి అంటే ఎలా ? ఇప్పుడు మీరు కొత్తగా ఎన్ని పెట్టారో దానికి పాత వాటిని ఎలా కలుపుతారంటే, ఎలా? ఇది మీ కాలంలోజరిగింది అది మా కాలంలో జరిగింది అనేది కాదు. ఇది కంటిన్యూయస్ ప్రాసెస్.

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, నేను ఒక్కొక్కరికీ జవాబు చెప్పమంటే, చెబుతాను. లేదా అందరూ మాట్లాడిన తరువాత చెప్పమన్నా చెబుతాను. మధ్యలో సమాధానం చెప్పడం కాకుండా let everybody speak. I am noting down everything. I will react to them.

శ్రీ డి. నరేంద్ర కుమార్: అధ్యక్షా, రోశయ్య గారు పెద్ద వారు. వారికున్న చాతుర్యం మాకు లేదు. వారు చెప్పిన మాట వాస్తవం. ఎందుకంటే, ఈ గ్రూపులు పన్నెండు నెలలకు వడ్డీ కట్టాలి, ప్రిన్సిపల్ కట్టాలి. అలా కట్టిన తరువాత బ్యాంకుల దగ్గర సర్టిఫికేట్ తీసుకోవాలి. సర్టిఫికేట్ తీసుకున్న తరువాత డి.ఆర్.డి.ఎలో సబ్మిట్ చేస్తే, అప్పుడు మనం సబ్సిడీ ఇస్తాము. This is the process. నేనదేమంటే, మీ దగ్గర ప్రతి సంవత్సరం వారు కట్టిన వాయిదాలన్నీ ఉంటాయి కాబట్టి డ్వాక్రా గ్రూప్ మహిళలకు నెలవారీగా ఇచ్చినప్పుడు ఇమ్మీడియేట్ బెనిఫిట్ జరుగుతుందనేది మా రెక్వస్ట్.

శ్రీ ఎం.ఏ.గఫూర్ (కర్నూలు): అధ్యక్షా, తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఈ వెలుగు పథకాన్ని ప్రకటించడం జరిగింది. నేను అప్పుడు ఈ సభలోనే ఉన్నాను. ఆ రోజు వారు చెప్పారు. ఈ రాష్ట్రాన్ని అంధకారం నుండి కొత్త వెలుగులోకి తీసుకుపోవడానికి రాష్ట్రంలో పేదరికమే లేకుండా పూర్తిగా నివారించడానికి ప్రపంచ బ్యాంకు ముందుకు వస్తుందని ప్రపంచ బ్యాంకు డబ్బులతో మేము రాష్ట్రాన్ని కొత్త వెలుగులోకి తీసుకుపోతామన్నారు. మరి, రాష్ట్రమైతే వెలుగులోకి పోలేదు. అది నిరూపితం అయ్యింది. కాని, వాళ్లను జనం చీకట్లోకి తోసేసారు. అది వేరే సంగతి. అయితే, ఈ ప్రభుత్వం ఇందిరా క్రాంతి పథం అని అంతకంటే ఉన్నతమైన పదం పెట్టారు. నిరుపేదల జీవితాలకు నిజమైన వెలుగునిచ్చి వారిని పేదరికం నుండి తొలగించడానికి ఒక ఉన్నత లక్ష్యంతో ఉద్దేశించబడిన ఈ పథకం దురదృష్టవశాత్తు మంత్రి గారు ఉద్దేశ్యపూర్వకంగానే ఇచ్చారో లేక ప్రభుత్వం ఇచ్చిందో కాని, నోట్‌లో ఎవరికైతే ఈ పథకం ఉద్దేశించబడిందో ఆ పేదరికాన్ని నిర్మూలించడానికి ఉద్దేశించబడింది. వెలుగు అంటే పేదరికాన్ని నిర్మూలించడానికి ఉద్దేశించబడింది కాని ఇది కేవలం పావలా వడ్డీ పథకమో, వెలుగు పథకమో కాదు. ఆనాడున్న ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు అప్పులు తీసుకొచ్చి ఏమి చేస్తామని చెప్పడం జరిగిందో ఆ కార్యక్రమం అమలులో లోపాల గురించి వారి చిత్తశుద్ధి గురించిన విషయాల జోలికి పోయి నేను సభా సమయాన్ని వృధా చేయదలచుకోలేదు. ఒక మంచి కార్యక్రమం చేపట్టినప్పుడు వారు సక్రమంగా అమలు చేయలేకపోతే మెరుగ్గా అమలు చెయ్యడానికి ఏంచెయ్యాలన్నది ఆలోచించాలి. పేదరిక నిర్మూలన కోసం ఉద్దేశించబడిన పథకాన్ని పావలా వడ్డీ పథకంగా మారిస్తే దాని యొక్క ఆశయాలకు మనం న్యాయం చెయ్యలేము. నిజంగా పేదరికం నిర్మూలించడం కోసం ఏమి చెయ్యాలనేది ఆలోచించవలసిన అవసరం ఉంది. నోట్ మొత్తం చూస్తే మూడు శాతం వడ్డీ క్రింద ఏ విధంగా రీపే చెయ్యాలి, దానిలో గవర్నమెంట్ బ్యాంకర్లకు ఇవ్వవలసిన వడ్డీని ఏ విధంగా భర్తీ చేస్తుందనేది ఉంది.

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, గఫూర్ గారికే కాదు. నేనుఅందరికీ ఇదివరకే విన్నవించాను. నాకు నోటీస్ ఏదైతే వచ్చిందో, విత్ స్పెషల్ రెఫరెన్స్ టు దిస్ అని వచ్చింది. కనుక ఆ విధంగా నోట్ ఇవ్వడం జరిగింది. టిడిపి వారు ఇచ్చిన నోటీసు నేను చూడలేదు. నాకు వచ్చిన నోటీసు ప్రకారం నేను సమాధానం చెబుతాను.దయచేసి నేను చెప్పేది వినండి. మీరు విస్తృతంగా అడగండి, నా దగ్గరున్న సమాచారం మేరకు సమాధానం ఇస్తాను. ఇందిరా క్రాంతి పథం అనేది totally poverty eradication programme. దానిలో భాగంగా ఏదైతే బ్యాంక్ రేట్ఆఫ్ ఇంట్రస్ట్ ఉందో దానిని సబ్‌స్క్రైబ్ చేసి దానిని మహిళా గ్రూపులకు మూడు శాతానికే వర్తించే విధంగా ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకున్నారు. ఇది ఎలక్షన్ కంటే ముందు తీసుకున్న కమిట్‌మెంట్. We stand by that. Only to the extent of interest portion తప్ప కార్యక్రమంలో ఏదైతే వుందో ఆ వివరాల గురించి మీరు అడగండి. నేను చెబుతాను. కనుక, కేవలం పావలా వడ్డీకే confine అయిన ప్రోగ్రామ్ ఇది అనేది పొరపాటు. It is only part of it.

మ.12.50

శ్రీ ఎం .ఏ. గఫూర్ : ఓ.కె., అభినందిస్తున్నాను సార్. కాని ఎలా ఉద్దేశ్యం వస్తుందంటే, to raise the matter regarding implementation of Indira Kranthi Programme, Programme ను పథం అని కూడా అనవచ్చు, ప్రోగ్రామ

న్నా, పథమన్నా ఒక్కటే, ఆ పేరు మీద నాకేమీ డిఫరెన్స్ లేదు. పథం అన్నా అదే ఉద్దేశ్యం వస్తుంది. పథం అంటే మార్గం . ఇప్పుడు 304 క్రింద ఇందిరా క్రాంతి పథాన్ని ఇంప్లిమెంటు చేసే విషయం గురించి ప్రస్తావించాలి . కాని ఇచ్చిన నోటులో మాత్రం కేవలం ...............

శ్రీ డి. శ్రీనివాస్ : I am very sorry, Legislature Secretariat should apologize for that . మాకు ఇచ్చిన నోటీసు ఒకటి, వాళ్లు సర్క్యులేట్ చేసిన దాంట్లో పొరపాటు చేశారు. మీకు సర్క్యులేట్ చేసిన దానిపై చెప్పడానికి కూడా I am prepared for that. మీరు అడిగిన దానికి జవాబు చెప్పకపోతే గదా? దాని గురించి ప్రస్తావన అనవసరం అని అంటున్నాను.

శ్రీ పి. కేశవ్ : సార్, జరిగిన పొరపాటుకు ఎవరు అపాలజీ చెప్పాలి?

శ్రీ ఎం .ఏ. గఫూర్ : సార్, నేను విమర్శ కోసం చెప్పడం లేదు. ఇప్పుడు సమస్య ఏమంటే, ఈ మూడు శాతం వడ్డీ గురించి ప్రశ్నల సమయంలో గాని గతంలో గాని ఆల్‌రెడీ చర్చ జరిగింది. మూడు శాతం వడ్డీతో మహిళలకు రుణాలు ఇస్తున్నా మని చెప్పుకున్నారు, దాన్ని బలపరుచుకున్నారు. అదే విషయం గురించి మళ్లీ ఇప్పుడు మాట్లాడితే ఈ సభా సమయం వృధా అవుతుందని చెబుతున్నాం . నేను ప్రభుత్వానికి సజెస్ట్ చేయదలుచుకుందేమంటే, వెలుగు పథకాన్ని ప్రస్తావించినపుడు నేను ఆరోజు సభలో వున్నాను. ఒక కొత్త వెలుగును పేదల జీవితాలలో తీసుకొస్తాం, పేదరిక నిర్మూలన చేస్తామన్నారు. కాని ఆంధ్ర రాష్ట్రంలో పేదరికం పెరిగిపోయిన మాట వాస్తవం . ఈ పేదరికం పెరగడానికి కారణం ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేకపోవడం వల్లా, లేక వెలుగు పథకంలో ఏమైనా లోపాలున్నాయా, ఈ పథకాన్ని అమలు చేయడంలో లోపాలున్నాయా అన్నది సీరియస్‌గా ఆలోచిం చాలి, ప్రభుత్వం ఈ విషయంపై ఆత్మపరిశీలన చేసుకోవాలి. మేము ప్రభుత్వంతో డిస్ప్యూట్ చేస్తున్నదేమంటే, ఎంతో ఉదాత్త మైన ఆశయాలతో కూడుకుని వున్న పేదరిక నిర్మూలనా పథకాన్ని మూడు శాతం వడ్డీ పథకంగా మార్చవద్దని చెబుతున్నాం . అది కాదని వాళ్లంటున్నారు, సంతోషం . ఇపుడు ఈ నోట్ వచ్చిన తర్వాత, ఈ విషయం మీదే మాట్లాడండని సభా వేదిక నుంచి మీర ంటున్నారు, ఆయనంటారు మీరేదైనా మాట్లాడండి, నేను సమాధానం చెబుతానని. ఆ వైరుధ్యాన్ని మీదృష్టికి తీసుకొస్తున్నాను. మేము ప్రభుత్వాన్ని తప్పుబట్టడం కాదు, మేము మీద్వారా మనవి చేసేదేమంటే మీరు ఈరోజు వెలుగు ప్రోగ్రామును డ్వాక్రా ప్రోగ్రాముతో మిళితం చేసి ఇందిరా క్రాంతి ప్రోగ్రామును పెడుతున్నారు. వెలుగు పథకం యొక్క ప్రధాన ఉద్దేశ్యం – పేదరిక నిర్మూలన . డ్వాక్రా పథకం యొక్క ముఖ్యోద్దేశ్యం – మహిళల యొక్క సాధికారత . మహిళా గ్రూప్స్‌ను నిర్మించడం ద్వారా, మహిళా గ్రూప్స్‌ను ప్రోత్సహించడం ద్వారా మహిళా సాధికారణ తీసుకరావాలన్నది డ్వాక్రా ఉద్దేశ్యం, ఆ మేరకు దేశ వ్యాప్తంగా ఇది అమలు జరుగుతోంది. ఈ రెండు పథకాలను మిళితం చేసిన తర్వాత మహిళా సాధికారత ఏమవుతుంది? పేదరిక నిర్మూలన ఏమవుతుంది? దాన్ని దయచేసి ప్రభుత్వం తెలియపరచవలసిన అవసరం ఎంతైనా వుందని మనవి చేస్తున్నాను. పేదరిక నిర్మూ లన అన్నపుడు అది కేవలం మహిళలు మాత్రమే సంబంధించింది కాదు, లక్షల కోట్ల కుటుంబాలలో మగ వాళ్లున్నారు, ఆడవా ళ్లున్నారు, పిల్లలున్నారు, అందరూ వున్నారు, మన సమాజంలో వున్న పేద వాళ్లందరికీ ఉద్దేశించబడిన పథకాన్ని ఇందిరా క్రాంతి పథకంగా మార్చే మాటైతే దాని వల్ల ఎక్కువ ఉపయోగం జరుగుతుంది. అయితే ఆ రకంగా చేసినపుడు, మహిళా సాధికారత అ ని ఏదైతే ప్రత్యేకమైన అంశంగా వుందో అది నిర్లక్ష్యం చేయబడుతుందేమో? ఈ నోట్‌లో మహిళా సాధికారత, డ్వాక్రా వుమెన్ గురించి మాత్రమే చెబుతున్నారు. ఇందులో పావర్టీ ఎలియనేషన్ ఉద్దేశ్యం ఎక్కడా కనబడడం లేదు. ఈ పావర్టీ ఎలియనేషన్ లేకపోతే చాలా ఇబ్బందులు వస్తాయి. కొత్త ప్రభుత్వం మీద చాలా నమ్మకాలు పెట్టుకున్నారు ప్రజలు . పేదరిక నిర్మూలన అన్నది ప్రభుత్వ ప్రధాన బాధ్యత . ఏ ప్రభుత్వం అధికారంలో వున్నా సమాజంలోని పేదరిక నిర్మూలన కోసం ప్రత్యేకమైన కార్యక్రమాలు చేప ట్టాలి. వెలుగు పథకాన్ని డ్వాక్రా పథకంతో మిళితం చేసిన తర్వాత ఈ పావర్టీ అలివేషన్ ప్రోగ్రామ్స్ వేరేగా ఏమైనా వుంటాయా? దాన్ని ప్రభుత్వం క్లారిఫై చేయవలసిన అవసరం వుంది. ఆ విషయాన్ని అంతటితో వదలేస్తున్నాను.

రెండవది – మొత్తం 2లక్షల24వేల గ్రూప్స్‌కు సంబంధించి బ్యాంక్ లింకేజీ ప్రోగ్రాము చేపట్టారని ఈ నోట్‌లో చెప్పారు, మంచిదే. కాని ఈ రాష్ట్రంలో యాక్టివ్ గ్రూప్స్ నాలుగు లక్షలున్నాయని గవర్నమెంటు లెక్కలే చెబుతున్నాయి. అంటే మనం అర్థం చేసుకోవలసిందేమంటే, ఇంకా మెజారిటీ గ్రూప్స్ కవర్ చేయలేకపోతున్నామని . మెజారిటీ గ్రూప్స్ బయట వుంటున్నాయి, దానికి గల కారణాలేమిటి? మనం దీనిపై సీరియస్‌గా ఆలోచించాలి. ఆర్గనైజేషన్స్‌లో లోపం వుందా, క్రింది స్థాయిలో మనం పెడుతున్నటువంటి సోషల్ వర్కర్స్ తమ డ్యూటీ చేస్తున్నారా, లేదా? ఎందుకు గ్రూప్స్ అన్నింటికీ బ్యాంకు లింకేజీ ఇప్పించలేకపోతున్నాం, దీని గురించి సీరియస్‌గా ఆలోచించవలసిన అవసరం వుంది.

అధ్యక్షా, ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్న ఇంకొక ముఖ్యమైన అంశం ఏమంటే – గతంలో వెలుగు పథకాన్ని పెడుతున్నపుడు ఆ ప్రోగ్రాములో రూరల్ పావర్టీ అలివేషన్ మాత్రమే గాకుండా అర్బన్ ఏరియాస్‌లో కూడా పావర్టీ అలివేషన్‌కు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటాం, డ్వాక్రా లాగే డ్వాక్వా కూడా అదే పద్ధతిలో ఏర్పాటు చేస్తామని, ఆదరిస్తామన్నారు. అలాగే మైనారిటీ వుమెన్ కోసం డ్వామ్వా ను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి, డ్వాక్రా గ్రూప్స్ లాగే డ్వామ్వా గ్రూప్స్‌ను ఏర్పాటు చేసి సహాయం చేస్తామని ప్రభుత్వం చెప్పింది. కాని ఈరోజు ఈ నోట్‌లో డ్వాక్వా గ్రూప్స్ గురించి గాని, డ్వామ్వా గ్రూప్స్ గురించి గానీ ఎక్కడా ప్రస్తావన లేదు. ఈ గ్రూప్స్ ఎక్కువగా అర్బన్ ఏరియాస్‌లో వున్నాయి. అటువంటి గ్రూప్స్‌ను ఆర్గనైజ్ చేయడం, అర్బన్ ఏరియాస్‌లో వాటికి సహాయాన్ని ఎక్స్‌టెండ్ చేయడం కోసం ప్రభుత్వం వైపునుంచి నిజంగా శ్రద్ధ తీసుకోబడుతోందా? ఈ నోట్ చదివితే మాత్రం అటువంటి శ్రద్ధ లేనట్లు కనబడుతోంది, అది వాస్తవం . దీన్ని ప్రభుత్వం క్లారిఫై చేయవలసిన అవసరం వుంది.

అధ్యక్షా, దుకాణ్ –మఖాన్ గురించి గౌరవ శాసనసభ్యులు ఇంతకు ముందే చెప్పారు. ఇప్పుడు దుకాణ్ కనబడడం లేదు, మఖాన్ కనబడడం లేదు. ఇప్పుడు దురదృష్టమేమంటే, మైనారిటీలకు సంబంధించి దుకాణ్–మఖాన్ స్కీము కనబడడం లేదు. దుకాణ్–మఖాన్ స్కీములో లోపాలుంటే విమర్శించవచ్చు గాని అసలే ఈ స్కీమును ఎత్తేస్తే ఇక విమర్శించడానికి మనకు నైతిక హక్కు ఎక్కడ వుంటుంది? అధ్యక్షా, మేము అర్బన్ ఏరియాస్‌లో చూస్తున్నాం, వేలాది మంది మైనారిటీ మహిళలు ముందుకు వస్తున్నారు , వారికి సంబంధించరి అర్బన్ ఏరియాస్‌లో, మున్సిపల్ ఏరియాస్‌లో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోబడడం లేదు. కావున దయచేసి డ్వాక్వా, డ్వామ్వా గ్రూపులను ఆర్గనైజ్ చేసి వాటి స్ట్రెంగ్తెన్ చేయండి, వాళ్లకు కూడా బ్యాంకు లింకేజీ గాని మైక్రో క్రెడిట్‌గాని ఎక్స్‌టెండ్ చేయండి.

అధ్యక్షా, ఇంకొక ముఖ్యమైన విషయం ఏమంటే, గత ప్రభుత్వంలో ఒకే ప్రయారిటీ వుండేది. ఓట్లు వస్తాయని ఎక్కడ చూసినా దీపం పథకం పేరుతో మహిళలకు గ్యాస్ సిలిండర్స్ ఇచ్చారు. గ్రూపులన్నింటినీ కూర్చోబెట్టి గ్యాస్ సిలిండర్స్ ఇచ్చి ఓట్లు వేయమని చెప్పారు. బాగానే వుంది, కాని ఇప్పుడు దురదృష్టమేమంటే గ్యాస్ సిలిండర్స్ చాలా వరకు తీసేశారు గ్యాస్ ధరలు బాగా పెరిగిపోయాయి కాబట్టి . బహుశా అప్పటి ప్రభుత్వం ఇంత డిమాండ్ పెట్టింది కాబట్టి సెంట్రల్ గవర్నమెంటు గ్యాస్ ధరలు పెంచిందో ఏమో నాకు తెలియదు . వంట గ్యాస్ ధరలు బాగా పెరిగిపోయిన తర్వాత ఎవరైతే ఈ గ్రూపుల్లో వున్నారో ఆ మహిళలందరూ కూడా సిలిండర్స్ వాడడం లేదు. అయితే, ఇప్పుడేమి చేస్తున్నారంటే – మీకు ఆల్‌రెడీ సిలిండర్ వుంది కాబట్టి కిరోసిన్ ఆయిల్ ఇవ్వమని అంటున్నారు. ఇది ప్రాక్టికల్‌గా జనం ఫేస్ చేస్తున్న సమస్య . గత ప్రభుత్వం వుమెన్ ఎంపవర్‌మెంట్ గురించి మాట్లాడుతూ వుమెన్ కోసం ఒక కార్యక్రమం చేసింది, అది సక్సెస్‌ఫుల్ కాలేదు, ఆ పేరుతో కిరోసిన్ ఆయిల్ లేకుండా చేస్తే చాలా అన్యాయం జరుగుతుంది. దయచేసి ఈ విషయాన్ని కూడా ఆలోచించండి.

పావులా వడ్డీకి రుణాలు ఇచ్చే కార్యక్రమం మంచిదే, దానికి మేము ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాం . అయితే దీంట్లో కొన్ని మెలికలున్నాయి. ముందు పే చేయాలి, పే చేసిన తర్వాత పాస్‌బుక్ తీసుకుని డిఆర్‌డిఏ వాళ్ల దగ్గరకు వెళ్లాలి, డిఆర్‌డిఏ వాళ్లు ఆ తర్వాత వాళ్ల ఎకౌంటుకు జమ చేస్తామంటున్నారు. ఇది కొంచెం తిరకాసుగా వుంది, ఇంతకంటె సులువైన పద్ధతి

ఏదైనా వుంటే ప్రభుత్వం ఆలోచన చేయాలి. మహిళలకు పావులా వడ్డీకి రుణాలు ఇచ్చే కార్యక్రమాన్ని మేము బలపరుస్తున్నాం . ఇది మంచి కార్యక్రమం, ఆవిధంగా ప్రభుత్వం ముందుకు రావడం హర్షదాయకం . అయితే దీంతోబాటుగా పావర్టీ అలివేషన్ ప్రోగ్రామును కూడా తీసుకుని దాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరుతున్నాం .

శ్రీమతి ఎస్. స్వర్ణ సుధాకర్ (అమరచింత) : అధ్యక్షా, ఎన్నికల ముందు డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డిగారు సుదీర్ఘ పాద యాత్ర చేస్తూ ఎందరో అభాగ్య యువతుల కన్నీటి కథలు విని, వాళ్ల కడగండ్లను చూసి చలించి ఒక వాగ్దానం చేశారు . అదే మంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇందిరా రాజ్యాన్ని మళ్లీ తీసుకొస్తామని. ప్రజలు నమ్మి ఓట్లు వేశారు, కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలనే తపనతో జనాభాలో సగభాగం వున్న స్త్రీల జీవితాలలో క్రాంతి నింపాలనే ధృఢ సంకల్పంతో ఇందిరాక్రాంతి పేరుతో ఈ పథకాన్ని ముందుకు తీసుకెళ్లాలనుకోవడం సమంజసమైన నిర్ణయమని నేను భావి స్తున్నాను.

మ.1.00

ఎంతో సమంజసమైన నిర్ణయమని నేను భావిస్తున్నాను. ఇంటికి దీపం ఇల్లాలే అన్న సంగతి అందరికీ తెలిసిందే. అటువంటి వారికి కాస్తంత చేటిస్తే కుటుంబమే కాదు సమాజాన్నే ఖచ్చితంగా బాగు చేస్తారని నా ధృఢ సంకల్పం . మగవారితో పోలిస్తే ఆడవాళ్లకు సహనం ఎక్కువ, కోపం తక్కువ. అటువంటి వారికి సంపాదించిన ప్రతి పైసా కుటుంబం కోసం, పిల్లల కోసం ఆదా చేయాలని తాపత్రయం ఉంటుంది. ఈ నిజాన్ని గుర్తెరిగిన డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు 3 లక్షల సెల్ఫ్ హెల్ప్ గ్రూప్‌లకు రు.2 వేల కోట్ల రుణ సౌకర్యం లక్ష్యంగా పెట్టుకొని బ్యాంక్‌ల సహకారంతో మండలానికి ఒక కోటి రూపాయలు ఇవ్వాలన్న ఒక బృహత్ ప్రణాళికను పెట్టుకొని ముందుకు సాగుతున్నారు. మొత్తం స్వయం సహాయక బృందాల్లో 60 శాతం మన రాష్ట్రంలో ఉండడం గర్వించదగ్గ విషయం . ఈ రోజు వరకు 544000 ఎస్‌హెచ్‌జి గ్రూపులలో 70,31,000 మంది సభ్యులున్నారు. ఇది అంతర్జాతీయంగా మనకు కీర్తి ప్రతిష్టలను తెచ్చి పెట్టిందనడంలో సందేహం లేదు. ఎస్‌హెచ్‌జి గ్రూప్సులో ఒక వెయ్యి ఇరవై కోట్ల రూపాయలు పొదుపు చేయడం జరిగింది. వీటిని గత ప్రభుత్వం నెగ్లెక్ట్ చేస్తూ ఎక్కువ వడ్డీకి రుణం మంజూరు చేసింది. అది కూడా ఎక్కువ పచ్చ చీరల వాళ్లకే రివాల్వింగ్ ఫండ్ ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా ఈ గ్రూప్సులో ఉన్న వారు చాలా మంది నష్టపోవడం జరిగింది. అంతేకాకుండా ఆ పార్టీ సభ్యత్వం ఉన్న వ్యక్తులకే ప్రభుత్వం సహాయం అందింది. దాంతో ఈ పథకం యొక్క ప్రయోజనం పూర్తిగా నీరుగారిపోయింది. ఈ విషయాలన్నింటినీ దృష్టిలో పెట్టుకొని మన ముఖ్యమంత్రిగారు, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రిగారు మహిళలకు పావలా వడ్డీకే రుణ సౌకర్యాన్ని ప్రవేశపెట్టడబం ఎంతో ప్రశంసించదగ్గ విషయం. ఈ రోజు మహిళలు చాలా ఆనందంగా ఉన్నారు. కాంగ్రెస్ నాయకత్వంపై ఎంతో నమ్మకంతో , విశ్వాసంతో వీళ్లు తమ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వపరంగా వచ్చే సహాయాన్ని సద్వినియోగంపరచుకోవాలని ఈ మహిళలు ఎంతో ఉత్సాహం చూపుతున్నారు. దానికి రుణాల వసూళ్లు 98 శాతం సాధించుకోలేదు. కేవలం ఈ సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్స్ ద్వారా వచ్చినవి తప్ప ఇంతకంటే వేరే తార్కాణం ఏముంటుంది? చెప్పండి. నిజం చెప్పాలంటే ఈ గ్రూప్సుకు బ్యాంకులు 9 శాతం వడ్డీకే రుణాలు ఇస్తున్నప్పటికీ కేవలం మహిళలపై ఉన్న నమ్మకంతో 6 శాతం వడ్డీని ప్రభుత్వమే భరిస్తూ కేవలం 3 శాతం వడ్డీకే ఈ గ్రూప్సుకి రుణాలు ఇవ్వడంలో ఈ ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి తెలుస్తుంది. ఎంతో ముందుచూపుతో ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ సాహసోపేతమైన నిర్ణయం రాష్ట్రంయొక్క దశ దిశలను మార్చేయగలదని ఘంటాపథంగా చెప్పగలను. ఎవరేమనుకున్నా, ఎవరెంతగా ఈర్ష్య పడినా కాంగ్రెస్ చేపట్టిన ఈ జైత్రయాత్ర కొనసాగుతుంది. ప్రభుత్వం కూడా కేవలం ఈ గ్రూప్స్‌కి రుణాలు ఇవ్వడానికి పరిమితం కాకుండా ట్రెయినింగ్ కెపాసిటి బిల్డింగుకు వాళ్లలో ఉన్న స్కిల్స్ మెరుగుపరచడానికి గ్రామీణ ప్రాంతాల్లో మార్కెటింగ్ సౌకర్యాలు కలిగించడానికి తీవ్రంగా కృషి చేయాల్సిన అవసరం ఉంది. ఈ అద్భుతమైన అవకాశాన్ని అటు మహిళలతోపాటు, ఇటు ప్రభుత్వం కూడా సద్వినియోగపరచుకుంటుందని నేను భావిస్తున్నాను. మహబూబ్‌నగర్ జిల్లాలోని తిమ్మాజిపేటలో ఉన్న ఆదర్శ మహిళా సంఘాల అభివృద్ధి అంతర్జాతీయంగా ఖ్యాతినార్జించిందన్న విషయం అందరికీ తెలిసిందే.

ఎయిడ్స్ నివారణలో కూడా ఎస్‌హెచ్‌జి గ్రూప్స్‌ని భాగస్వామ్యుల్ని చేయడం చాలా మంచి కార్యక్రమం అనడంలో సందేహం లేదు. ఎకో టూరిజమ్‌లో కూడా ఎస్‌హెచ్‌జిలను ఇన్‌వాల్వ్ చేయాలి. టూరిజమ్ మినిస్టరుగారు కూడా ఒక మహిళ కావడం వల్ల ఈ విషయాన్ని తప్పక ఆలోచిస్తారనుకుంటున్నాను. మన దేశంలో కొన్ని వేల స్వచ్ఛంద సంస్థలు పని చేస్తున్నాయి. వాటితోపాటు మహిళా గ్రూప్స్‌ను కోఆర్డినేట్ చేయాలి. మహిళాభ్యుదయం, స్వయం ఉపాధి కల్పన కోసం ఈ ఏడాది బడ్జెట్‌లో వంద శాతం పెరుగుదలతో రు.172 కోట్లు కేటాయించడం జరిగింది.ఈ ప్రభుత్వం కేవలం ఆచరణ సాధ్యమైన పథకాలను ఆచరణలో పెడుతూ మున్నెన్నడూ లేని విధంగా ముందుకు వెళ్తూ, చరిత్రను సృష్టిస్తుంది. నూతన అధ్యాయానికి తెరలేస్తుంది. అరచేతిని అడ్డుపెట్టి సూర్య తేజస్సును ఆపలేనట్లే డా. వైఎస్.రాజశేఖర్ రెడ్డిగారి నాయకత్వంలో అభివృద్ధి పరుగులు పెడుతూ ఉంటుంది. దీన్ని ఆపడం ఎవరి తరం కాదు. ఓ చిన్న వాన చినుకు ముత్యపు చిప్పలో పడి ముత్యంగా మారినట్లే , మా రాష్ట్ర ప్రభుత్వం, మా ముఖ్యమంత్రిగారు చేపడుతున్న ప్రతి పథకం ప్రజాసంక్షేమ పథకమై మన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

శ్రీ చాడా వెంకట రెడ్డిః అధ్యక్షా, ఇందిరా క్రాంతి పథకానికి సంబంధించి నా కంటే ముందు మాట్లాడిన గౌరవ సభ్యులు అనేక సూచనలు సలహాలు చేశారు. సగభాగం ఉన్న మహిళకు న్యాయం చేయవలసిన వారు, వారి కాళ్లపై వారు నిలబడి జీవనోపాధి జరుపుకోవలసిన ఆవశ్యకతను గుర్తించి 1991 నుండి ఈ డ్వాక్రా పథకం అమలవుతుంది. గత తెలుగుదేశం ప్రభుత్వ కాలంలో దీనికి కొంచెం ప్రచారం పటాటోపం ఎక్కువై, జన్మభూమిలో ఒక అంశంగా తీసుకొని ప్రచారం ఎక్కువగా జరిగింది. ఒక కార్యక్రమాన్ని రూపొందించిన పరిస్థితి కూడా ఉంది. డ్వాక్రా, వెలుగు రెండింటిని కలిపి ఇందిరా క్రాంతి అని కొత్త ప్రభుత్వం నామకరణం చేసింది. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న బడుగు బలహీన వర్గాలలో పేదలకు సంబంధించిన మహిళల సాధికారిత తమ కాళ్లపై తాము నిలబడి ఏదో ఒక వృత్తి ద్వారా జీవనోపాధి కాపాడుకోవాలి. ఆ విధంగా సెటిల్ కావాలని వారి ఉద్దేశ్యము. కొత్త ప్రభుత్వం తొమ్మిది శాతం కాదు, తమ ప్రభుత్వంలో పావలా వడ్డీకి ఇస్తామని చెబుతున్నారు. దానిని నిలబెట్టుకున్నందుకు అభినందిస్తున్నాను. ప్రతి మండలంలో ఒక కోటి రూపాయలు పెట్టి ఇవ్వడం జరిగింది. నేను కూడా ఒకటి, రెండింటిలో పాల్గొన్నాను. గతంలో కేంద్ర ప్రభుత్వం నుండి రివాల్వింగ్ ఫండ్ వచ్చేది. ఇప్పుడు రివాల్వింగ్ ఫండ్ వస్తుందా, లేదా? అని అడుగుతున్నాను. వారికి వడ్డీ లేని డబ్బు ఇచ్చేది . రు.15 నుండి రు.20 వేలు ఇచ్చేవారు. గ్రాంటు ఇప్పించేవారు. దానిని చేయమని తమరి ద్వారా అడుగుతున్నాను. మహిళలకు శిక్షణ కోసం , పావలా వడ్డీకి ఇస్తారని కాదు. గ్రామీణ కుటీర పరిశ్రమలు కొత్తదనాన్ని ఇచ్చి, బుట్ట అల్లడం, కుట్టు శిక్షణ, బ్యూటీ పార్లర్ అనేక అధునాతనమైన కొత్త వృత్తులు నేర్పిస్తే బాగుంటుంది. వాటిలో శిక్షణ ఇచ్చి వారికి మార్కెట్ చూపించి ఒక గమ్యాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుందని కోరుతున్నాను.

మ.1.10

అలాగే ఈ రోజున కొంతమంది పిల్లో కవర్స్, చీరెలు, నోట్ బుక్స్ ప్రింటింగ్ చేస్తున్నారు. వీటికి సంబంధించి గతంలో డ్వాక్రా బజార్ల గురించి బ్రహ్మాండముగా ప్రచారము చేయబడింది. ఈ రోజున కూడా పొదుపు సంఘాల వారు ఉత్పత్తి చేసిన వాటి యొక్క మార్కెటింగ్‌కి సంబంధించి కొన్ని ప్రత్యేకమైన చర్యలు తీసుకొని, తద్వారా వీటికి కూడా మార్కెటింగ్ ఏర్పాటు చేసి, వారు ఉత్పత్తి చేసినవాటిని అమ్ముకోడానికి కూడా ఒక ప్రత్యేకమైన ప్రయత్నం చేయాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. శిక్షణకు సంబంధించి ఒక ప్రత్యేకమైన చొరవ తీసుకోవాలి. ఇప్పుడు పరిశ్రమలకు సంబంధించి ఒక విభాగం వుంది. ట్రైసెం లేదా అనేక పద్ధతులలో వివిధ యస్.సి., బిసి., మైనారిటీలకు అనేక కార్పోరేషన్‌ల ద్వారా అమలవుతున్న ట్రైసెంని కూడా దానిలో చూపించి తద్వారా శిక్షణ ఇచ్చే దానికి రూపకల్పన చేస్తే మహిళలు చైతన్యవంతులు కావడానికి అవకాశం వుంది. గతంలో గృహిణి పథకం అమలులో వుండేది. ఈ పథకం క్రింద మహిళలకు పదివేల రూపాయల గ్రాంట్ ఇచ్చేవారు. మహిళా సముద్ధరణకు వారిలో మార్పు తీసుకువచ్చి, వారి జీవితాలలో వెలుగునింపాలనే ఆలోచన ఏదైతే వుందో, దీనికి సంబంధించి గృహిణి పథకంను

కొనసాగిస్తారా? క్లోజ్ చేస్తారా? దాని పైన మీ అభిప్రాయం చెబితే బాగుంటుందని తమ ద్వారా అడుగుతున్నాను. ప్రభుత్వానికి సంబంధించి కూడా మేము అనేక సందర్భాలలో చర్చించాము. అసలు పొయ్యి పైకి లేదు, క్రిందకి ఏమిటని? దీపం పథకం ఇచ్చినందువలన ఫలితాలు ఏమిటనేది పెద్ద చర్చ జరిగింది. ఏది ఏమైనప్పటికీ ఈ రోజున గ్యాస్ సిలిండర్స్ చాలావరకు మూలన పడివున్నాయి. అయితే మా మిత్రులు చెప్పినట్లుగా వారికి గ్యాస్ కనెక్షన్ వుంది కాబట్టి, వారికి కిరోసిన్ ఇవ్వడం లేదు. దానికి సంబంధించి ప్రభుత్వం తగిన విధంగా ఆలోచన చేయాలని చెప్పి తమ ద్వారా అడుగుతున్నాను. గ్యాస్ కనెక్షన్స్‌కి సంబంధించి కొంతమందికి శాంక్షన్స్ ఇప్పించారు. కొంతమంది తీసుకున్న వారు వుంటే, వారికి ఇప్పించడంలో సమస్యగా వుందని నేను అభిప్రాయపడుతున్నాను. విద్య, వైద్యం పట్ల కూడా ఈ పొదుపు సంఘాలలో ఒక రకమైన చైతన్యం తీసుకొని రావడానికి, పరిసరాల పరిశుభ్రత వంటి అనేక రకమైన మంచి కార్యక్రమాలను ఏర్పాటు చేసి, పొదుపు సంఘాలలో వున్న మహిళలకు, డ్వాక్రా సంఘాలలో వున్న వారికి కూడా శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేయడం ద్వారా మండల స్థాయిలోనే వారిలో చైతన్యం కల్పించి తద్వారా ఇందిరా క్రాంతి అని ఒక మంచి పేరు పెట్టిన దానిని సార్థకం చేయమని, ఇందిరమ్మ పేరును సార్థకం చేయమని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మహిళలలో చైతన్యం తీసుకొని రావాలని చెప్పి విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, నిన్నటి రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం. దీనిని దృష్టిలో పెట్టుకొని ఈ యొక్క 304కి సంబంధించిన ప్రశ్నను మీరు ఆమోదించినట్లుగా నాకు అనిపిస్తుంది. గ్రామీణ ప్రాంతాలలో ఈ పథకం వాస్తవంగా చాలా తక్కువగా అమలు జరుగుతున్నప్పటికీ కూడా మంత్రి గారు ఇచ్చిన నివేదికలో మాత్రం చాలా పెద్దగా చూపించారు. రాష్ట్ర జనాభా మొత్తంలో పన్నెండు శాతం జనాభా హైదరాబాద్ నగరంలో వుంటుంది. నేను ఈ హైదరాబాద్ నగర శాసన సభ్యుడిని. భూతద్దం పెట్టుకొని వెదికి చూచినా కూడా ఎక్కడా పావలా వడ్డీ కనిపించడం లేదు. హైదరాబాద్ నగరంలో వున్న మహిళలకు ఈ పథకాన్ని చూపించాలని కోరుతున్నాను. ప్రధానంగా ఈ రోజున దీపం పథకం క్రింద గ్యాస్ సిలెండర్స్‌కు సంబంధించిన అంశం చర్చకు వచ్చింది. ఈ పథకం క్రింద మన రాష్ట్ర ప్రభుత్వం యొక్క పదహారు శాతం అమ్మకం పన్ను వుంది. పక్క రాష్ట్రాలైన వెస్ట్ బెంగాల్ మొదలైన రాష్ట్రాలతో పోల్చి చూచినప్పుడు మన రాష్ట్రములోనే అమ్మకపు పన్ను ఎక్కువగా వుంది. దీపం పథకం యొక్క లబ్దిదారులకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులు వున్న ప్రాంతాలలో కూడా వారు గొడవ చేస్తున్నారు. ఇది అందరికీ సంబంధించినటువంటి విషయం. దీపం పథకం పొందిన వారికి కిరోసిన్ ఇవ్వమని చెప్పి అడుగుతున్నాను. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వలన గ్రామీణ ప్రాంతాలలో కిరోసిన్ డీలర్స్ కిరోసిన్‌ను ఇవ్వడం లేదు. ఇది ఎందుకంటే దీపం పథకం తీసుకున్న చాలా ప్రాంతాలలో రేటు పెరిగింది. దీపం పథకం తీసుకున్న వారిలో అరవై శాతం మంది వాడడం లేదని, నలభై శాతం మంది మాత్రమే వాడుతున్నారని సర్వేలో తెలిసింది. వారు కూడా చాలా ఇబ్బందులలో వున్న పేదవారుగా వున్నారు కాబట్టి వారిలో 26.1 శాతం మంది ఇప్పటికే వేరే వారికి అమ్మేసుకున్నారని సర్వే రిపోర్టులలో వచ్చింది. ఈ పరిస్థితులలో దీపం పథకం క్రింద తీసుకున్న లబ్దిదారులు ఎవరైతే వున్నారో, వారికి నేను ఒక విషయం చెబుతున్నాను. ఇదే అసెంబ్లీలో గతంలో కూడా చెప్పాను. దీపం పథకం క్రింద ఎవరైతే పేదవారు తీసుకుంటున్నారో, దారిద్ర్య రేఖకు దిగువున వున్న వారు సిలెండర్స్‌ను తీసుకుంటున్నారో వారికి, అదే విధంగా ఆదాయ వర్గాలకు కూడా ఒకే విధంగా సబ్సిడీ ఇస్తున్నాము. ఆ సబ్సిడీలో మార్పు లేదు. నేను తీసుకున్న సిలెండర్స్‌లో గాని, రాజశేఖర్ రెడ్డి గారు తీసుకున్న సిలెండర్స్‌లో గాని, గ్రామీణ ప్రాంతాలలో దారిద్ర్య రేఖకు దిగువన వున్న పేద వారు తీసుకున్న సిలెండర్స్ రేటులో మార్పు లేదు. కాబట్టి పేదవాడికి మనం దీపం పథకం క్రింద ఏ విధంగా సహాయం చేస్తున్నాము? ఒకసారి సిలెండర్‌ను 500, 700 రూపాయలు తగ్గించి ఇచ్చినంత మాత్రాన వారికి న్యాయం జరగదు. ఈ రోజున 12.5 శాతం వ్యాట్ వుంది. వ్యాట్ యొక్క గరిష్ట పన్ను రేటును కేంద్ర ప్రభుత్వం నిర్దేశించినది. సిలెండర్స్ మీద పదహారు శాతం మనం అమ్మకం పన్ను విధిస్తున్నాము. వ్యాట్ వచ్చిన తరువాత ఈ గ్యాస్ సిలెండర్స్ పైన ఏదైనా రేటు తగ్గుతుందా? ఒక ప్రక్కన కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలెండర్స్ పైన సబ్సిడీ ఇస్తున్నామని చెబుతూ వుంటే, రాష్ట్ర ప్రభుత్వం పదహారు శాతం అమ్మకం పన్నును గ్యాస్ సిలెండర్స్ పైన విధించడం ఎంత వరకు న్యాయం? ఈ రోజున పేదవారికి మనం ఎంతవరకు లాభం చేకూరుస్తున్నామో, దీని గురించి ప్రభుత్వం ఆలోచన చేయవలసిన అవసరం వుంది. వ్యాట్ పైన ఈ రోజున 12.5 శాతం గరిష్ట పరిమితిగా పెట్టుకొని దాని

కంటే ఎక్కువగా మించదు అని చెబుతున్నా, ఈ పరిస్థితులలో వ్యాట్ వచ్చిన తరువాత పేదవారికి దీపం పథకం క్రింద లాభం చేకూరుతుందా? ఆలోచన చేయాలని చెప్పి కోరుతున్నాను. పట్టణ ప్రాంతాలలో కూడా పావలా వడ్డీ ఎప్పుడు వస్తుంది? గ్రామీణ ప్రాంతాలలో మీరు ఇచ్చినటువంటి కాకి లెక్కలు అధ్యక్షా ఇవన్నీ. గ్రామీణ ప్రాంతాలలోని కాకి లెక్కలు కాకుండా నిజంగా పావలా వడ్డీ పథకం ప్రవేశ పెడతారా? ఆ విషయం గురించి ఆలోచన చేయవలసిందని చెప్పి తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, చాలా సంతోషం. చాలా వివరంగా చర్చ జరిగింది. గౌరవ సభ్యులు చాలా మంది చాలా విషయాలు సభ దృష్టికి తీసుకొని రావడం, దీనికి జవాబు చెప్పే కార్యక్రమం, మా కాంగ్రెస్ పార్టీ తరపున మాట్లాడిన ఇద్దరు సోదరీమణులు నాకు చాలా సహాయం చేశారు. వారు చాలా విషయాలు చెప్పడం జరిగింది. ప్రధానంగా ఈ సందర్భములో కొద్దో,గొప్పో ఈ పథకానికి సంబంధించి చరిత్ర అనేది కూడా కొద్దిగా అవసరం. రాజీవ్ గాంధీ గారు ప్రధానమంత్రిగా వున్న కాలంలో మహిళా సాధికారత, పేదరిక నిర్మూలనతోబాటు లోకల్ బాడీ ఎంపొర్‌మెంట్ కూడా వారు దృష్టిలో పెట్టుకొని మరలా ఎన్నికలలో తిరిగి అధికారంలోకి వచ్చినట్లయితే వీటన్నింటికీ చేయూత నివ్వాలనే ఉద్దేశ్యముతో 1981 ఎలక్షన్స్‌లో వీటిని ఎన్నికలలో ప్రధాన అంశముగా చేయడం జరిగింది. దురదృష్టవశాత్తూ వారు చనిపోయిన తరువాత శ్రీ పి.వి. నరసంహారావు గారు ప్రధానమంత్రి అయిన తరువాత ఈ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. 1992లో ఈ డ్వాక్రా సంఘాలకు, ఎనిమిదవ పంచవర్ష ప్రణాళికలో రూరల్ డెవలప్‌మెంట్‌కి పెద్దయెత్తున చేయూత ఇచ్చి ముప్ఫయి అయిదు వేల కోట్ల రూపాయలను ఆనాడు ప్రణాళికలలో పెట్టడం ద్వారా ఈ కార్యక్రమాలకు పెద్దయెత్తున చేయూత ఇవ్వడం జరిగింది. ఆ తరువాత ఇవి ఈ దేశంలో, రాష్ట్రంలో పెరుగుతూ వచ్చాయి. ఈ రోజున ప్రధానంగా మా ప్రభుత్వం యొక్క లక్ష్యం ఏ ఒక్క మహిళ కూడా వుండకుండా వుండేదానికి వీలులేకుండా, అవగాహన ద్వారా వారందరినీ కూడా ఈ సంఘాలలో చేర్పించే దిశలో ఈ రోజున రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వం ఒక ప్రత్యేకమైన దృష్టిని సారించి మహిళా సాధికారతతోబాటు దారిద్ర్య నిర్మూలనకు ప్రాధాన్యతనిస్తూ, ఈ కార్యక్రమంలో ముందుకు పోతూ వుందనడంలో ఏ మాత్రం సంశయం, ఏ మాత్రం అతిశయోక్తి లేదనే విషయాన్ని నేను మనవి చేస్తున్నాను.
మ.1.20

అధ్యక్షా, ఏ మాత్రం అతిశయోక్తి లేదనే విషయాన్ని నేను మనవి చేస్తున్నాను. ఇందిరా క్రాంతి పథకం యొక్క ఆశయం పేదరిక నిర్మూలన. దీని ద్వారా పేద ప్రజలను సమీకరించడం, సంఘాలు చెయ్యడం కమ్యూనిటీ ఇన్వెస్ట్‌మెంట్ ద్వారా ప్రజలకు ఇనకమ్ జనరేషన్ కార్యక్రమాలు చేపట్టడం, ఎస్.హెచ్.జిలకు పావలా వడ్డీలకు రుణాలు ఇవ్వడం మొదలైనవి. పావలా వడ్డీ అనేది బ్యాంక్ లింకేజ్ కార్యక్రమానికి సంబంధించిన అంశం మాత్రమే! గతంలో ఎస్.హెచ్.జికి బ్యాంక్ లింకేజ్ ద్వారా రుణాలు ఇవ్వడం జరిగింది. దాంట్లో ఏ మాత్రం సంశయం లేదు. ఇటువంటి సబ్సిడీ ఇద్దామనే ఆలోచన వారికి రాలేదు. డ్వాక్రా, వెలుగు పథకాలకు ఒక్కడే పి.డి ఉన్నప్పటికీ ఈ ఫీల్డ్ లెవల్‌లో రెండు డిఫరెంట్ ప్రోగ్రామ్స్‌ని ఈ ప్రభుత్వం వచ్చిన తరువాతే ఇటీవల కాలంలో తేవడం జరిగింది. ఈ ఫైనాన్షియల్ ఇయర్‌లో ఎస్.హెచ్.జికి బ్యాంక్ లింకేజ్ క్రింద ఫిబ్రవరి వరకు 1,035 కోట్ల రూపాయలు as on 28th February achieve చెయ్యడం జరిగింది. ముఖ్యమంత్రి గారు చేసిన అనౌన్స్‌మెంట్ ప్రకారంగా మండలానికి కనీసం కోటి రూపాయలు ఎచీవ్‌మెంట్ చేసే ప్రయత్నంలో ఉన్నాము. ఈ నెలాఖరికి పన్నెండు వందల కోట్లకు దాటుతామనే విశ్వాసాన్ని కలిగిస్తున్నాను. అదే రకంగా పావలా వడ్డీ ఫలితం అనే మాట మాట్లాడారు. కొద్దిగా క్రిటిసైజ్ చేసినా మాకు ఏమి ఇబ్బంది లేదు. ఈనాడున్నటువంటి ప్రభుత్వం చేతల ప్రభుత్వమని, మాట్లాడే ప్రభుత్వం కాదని మనవి చేస్తున్నాను. పనిచేసే వారికి పని కల్పిస్తూ, ఇంకా ఏమైనా మార్పులు తేవాలా, వద్దా దీనిని పకడ్బందీగా, ఎఫెక్టీవ్‌గా చెయ్యాలంటే ఏ రకంగా నిర్ణయాలు తీసుకోవాలని ఈ ప్రభుత్వం ఆలోచిస్తుంది. కష్టపడి పనిచేస్తూ ముందుకు వెళ్లేందుకు మాకు వచ్చే ఫీడ్ బ్యాక్ ద్వారా ఈ రకంగా మేము చేస్తున్నామని, మేము అనుకున్న రిజల్ట్స్ రాలేకపోతే, దీనికి కారణం ఏమిటని స్టడీ చేయడానికి we have our own feed back agency. కేవలం అనౌన్స్‌మెంట్ చెయ్యడం మా ధర్మం కాదు. అనౌన్స్ చేసిన తరువాత మేము అనుకున్న దిశలో నడుస్తుందా, లేదా? నడవకపోతే ఎందువల్ల నడవడం లేదు, దీనికి ఏ నిర్ణయాలు తీసుకోవాలనే ఫీడ్ బ్యాక్ కూడా వివిధ జిల్లాల నుండి మా

సి.సిల ద్వారా, ఏజెన్సీల ద్వారా తీసుకోవడం జరుగుతుంది. అది వాస్తవం. పావలా వడ్డీకి ఫస్ట్ జూలై నుండి ఏ రుణాలైతే ఇవ్వడం జరిగిందో ఆ రుణాలకు వర్తిస్తుందనే మాట చాలా క్లియర్ కట్‌గా ఇవ్వడం జరిగింది. ఫస్ట్ జూలై తరువాత రెండు లక్షల ఇరవై నాలుగు వేల అరు వందల ముప్పై అయిదు గ్రూపులకు ఇస్తే 917.814 కోట్ల లింకేజ్ ఇవ్వడం జరిగింది. ఇవన్నీ మూడు శాతం ఇంట్రస్ట్‌కి ఇవ్వడం జరిగింది. ఈ ఇంట్రస్ట్ కాంపొనెంట్ అనేది ఏ రకంగా పే చెయ్యాలని కొంత మందికి అనుమానాలు ఉన్నాయి. అనుమానాలు ఉండొచ్చు, అనుమానాలు ఉన్నప్పుడు ఏ రకంగా చేస్తే బాగుంటుందనే సూచనలు ఇవ్వవచ్చు. ముఖ్యమంత్రి గారు రెవ్యూ చేసిన తరువాత బ్యాంక్ లింకేజ్‌తో ప్రతి మహిళా గ్రూపు మూడు శాతం రుణాలు మాత్రమే చెల్లించాలి. అంత కంటే ఎక్కువ కలెక్ట్ చెయ్యడానికి వీలు లేదనేది మా ముఖ్యమంత్రి గారు డైరెక్టుగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఆ తరువాత మా ఫీడ్ బ్యాక్‌ను బట్టి , మేము ఎస్.ఎల్.బి.సి, బ్యాంకర్స్‌తో డిస్కస్ చేసాము. దీంట్లో కొన్ని ప్రాబ్లమ్స్ వచ్చాయి. వాస్తవం. మేము దీని మీద ఆలోచన చేసి 6 శాతం సబ్సిడైజ్ చెయ్యాలని అనుకున్నప్పుడు రూరల్ బ్యాంక్స్, కోపరేటీవ్ బ్యాంక్స్‌కి వర్తించలేదు. ఆ బ్యాంక్స్ ద్వారా సుమారు ఇరవై అయిదు శాతం రుణాలు ఏవైతే ఉన్నాయో టోటలలో అక్కడ 5,6 శాతం పడే అవకాశం ఉంది. అందుకని మళ్లీ, ముఖ్యమంత్రి గారి దృష్టికి వెళ్లినప్పుడు ఏ సంఘానికి కూడా మూడు శాతం కంటే వడ్డీ ఎక్కువ పడడానికి వీలు లేదు. ప్రభుత్వానికి భారం అయినా కూడా, కమిట్‌మెంట్ కాబట్టి మూడు శాతం వడ్డీనే పడాలి అని ఆర్డర్స్ కూడా ఇవ్వడం జరిగిందని సభాముఖంగా, గర్వంగా మనవి చేస్తున్నాను. ప్రతి గ్రూప్‌కి మూడు శాతం వడ్డీ పడుతుంది. దీనిని మేము బ్యాంకర్స్‌తో తొందరలో మీటింగ్ పెట్టి క్లియర్ చేయదలచుకున్నాము. జూలై ఫస్ట్ నుండి వచ్చిన వాటికి ఈ రకంగా ఇస్తే ఈ గ్రూప్స్‌కి కూడా ఏప్రిల్ ఫస్ట్ నుండి కేవలం మూడు శాతం మట్టుకే వసూలు చేయవలసి ఉంటుంది. వీళ్లు మొత్తం కట్టిన తరువాత రిటర్న్ ఇచ్చే పరిష్కారం లేకుండా నెల వారీగా వాళ్లు కేవలం మూడు శాతం వడ్డీ తీసుకునే విధంగా ముఖ్యమంత్రి గారు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. త్వరలోనే కొత్త జి.ఒ ఇష్యూ అవుతోందని మనవి చేస్తున్నాను.

అంతేకాకుండా, ఇందిరా క్రాంతి పథకం ఆశయం పేదరిక నిర్మూలన. పేదరిక నిర్మూలన, మహిళా సాధికారత ఇందిర క్రాంతి పథకం ద్వారా సాధించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. దీపం పథకం గురించి సభ్యులు మాట్లాడారు. బిలో పావర్టీ లైన్‌లో ఉన్న వాళ్లు కూడా ఎలిజిబుల్ అని ఇన్‌ఫర్మేషన్ ఉంది. అదే విధంగా కొత్తగా అనౌన్స్ చేసిన దానికి ముఖ్యమంత్రి గారు ఆమోదం చేశారు మూడు శాతం వడ్డీ పైన. కాబట్టి వారికి అటువంటి అనుమానాలు ఉండవలసిన అవసరం లేదని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారికి ఉన్న చిత్తశుద్ధి, కమిట్‌మెంట్ ఉన్నాయి కాబట్టి ధైర్యంగా నిర్ణయం తీసుకున్నారని చెబుతున్నాను. గపూర్ గారు అర్బన్ ఏరియాస్ గురించి మాట్లాడారు. అర్బన్ ఏరియాస్‌లో ఈ సంఘాలు ఉన్నాయని అన్నారు. అవి మా పరిధిలోకి రావు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మినిస్టర్ గారి పరిధిలోకి వస్తుంది, దాని గురించి మా దగ్గర ఇన్‌ఫర్మేషన్ లేదు. కిషన్ రెడ్డి గారు కిరోసిన్ గురించి మాట్లాడారు. ఎవరికైతే సిలెండర్ ఉందో వారికి కిరోసిన్ ఇవ్వడానికి వీలు లేదని వాళ్ల ప్రభుత్వమే నిర్ణయించింది. ఇదివరకున్న తెలుగుదేశం ప్రభుత్వం ఇంప్లిమెంట్ చేసింది దానిని. మా ప్రభుత్వం వచ్చిన తరువాత ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు మా సివిల్ సప్లైస్ మినిస్టర్ గారు, సిలెండర్ ఉంటే ఉండనీ, కనీసం రెండు లీటర్ల కిరోసిన్ ఇస్తే బాగుంటుందని అన్నారు. దానిని పరిశీలించి, చేయవలసిందిగా ముఖ్యమంత్రి గారు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఎఫెక్టీవ్‌గా వివిధ కార్యక్రమాలలో పాలు పంచుకునే రీతిలో అన్ని రకాలుగా కమ్యూనిటీ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ ద్వారా ఇన్‌కమ్ జనరేషన్, ప్రొడక్టీవ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్, సోషల్ డెవలప్‌మెంట్ క్రింద వివిధ కార్యక్రమాలు చేస్తామని అన్నారు. మహిళా సాధికారత అనే భావంతో కమ్యూనిటీ ఇన్‌వెస్ట్‌మెంట్ ఫండ్ కాని ఇంట్రస్ట్ లేకుండా గ్రాంట్స్ క్రింద ఇస్తే మహిళలకు న్యాయం జరుగుతుందని వారు ఫుల్‌ఫ్లెడ్జ్‌డ్‌గా ఎంపవర్ అవుతున్నారనే భావనతో చాలా కార్యక్రమాలు ఉన్నాయి.

మ.1.30

ఒక్కొక్కటి చదువుతూ పోతుంటే చాలా ఉన్నాయి. కనుక వాటిని అన్నిటిని దృష్టిలో పెట్టుకుని ఇందిరా క్రాంతి పథకం సమగ్రంగా మహిళా సాధికారతతోబాటు పావర్టీ ఎలివేషన్ కూడా సమగ్రంగా సాధిస్తారనే చాలా కార్యక్రమాలు చేపడుతున్నాము.

ఇది ఒక సొసైటీ ద్వారా ఇంప్లిమెంటేషన్ జరుగుతోంది. మీరేమైనా చక్కని సూచనలు ఇస్తే తప్పకుండా వీటిని అంగీకరించి పాటిస్తాము. దీనిలో ఏ రకమైన సంశయానికి తావు లేదు. మరొకసారి నేను ఈ యొక్క సభలో ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయం అయినప్పటికీ నిన్న ఈ విషయాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు వచ్చిన తరువాత వీటిలో కొన్ని ఎనామలీస్ కనపడుతున్నాయని వాటిని గురించి జాగ్రతలు తీసుకోవాలని వారి దృష్టికి తీసుకు వస్తే ఇదే అసెంబ్లీలో రోశయ్య గారు కూడా అంగీకరించారు. ముఖ్యమంత్రి గారు ఇమీడియట్‌గా ఆర్డర్స్ పాస్ చేశారు. ఇది ఎంతో హర్షణీయం. నేను ఫైనాన్స్ మినిస్టర్ గారికి, ముఖ్యమంత్రి గారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇంకా ఎనామలీస్ ఉండడానికి వీలు లేదు, కేవలం మూడు శాతం మాత్రమే బ్యాంకర్స్ కూడా కలక్ట్ చేస్తారు. మంచి సలహాలు మా దృష్టికి తెచ్చినందుకు నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి:- అధ్యక్షా, కొన్ని గ్రామీణ బ్యాంకులలో 25 పైసలకు వడ్డీ కార్యక్రమం వర్తింప చేయడం లేదు. ఇప్పుడే మన మంత్రి గారు ఎనౌన్స్ చేస్తున్నారు. ఈ కార్యక్రమం అన్ని బ్యాంకులలో వర్తింప చేయడం జరుగుతోంది అని ఆ విధంగా చర్యలు చేపట్టడం జరిగిందని చెప్పడం జరిగింది. చాలా సంతోషం. జులై ఫస్ట్ నుంచి 25 పైసలకు వడ్డీ కార్యక్రమాన్ని వర్తింప చేశారు. డేట్ ఆఫ్ కమెన్స్‌మెంట్ నుంచీ కూడా కొత్తగా ఇచ్చే గ్రూపులకు గ్రామీణ బ్యాంకుల ద్వారా వర్తింప చేసే ఆలోచన ప్రభుత్వం దగ్గర ఉందా? అదే విధంగా ఇప్పుడు ఇస్తున్న మ్యాచింగ్ గ్రాంట్ గ్రూపులకు సరిపోవడం లేదు. కాబట్టి అది పెంచే ఆలోచన ఉందా? ముఖ్యమంత్రి గారు మహిళలు ఆర్థికంగా బలపడాలనే ఆలోచనతో ప్రతి మహిళకు బర్రో, గొర్రో ఇవ్వాలనే ఆలోచనతో ఉన్నారు. డ్వాక్రా మహిళలు కూడా వీలయినంత ఎక్కువ గ్రూపులకు డెయిరీ ఎంకరేజ్ చేసే ఆలోచన ఉంది. డెయిరీ ఎంకరేజ్ చేసిన తరువాత వారు పాలను అమ్ముకోవడానికి నియోజక వర్గాలలో వారికి మిల్క్ చిల్లింగ్ సెంటర్స్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. చిల్లింగ్ సెంటర్స్ ఏర్పాటు చేసి వాటిని మహిళలకే అప్పచెప్పే విధంగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస రావు (చెన్నూరు) :- అధ్యక్షా, ఈ రోజు చాలా మంచి సబ్జెక్ట్ చర్చకు వచ్చింది. ప్రభుత్వం ఒకటి తరువాత ఒకటి ఎన్నికల ముందు చెప్పిన వాగ్ధానాలు చిత్తశుద్ధితో అమలు చేస్తుంటే ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని శంకిస్తూ ప్రతి పక్షాలు కేవలం విమర్శల కోసం మాత్రమే అంతవరకే పరిమితం అవుతున్న విషయాలు ఈ రోజు రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. ఎందుకు అలా విమర్శలు చేస్తున్నారో? భారత దేశ చరిత్రలో ఎలక్ట్రిసిటీ ఫ్రీగా ఇచ్చిన ప్రథమ ముఖ్యమంత్రి డా. వై.ఎస్ రాజశేఖర రెడ్డి. భారత దేశ చరిత్రలో మహిళల కోసం 25 పైసల వడ్డీకే రుణాలు ఇచ్చిన ప్రథమ ముఖ్యమంత్రి డా. వై.ఎస్ రాజశేఖర రెడ్డి. భారత దేశ చరిత్రలో ఒక మహిళకు ఆడపిల్ల పుడితే అంతటితో ఫ్యామిలీ ప్లానింగ్ పాటించినట్లయితే వారు సమాజం కోసం అనుకూలంగా వ్యవహరించిన వారికి లక్ష రూపాయలు ప్రకటించిన ప్రథమ ముఖ్యమంత్రి డా. వై.ఎస్ రాజశేఖర రెడ్డి అని తెలియజేస్తున్నాను. ముఖ్యంగా ఎలిజిబిలిటీ ఉన్న గ్రూపులకు సీనియారిటీ అన్నది కాకుండా అన్ని గ్రూపులకు 25 పైసల వడ్డీ పథకం వర్తించే విధంగా చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

**ముఖ్యంగా** వరంగల్ జిల్లాలో వెలుగు డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి పి.డి అధికార బృందం సరిగా ఇంప్లిమెంట్ చేయడం లేదు. ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో ఎన్నో పథకాలు తీసుకువచ్చినా అధికారులు సరిగా ఇంప్లిమెంట్ చేయకుండా ఉన్న విషయాన్ని సభ దృష్టికి తెస్తున్నాను. వరంగల్ జిల్లాలో గత వారం రోజుల క్రితం ''చీటిలో దూసుకుపోతున్న వెలుగు'' 'వెలుగులో అధికారుల అవినీతి పరిపాలన'' అన్న పేరుతో పెద్ద పెద్ద శీర్షికలు వచ్చాయి. దానిని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. అందులో కొన్ని వాస్తవాలు ఉన్నాయి. నా దగ్గర ప్రూఫ్ ఉంది

మిస్టర్ స్పీకర్:- ఎస్. ఆ ఇన్‌ఫర్మేషన్ ఉంటే pass on చేయండి.

శ్రీ డి. శ్రీనివాస రావు:- అఫిషియల్‌గా డిపార్ట్‌మెంట్‌కు, జిల్లా కలక్టర్ గారికి లెటరు ఇవ్వడం జరిగింది. అయినా వారి వద్ద నుంచీ ఇన్‌ఫర్మేషన్ ఇవ్వడం లేదు. ప్రజా ప్రతినిధులను వెలుగు కార్యక్రమంలో పెట్టాలి. పి. డి కంట్రోల్‌లో సమీక్షా సమావేశాలు ఉండాలి. సెంట్రల్ గవర్నమెంట్ నుంచి, రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన వివరాలు వారు చేస్తున్న పథకాలు కానీ, ఏ వివరాలు కూడా చెప్పడం లేదు. ఇంప్లిమెంటేషన్‌లో 100 కి 100 శాతం వరంగల్ జిల్లాలో మాత్రం డిపార్టుమెంట్‌లో అధికారుల మీద ప్రజలు విశ్వాసం కోల్పోయారు. మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను.

•శ్రీ ఎల్. రాజారావు:- అధ్యక్షా, మహిళా స్వయం సహాయక గ్రూపులకు 25 పైసల వడ్డీకి రుణాలు ఇవ్వాలనే ప్రభుత్వ నిర్ణయం. సముచితమైనదే. అందుకు ప్రభుత్వాన్ని మనస్ఫూర్తిగా మా పార్టీ తరపున అభినందిస్తున్నాను. కానీ మారు మూల ప్రాంతాలలో, గ్రామీణ ప్రాంతాలలో, గిరిజన ప్రాంతాలలో బ్యాంకింగ్ సదుపాయం లేదు. బ్యాంకులు లేవు. ఆ పరిస్థితులలో ఈ స్వయం సహాయక సంఘాలకు 25 పైసలకు వడ్డీకి తెచ్చుకోవడానికి బ్యాంకింగ్ లింకేజ్ సదుపాయం ప్రభుత్వం వీరికి కల్పిస్తుందా? బ్యాంకింగ్ సదుపాయం లేకపోవడం వల్ల 25 పైసలకే రుణం తీసుకోవడానికి అవకాశం ఉండడం లేదు. గ్రూపులు పొదుపు చేసుకునే పరిస్థితి లేదు. అందుకని ప్రభుత్వం వెంటనే అటువంటి ప్రాంతాలలో బ్యాంక్స్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీమతి పి. అరుణ(గజపతినగరం):- ఈ రోజు ఇందిరా క్రాంతి పథకం మీద మంత్రి గారు చాలా సమాధానం ఇచ్చారు. మండలానికి కోటి రూపాయలు ఇస్తామని చెప్పారు. మండలానికి అంటే కొత్తగా గ్రూపులకు ఏమైనా శాంక్షన్ చేస్తున్నారా? పాత గ్రూపులకు కొత్తగా డబ్బులు ఇస్తున్నారా అని అడుగుతున్నాను. వెలుగులో కూడా బ్యాంక్ లోన్స్ ఇచ్చారు. ఏదైనా మహిళా గ్రూపులకు ఇస్తున్నారో వాటినిఅన్నిటినీ కూడా డిఫరెంట్ ప్రాజెక్టుల ద్వారా ఇవ్వడం జరిగింది. వాటికి కూడా 25 పైసల వడ్డీకి వర్తింప చేస్తారా, లేదా? డ్వాక్రా కానీ, వెలుగు కానీ రెండూ కోటి రూపాయల క్రింద మెర్జ్ చేశారు కానీ ఆ బ్యాక్ లింకప్ కూడా దీనికి వర్తిస్తుందా, లేదా అని మంత్రి గారిని అడుగుతున్నాను. గ్యాస్ సిలిండర్స్ ఎవైతే ఉన్నాయో దీపం పథకం క్రింద 100 రూపాయలు సబ్సిడీ ఇస్తామని ముఖ్యమంత్రి గారు పాద యాత్రలలో చెప్పారు. అది ఏమైందో తెలియదు కానీ గ్యాస్ ధర మూడు సార్లు పెంచిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కింది. ఇప్పటి వరకు సబ్సిడీ ఇవ్వలేదు. మొన్న మేము ఫుడ్ కమిటీకి వెళ్లాము. మండలంలో 25 పైసలకు వడ్డీ గురించి మాట్లాడితే ఇప్పటి వరకు రాలేదని చెప్పి జనరల్ బాడీ లో డిస్ట్రిబ్యూషన్ గురించి జనశ్రీ, ఉదయశ్రీ లో అడిగితే వారు రాలేదని చెప్పారు. ఏప్రిల్ నుంచి ఇస్తాము. జూన్ నుంచీ ఇస్తాము అంటున్నారు. రెండిటికీ స్పెసిఫిక్‌గా ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, రాజీవ్ గాంధీ గారంటే ముఖ్యమంత్రి గారికి, ప్రభుత్వానికి ఎక్కువ ప్రేమ ఉంది. వెలుగుకు సంబంధించి మొత్తం ప్రవేట్ ఏజెన్సీ. గతంలో గవర్నమెంట్ ఎన్నడూ దీని మీద దృష్టి సారించలేదు. మీరు ఎమ్.పి.పి ఆఫీసు కానీ గ్రామపంచాయతీ ఆఫీసు కానీ స్థానిక ప్రజాప్రతినిధులకు ఎక్కువ చొరవ ఉండడం కోసం వారిని కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోవడానికి ప్రయత్నం జరగకుండా ఉంది. వాస్తవంగా కొన్ని లోపాలు ఉన్నాయి. మీ దృష్టికి వచ్చింది. దానిని మీరు రెవ్యూ చేస్తారా, లేదా?

మ. 1.40

దీన్ని అభినందిస్తున్నాము. నా నియోజకవర్గంలో గతంలో మండలానికి రు. 25 లక్షలు యిచ్చేవారు. ఇప్పుడు రు. 50 లక్షలు యిస్తున్నారు. అరుణగారికి రాలేదట, ఆమెకు చెప్పండి, మాకు వచ్చాయి. దీనిలో ప్రాక్టికల్‌గా కొన్ని లోపాలు వున్నాయి. ఆలోపాలకు సంబంధించి ఏరకంగా రెవ్యూ చేస్తారు? బ్యాంకర్స్ దయాదాక్షిణ్యాల మీద ఆధారపడితే ఎలా అధ్యక్షా? బ్యాంకర్స్‌కు

---

• An asterisk before the name indicates confirmation by the Member

సంబంధించి మ్యాన్‌డేటరీగా గవర్నమెంట్‌తో మాట్లాడతారా? వారికి రావడానికి ప్రయత్నం చేస్తారా, లేదా? ఇప్పటికే నాలుగున్నర, ఐదు లక్షల దాకా గ్రూప్స్ వున్నాయి. వారికి యిచ్చింది 2 లక్షలకు తక్కువ వుంది. ఎట్లా చేస్తారో వివరాలు చెప్పండి.

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, మేము చెప్పింది 2 లక్షల 24 వేలు అనేది ఫస్ట్ జూలై తరువాత లోన్ తీసుకునే వారికి సంబంధించింది. అదనంగా లోన్స్ తీసుకున్న గ్రూప్స్ వున్నాయి. ఈ స్కీమ్ వచ్చాక రీసెంట్లీ తీసుకున్న వారి సంఖ్య 2 లక్షల 24 వేలు. రివాల్వింగ్ ఫండ్ గురించి వెంకటరెడ్డి గారు అడిగారు. ఈ బడ్జెట్‌లో రు. 20 కోట్లు పెట్టాము. ఇది డిజ్‌బర్స్ అయిన తరువాత అవసరమైతే ఇంకా పెట్టడం జరుగుతుంది. రెవ్యూ కొరకు జనరల్ బాడీకి రూల్స్ పెట్టవలసిందిగా ఆదేశాలు యివ్వడం జరుగుతుంది. రాజారావుగారు మాట్లాడుతూ ట్రైబల్ ఏరియాస్‌లో నెట్ వర్క్ తక్కువగా వున్నట్లు చెప్పారు. మేము చర్చ చేస్తున్నాము. ఇటువంటి ప్రాంతాలలో సిఐయఫ్ ద్వారా ఎక్కువ రుణాలు యివ్వడానికి ప్రయత్నం చేస్తాము. తప్పకుండా దానిపైన చర్యలు తీసుకోవాలి. ఎందుకంటే ఈ ప్రభుత్వం ట్రైబల్ ఏరియాస్ పైన, ట్రైబల్ పాపులేషన్ పైన సానుభూతితో వ్యవహరిస్తూ, వారిని బలోపేతం చేయవలసిన అవసరంవుంది కనుక తప్పకుండా గమనిస్తామని మనవి చేస్తున్నాను. వరంగల్‌లో కంప్లయింట్స్ వున్న విషయం మా దృష్టికి వచ్చింది. డిపార్ట్‌మెంట్ దృష్టికి వచ్చింది. దాని మీద ఎంక్వయిరీ జరుగుతుంది. 2005-06 సంవత్సరానికి యాక్షన్ ప్లాన్ గురించి డిఆర్‌డిఏ గవర్నింగ్ బాడీలో చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. కొత్తవారికి యిస్తారా, పాత గ్రూప్స్ సంగతి ఏమిటని అడుగుతున్నారు. పాత గ్రూప్స్ సంగతి ఏమిటి అంటే యివ్వాలా, వద్దా? మా వ్యవహారం ఒకటే అధ్యక్షా. మేము దేనికి కమిట్ అవుతామో దానిపైన నిలబడతాము. గత సంవత్సరం ఫిబ్రవరిలో యింటరెస్ట్ కాంపొనెంట్‌లో 50 శాతం సబ్సిడైజ్ చేస్తామని అప్పటి ప్రభుత్వం ఒక జీవో యిస్యూ చేసింది. జీవో యిస్యూ చేసి, ఆ రకంగా చేయలేదు. మా కథ అట్లా కాదు. ఫస్ట్ జూలై నుండి యిచ్చిన వారికి పాత గ్రూప్స్ రెవ్యూ తరువాత తీసుకుంటారు. ఇకపై తీసుకునే వారందరికి మూడు శాతం వడ్డీ వర్తిస్తుందనే విషయం తమ దృష్టికి తీసుకువస్తున్నాను. బ్యాంకర్స్ లింకేజ్‌కి సంబంధించి ఫస్ట్ జూలై ఆన్‌వర్డ్స్ వర్తిస్తుంది, అనుమానంలేదని మనవి చేస్తున్నాను. ఫస్ట్ జూలై నుండి తీసుకున్న వారికి కోఆపరేటివ్, రూరల్ బ్యాంక్స్‌కు మూడు శాతం వడ్డీ వర్తించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: రేపు ఉదయం 8.30 గంటలకు సమావేశముగుటకు గాను నేను సభను వాయిదా వేస్తున్నాను.

( సభ తిరిగి మరునాడు అనగా 10.03.05 తేదీ ఉదయం 8.30 గంటలకు సమావేశముగుటకుగాను మధ్యాహ్నం 1.44 నిముషములకు వాయిదాపడింది )